మరవరాని మన చరిత్ర
రూ॥40/-
పేజీలు:40

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

సంపుటి 07, సంచిక: 216 | ఆదివారం | 07-07-2024 | కరీంనగర్ | Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar | పేజీలు: 8+8 | వెల రూ. 5.00

### ఇక ఏడాదికి రెండ్లు సార్లు 'టెట్ ' పరీక్ష'

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఇక నుంచి ఏడాదికి రెండు సార్లు టెట్‌ను(టీచర్ ఎలిజబిలిటీ టెస్ట్) నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బి.వెంకటేశం శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు ఏప్రిల్/మే నెలలో ఏడాదికి ఒకేసారి టెట్‌పరీక్షను నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం ప్రతిఏటా జూన్, డిసెంబర్ రెండు సార్లు టెట్ పరీక్ష నిర్వహించాలని, ఒక అభ్యర్థి ఎన్నిసార్లైనా టెట్ పరీక్ష రాసుకోవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



# విభజన సమస్యలపై పరిష్కార కమిటీ

**ఉన్నతాధికారులతో కమిటీ , పరిష్కారం కాని అంశాలపై మంత్రులతో మరొకటి**

**పరిష్కరించలేని సమస్యలుంటే సిఎంల స్థాయిలో సమావేశం**

**రాష్ట్ర విభజన సమస్యలు కొలిక్కి తెచ్చేందుకు ప్రజాభవన్‌లో ఏపి, తెలంగాణ సిఎంలు భేటీ**

ప్రజాపక్షం / హైదరాబాద్

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇరు రాష్ట్రాల మధ్య సమస్యల పరిష్కారం కోసం రెండు కమిటీలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రుల సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇరు రాష్ట్రాలకు చెందిన ముగ్గురు మంత్రులతో ఒక కమిటీని, ముగ్గురు ఉన్నతాధికారులతో మరో కమిటీని వేయాలని నిర్ణయించారు. ఇరు రాష్ట్రాల మధ్య గత పదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని పలు కీలకమైన అంశాలు, సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించుకోవాలని, ఇరు రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలగకుండా పరిష్కారాలు ఉండాలని సమావేశం నిర్ణయించింది. రాష్ట్ర ఉన్నతాస్థాయి కమిటీ, మంత్రుల కమిటీ, ఆ తర్వాత ముఖ్యమంత్రుల స్థాయిలో సమావేశం నిర్వహించుకోవాలని, పరిష్కార మార్గాలను చూడాలని నిర్ణయించారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం హైదరాబాద్ ప్రజాభవన్‌లో శనివారం సాయంత్రం సుమారు 1.45 గంటల పాటు జరిగింది. సమావేశంలో తెలంగాణ నుంచి సిఎం రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీదర్‌బాబు, ఎపి నుంచి సిఎం చంద్రబాబునాయుడుతో పాటు మంత్రులు సత్యప్రసాద్, బి.సి.జనార్ధన్‌రెడ్డి, కందుల దుర్గేష్, ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, సంబంధిత ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సాయంత్రం 6.10 గంటలకు ప్రారంభమైన సమావేశం 7.45 నిమిషాలకు ముగిసింది. సమావేశంలో ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కాళోజీ నారాయణరావు రాసిన 'నా గొడవ' పుస్తకాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహూకరించారు. సిఎంలు సమావేశంలో చర్చించిన అంశాలను అనంతరం తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మంత్రులతో కలిసి మీడియాకు వివరించారు. వివిధ అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య సామరస్యపూర్వకంగా చర్చ జరిగిందని తెలిపారు. సమావేశంలో ఎపి సిఎం చంద్రబాబు, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి లోతుగా అనేక అంశాలపై చర్చించారు. ఇరు రాష్ట్రాలకు సంబంధించిన అంశాలు, గత పదేళ్లుగా పరిష్కారానికినోచుకోని అంశాలపై త్వరితతిన చర్చించుకుని పరిష్కరించుకునే దిశగా ముందుకు వెళ్లాలని నిర్ణయించామన్నారు. ఉమ్మడి ఎపి రాష్ట్ర విభజన అంశాలు, పరిష్కారానికి నోచుకోని అంశాలకు ఈ సమావేశంలోనే సమాధానాలు, పరిష్కారారాలు దొరుకుతాయని

తరువాయి 2లో

### మంత్రుల కమిటీలో తెలంగాణ నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌కు అవకాశం



## కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి



ప్రజాపక్షం / హైదరాబాద్

బిఆర్‌ఎస్ గద్వాల ఎంఎల్‌ఎ బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో శనివారం కృష్ణ మోహన్‌రెడ్డికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఆ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపి మల్లు రవి, ఎంఎల్‌ఎలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, దానం నాగేందర్ పాల్గొన్నారు.

## నీట్ యుజి కౌన్సెలింగ్ వాయిదా



### ఈనెలఖారు నాటికి ప్రారంభమయ్యే అవకాశం

**న్యూఢిల్లీ :** వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యుజి 2024 పరీక్షలో అక్రమాల వ్యవహారం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ వివాదం వేళ నీట్ యుజి కౌన్సెలింగ్‌ను జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ వాయిదా వేసింది. వాస్తవానికి ఈ కౌన్సెలింగ్ ప్రక్రియ శనివారం నుంచే ప్రారంభం కావాల్సి ఉండగా.. తదుపరి నోటీసులు ఇచ్చేంత వరకు దాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎన్‌టిఎ వెల్లడించింది. కొత్త తేదీలను కేంద్ర విద్యాశాఖ త్వరలోనే ప్రకటిస్తుందని తెలిపింది. అయితే ఈ నెలాఖరు నాటికి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశాలున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. కాగా.. నీట్ కౌన్సెలింగ్‌ను వాయిదా వేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించినప్పటికీ ఎన్‌టిఎ ఈ నిర్ణయం

తరువాయి 8లో

## తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా కెకె నియామకం

ప్రజాపక్షం/హైదరాబాద్



ప్రభుత్వ సలహాదారుగా కె.కేశవరావును నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పబ్లిక్ అఫైర్స్ సలహాదారుగా కెకెను నియమిస్తూ ప్రభుత్వం జిఓ విడుదల చేసింది. కేబినెట్ హోదాతో కెకెను సలహాదారుగా నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఢిల్లీలో ఖర్గే సమక్షంలో కె. కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఇటీవల తన రాజ్యసభ సభ్యత్వానికి సైతం కెకె రాజీనామా చేశారు. కాగా కెకె కుమార్తె హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి సైతం బిఆర్‌ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే.



బిజెపి ప్లకార్డులను చించివేసిన ఎంఐఎం సభ్యుడు

కాంగ్రెస్, బిఆర్‌ఎస్ సభ్యుల మధ్య పోటాపోటీ నినాదాలు

అరుపులు, కేకలు, పెడబొబ్బలతో దద్దరిల్లిన సభ

# జిహెచ్‌ఎంసి పాలకమండలిలో రసాభాస

**ఒక్క అంశం చర్చించకుండానే వాయిదా పడిన సమావేశం**

ప్రజాపక్షం/హైదరాబాద్

మహానగర పాలక సంస్థ(జిహెచ్‌ఎంసి) పాలక మండలి సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. అత్యంత ముఖ్యమైన ప్రజల సమస్యలను పట్టించుకోకుండా పార్టీలు ఎవరికీవారు రాజకీయ అధిపత్యం కోసం సమావేశంలో ప్రయత్నించాయి. ఎప్పటి మాదిరిగానే అరుపులు, కేకలు, పెడబొబ్బలతో సమావేశం దద్దరిల్లిపోయింది. కనీసం ఒక్క అంటే ఒక్క అంశంపై కూడా చర్చించకుండానే సభ నిరవధికంగా వాయిదా పడింది. జిహెచ్‌ఎంసి పాలకమండలి సర్వసభ్య సమావేశం శనివారం మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. సమావేశం ప్రారంభం కాగానే మేయర్ విజయలక్ష్మి, డిప్యూటి మేయర్ శ్రీలత రెడ్డిలు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్‌ఎస్ సభ్యులు మేయర్ పోడియాన్ని చుట్టుముట్టారు. దీంతో సభను మేయర్ వాయిదా వేశారు. అనంతరం సమావేశమైన తరువాత మరణించిన మాజీ కార్పొరేటర్ లాస్యనందిత, ఎర్రగడ్డ కార్పొరేటర్ షమీనా సుల్తానా బేగంల సంతాప తీర్మానాన్ని మేయర్ ప్రవేశపెట్టారు. సంతాప తీర్మానంపై ఎంఎల్‌సిలు వాణిదేవి, ఎం.ఎస్.ప్రభాకర్, ఎంఎల్‌ఎ మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు సాలీమ్‌బేగ్,

తరువాయి 2లో



## 22 నుంచి పార్లమెంట్ సమావేశాలు..

### జులై 23న కేంద్ర బడ్జెట్

**న్యూఢిల్లీ :** సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించి, నరేంద్రమోదీ నేతృత్వంలో మూడోసారి ఎన్‌డిఎ కూటమి కొలువుదీరిన సంగతి తెలిసిందే. ఈ కొత్త ప్రభుత్వం ఈనెల 23న బడ్జెట్‌ను పార్లమెంట్‌లో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. 2024–25 ఆర్థిక సంవత్సరానికిగానూ ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సభలో బడ్జెట్‌ను సమర్పించనున్నారు. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి

తరువాయి 2లో

# మిషన్ భగీరథపై 15వ తేదీలోగా నివేదిక ఇవ్వండి

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశం

అప్పులు చెల్లించడంలో కార్పొరేషన్ విఫలమైందని విమర్శ

గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనను సీరియస్‌గా తీసుకోవాలని సూచన

ప్రజాపక్షం/హైదరాబాద్

మిషన్ భగీరథ పథకం పనితీరు పట్ల ఈ నెల 15వ తేదీ వరకు నివేదిక ఇవ్వాలని, ఆ నివేదికను ఎంఎల్‌ఎలందరికీ అందజేసి, ఇంటింటికీ నీరు అందుతున్న విషయాన్ని నిర్ధారించుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా వచ్చే ఆదాయంతో అప్పులు చెల్లిస్తామని చెప్పి రూ.30 వేల కోట్ల రుణం తీసుకొచ్చారు, కానీ ఆదాయం సాధించకపోగా, అప్పు చెల్లించడంలో ఆ కార్పొరేషన్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే అంశాన్ని చాలా సీరియస్ గా తీసుకోవాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనుసూయ (సీతక్క)తో కలిసి భట్టి విక్రమార్క హైదరాబాద్‌లోని సచివాలయంలో శనివారం బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా బడ్జెట్ రూపకల్పన , కేంద్ర ప్రభుత్వం కేటాయింపులు తదితర అంశాలపై చర్చించారు. గ్రామీణ యువత ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారిని అలాగే వదిలేస్తే సమాజం ఇబ్బంది పడుతుందన్నారు. ఫీజురియంబర్స్‌మెంట్ పథకం అందుబాటులోకి

తరువాయి 2లో

# గుజరాత్‌లోనూ బిజెపిని మట్టికరిపిస్తాం



**ఓడిపోతామన్న భయంతోనే మోదీ అయోధ్యలో పోటీ చేయలేదు : రాహుల్**

**అహ్మదాబాద్ :** అయోధ్యలో బిజెపిని మట్టికరిపించడం ద్వారా ఎల్‌కె అద్వానీ నేతృత్వంలోని రామ మందిర ఉద్యమాన్ని ఇండియా కూటమి ఓడించిందని ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. వచ్చే ఎన్నికల్లో గుజరాత్‌లోనూ అదే గతి పడుతుందని ఆయన జోస్యం చెప్పారు. బిజెపికి కాంగ్రెస్ పార్టీని బెదిరించిందని, సవాళ్లు విసురుతోందని, అయినా అయోధ్యలో ఆ పార్టీని ఓడించిన విధంగానే గుజరాత్‌లోనూ నరేంద్రమోదీని, బిజెపిని మట్టికరిపిస్తామని రాహుల్ పేర్కొన్నారు. శనివారం రాహుల్ అహ్మదాబాద్‌లో పార్టీ శ్రేణులనుద్దేశించి ప్రసంగించారు. కాషాయ పార్టీ మూకలు మన కార్యాలయాలను ధ్వంసం చేస్తున్నాయని, బెదిరిస్తున్నారని, సవాళ్లు విసురుతున్నారని అన్నారు. మన ఆఫీసులను విధ్వంసం చేసిన మాదిరిగానే బిజెపిని కూడా మనమంతా కలిసి విచ్ఛిన్నం చేయాలని తాను చెప్పదల్చుకున్నానన్నారు. గుజరాత్‌లో పోటీ చేస్తామని, అయోధ్యలో ఓడించిట్లుగానే, నరేంద్రమోదీని, బిజెపిని ఓడిస్తామని తాను రాసిస్తానని చెప్పారు. గుజరాత్‌లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని, రాష్ట్రంలో కొత్త శకాన్ని ప్రారంభిస్తామన్నారు. ఫైజాబాద్ లోక్‌సభ స్థానంలో బిజెపి ఓటమిపై మోదీని లక్ష్యంగా చేసుకుని రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో బిజెపి ఓటమితో ఎల్‌కె అద్వానీ చేపట్టిన రామమందిర ఉద్యమాన్ని కూడా ఇండియా కూటమి ఓటించిందన్నారు. మోదీ దార్శినికత అనే గాలిబుడగ పేలిపేయిందని, అందువల్ల గుజరాత్‌లో బిజెపిని

తరువాయి 8లో

# ఇరాక్ అధ్యక్షుడిగా పెజెష్కియాన్ గెలుపు



**టెహ్రాన్:** ఇరాన్ అధ్యక్ష ఎన్నికల్లో సంస్కరణవాది మసౌద్ పెజెష్కియాన్ విజయం సాధించారు. శనివారం ఈ మేరకు అధికారిక ప్రకటన వెలువడింది. పెజెష్కియాన్‌కు 16.3 మిలియన్ ఓట్లు వచ్చాయి. అతనితో పోటీపడిన కరడుగట్టిన ఇస్లామిక్‌వాది సయీద్ జలీలీ 13.5 మిలియన్ ఓట్లు దక్కించుకున్నారు. ఇరాన్ రన్‌ఆఫ్ అధ్యక్ష ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత షెజెష్కియాన్ మీడియాతో మాట్లాడుతూ, షెజెష్కియాన్ ఇరాన్‌ను అభివృద్ధి పథంలో తీసుకెళతానని హామీ ఇచ్చారు. తనను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు చెప్తున్నానని అంటూ, చాలాకాలంగా వివాదాన్ని రేపుతున్న హిజాబ్ నిబంధనలను సులభతరం చేస్తానని అన్నారు. పశ్చిమ దేశాలతో సామరస్యపూర్వకంగా వ్యవహరిస్తామని అన్నారు. అయితే, ఇస్లామిక్ సూపర్ లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ నిర్ణయాలే అమలవుతాయని ఆయన స్పష్టం చేశారు. దేశం అనుసరిస్తున్న షియా మతతత్వ విధానాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూసుకుంటానని అన్నారు. ఇరాన్ అధ్యక్షుడిగా ఉన్న ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందడంతో, ఆ స్థానానికి ఎన్నికలు అనివార్యమయ్యాయి. ఆయతొల్లా ఖమేనీ అభ్యర్థుల తుది జాబితాను ఎంపిక చేయగా, ఎన్నికల్లో షెజెష్కియాన్ గెలిచారు. అయితే, ఆయన రైసీ వంటి మతవాదులు ఎక్కువగా ఉన్న పార్లమెంటులో ఎంత వరకూ నెగ్గుకొస్తారన్నది అనుమానంగానే ఉంది. హిజాబ్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున జరిగిన ఆందోళనలను రైసీ ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేసింది. ఈ ఉద్యమంలో పాల్గొన్న ఎంతో మందికి బహిరంగ ఉరి శిక్ష విధించి, అమలు చేసింది. సంస్కరణ వాదిగా ముద్రపడిన షెజెష్కియాన్ ఇప్పుడు హిజాబ్ నిబంధనలను సులభతరం చేస్తానని ప్రకటించడం చాలా మంది మతవాదులకు రుచించదనేది వాస్తవం. తిరుగులేని అధికారాన్ని చెలాయిస్తున్న ఆయతొల్లా ఖమేనీ ఈ మార్పులను అంగీకరిస్తారా అన్నది కూడా అనుమానంగానే ఉంది. కానీ ప్రజల మద్దతు మాత్రం షెజెష్కియాన్‌కు ఉందని ఫలితాలు వెలువడిన వెంటనే టెహాన్ వీధుల్లోకి వచ్చి ప్రజలు సంబరాలు జరుపుకున్న తీరు స్పష్టం చేస్తున్నది. ఎంతోకాలంగా ఇరాన్‌తో సత్సంబంధాలున్న భారత్‌తో ఆయన ఎలాంటి వైఖరి అనుసరిస్తారన్నది కూడా ఇప్పుడు ఆసక్తి రేపుతున్నది.

# గాజా స్ట్రిప్‌లో తాజా దాడులు





**డెల్ అల్ బలా:** గాజా స్ట్రిప్‌లోని డెల్ అల్ బలా నగరంతోపాటు పరిసర ప్రాంతాల్లోనూ ఇజ్రాయెల్ జరిపిన తాజా దాడుల్లో మొత్తం కనీసం ఆరుగురు మృతి చెందినట్టు పాలస్తీనా ప్రభుత్వం ప్రకటించింది మృతుల్లో ఐక్యరాజ్య సమితి (యుఎన్) కార్యకర్త కూడా ఉన్నట్టు తెలిపింది. కాల్పుల విరమణకు హమాస్ సంసిద్ధతను వ్యక్తం చేసిన తర్వాత కూడా ఇజ్రాయెల్ దళాలు గాజా, వెస్ట్‌బ్యాంక్ ప్రాంతాల్లో బాంబులు కురిపించడాన్ని అంతర్జాతీయ సమాజం ఖండిస్తున్నది. తాజా ఘటనలో ఐక్య రాజ్య సమితి కార్యకర్త మృతి చెందడంతో పాలస్తీనియన్ల సమస్యలు పెరిగే ప్రమాదం కనిపిస్తున్నది. ఇప్పటికే మౌలిక వసతులు లేక గాజా, వెస్ట్ బ్యాంక్ ప్రజలు అల్లాడుతున్నారు. ఆహారం, మందుల కొరత తీవ్రంగా ఉంది. ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో వారికి ఎంతోకొంత మానవతా సాయం లభిస్తున్నది. అయితే, యుఎన్ కార్యకర్త మృతి చెందిన నేపథ్యంలో, సాయాన్ని అందించేందుకు ఎవరూ ముందుకు రాని పరిస్థితి ఏర్పడడం ఖాయం.

ప్రపంచం

# బాల్టిక్ సముద్రంలో లక్షల బాంబులు



జర్మనీ సముంద్రం బాల్టిక్‌లో లక్షల సంఖ్యలో పేల్చని బాంబులను కనుగొన్నారు. ఇవి రెండో ప్రపంచ యుద్ధం కాలం నాటివని అంచనా వేస్తున్నారు. బాల్టిక్‌తోపాటు ఉత్తర సముద్ర గర్భాల్లో 1.6 మిలియన్ టన్నులకు పైగా ఉపయోగించని లేదా పేల్చని ఆయుధాలు ఉన్నాయి. సముద్రం అడుగున, రిమోట్‌తో పనిచేసే క్రాలర్లు (వాహనాలు), వివిధ వస్తువలను గుర్తించి, సేకరించే స్మార్ట్ గ్రాబర్ల సాయంతో ఈ విషపూరిత ఆయుధాలను జర్మనీ అధికారులు బయటకు తీయించి, సముద్రాన్ని శుభ్రపరిచే పనిలో పడ్డారు. సముద్రం ఉపరితలంపై తిరుగుతూ, నీటి అడుగున ఆయుధాలను స్కాన్ చేయడానికి కొన్ని రోబోలను ఉపయోగిస్తున్నారు. అదే విధంగా మరికొన్ని రోబోలు నీటి అడుగు వరకూ వెళ్లి, అక్కడ ఉన్న బాంబులు, ఇతర వస్తువులను తీసుకువస్తాయి. బాల్టిక్, ఉత్తర సముద్రాలు కలుషితమవుతున్నందున, కారణాలను అన్వేషించినప్పుడు, వీటి అడుగున ఉన్న బాంబుల గురించి తెలిసింది. వీటిని బయటకు తీసి, నిర్వీర్యం చేసేందు జర్మనీ 10.69 కోట్ల డాలర్లు (సుమారు 84 కోట్ల రూపాయలు) వ్యయంతో ఓ పైలట్ ప్రాజెక్టును చేపట్టింది. యుద్ధం జరిగిన ప్రతి సముద్ర ప్రాంతంలో ఈ విధంగా ఆయుధాలు నీటి అడుగుకు చేరడం సహజమని, చాలాకాలంపాటు సముద్ర గర్భంలోనే ఉన్నప్పుడు ఇవి కాన్సర్ కారకాలను, ఇతర విష పదార్థాలను విడుదల చేస్తాయని జర్మనీలోని కీల్‌లో ఉన్న క్రిస్టియన్ అల్‌బ్రెచ్ యూనివర్శిటీ డీప్ సీ మానిటరింగ్ ప్రొఫెసర్ జెన్స్ గ్రీనెర్డ్ అంటున్నారు. వీటిని తొలగించకపోతే సముద్ర జలాలు విషతుల్యమవుతాయని, ఫలితంగా తీర ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నారు.

# నైజీరియాకు 'ఉగ్ర ముప్పు'



**అబుజా:** సుమారు దశాబ్దం తర్వాత నైజీరియాను ఉగ్రదాడుల భయం వెంటాడుతున్నది. ఈ ముప్పు పొంచి ఉందని కామెరూన్ సరిహద్దుల్లో ఉన్న గ్వోజా పట్టణంలో జరిగిన దాడి స్పష్టం చేసింది. మహిళా సూసైడ్ బాంబర్లు మూడు వేర్వేరు ప్రాంతాల్లో దాడులకు పాల్పడ్డారు. మార్కెట్లను లక్ష్యంగా చేసుకొని వారు జరిపిన ఆత్మాహుతి దాడుల్లో 32 మంది మృతి చెందారని నైజీరియా ప్రభుత్వం ప్రకటించింది. అయితే, ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉందని స్థానికులు అంటున్నారు. ఇస్లామిక్ ఉగ్రవాదులను పూర్తిగా ఏరివేశామని నైజీరియా 2009లో ప్రకటించింది. అయితే, 2020లో బాంబు దాడి జరగడంతో అప్రమత్తమైంది. అన్ని విధాలా భద్రతా చర్యలు తీసుకున్నామని, ఇకపై దాడులకు అవకాశం లేని రీతిలో వ్యవస్థలను బలోపేతం చేశామని పేర్కొంది. కానీ, తాజా దాడులతో ఉలిక్కిపడింది. ఇస్లామిక్ తీవ్రవాదాన్ని అణచివేస్తామని నైజీరియా రక్షణ శాఖ చీఫ్ జనర్ల క్రిస్ మూసా ప్రకటించాడు.

# ఫ్రాన్స్‌లో తుది పోలింగ్ నేడే



**పారిస్:** ఫ్రాన్స్ సార్వత్రిక ఎన్నికల తుది పోలింగ్‌కు సిద్ధమైంది. ఆదివారం జరిగే పోలింగ్‌లో ప్రస్తుత అధ్యక్షుడు ఇమాన్యుల్ మాక్రాన్‌కు చుక్కెదురు కావచ్చని సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. బ్రిటన్‌లో రిషి సునాక్ మాదిరిగానే, ఫ్రాన్స్‌లో మాక్రాన్ కూడా ఓటమిపాలవుతారని దాదాపు అన్ని సర్వేలు పేర్కొన్నాయి. జూన్ 30న ప్రారంభమైన ఈసారి ఎన్నికల ప్రచారంలోనేగాక, పోలింగ్ సమయంలోనూ పలు హింసాత్మక ఘటనలు జరగడంతో, ప్రజాస్వామ్యబద్ధంగా పోలింగ్ పూర్తవుతుందా? లేదా? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇప్పటికే తమపై దాడులు జరిగినట్టు 51 మంది అభ్యర్థులు లేదా వారి సహాయకులు ఫిర్యాదులు చేశారు. జాతీయ ర్యాలీకి వ్యతిరేకంగా బహిరంగ లేఖపై సంతకం చేసిన దాదాపు వంద మంది న్యాయవాదులను తొలగించడం మరో ఆందోళనకు కారంమైంది. తుది పోలింగ్ సమయంలో ఇలాంటి కీలక అంశాలపై నిరసనలు వ్యక్తమయ్యే ప్రమాదం ఉందని, ఫలితంగా పరస్పర దాడులు జరగవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. అందుకే, పోలింగ్‌కు భారీగా బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

# నేపాల్‌ను ముంచెత్తుతున్న వరదలు

**ఖట్మండు:** నేపాల్‌ను భారీ వర్షాలు, వరదలు ముంచెత్తుతున్నాయి. గత 24 గంటల్లో కురిసిన వర్షాలకు మట్టిపెళ్ళలు విరిగిపడడంతో, హైడ్రోపవర్ ప్రాజెక్టు టన్నెల్ పనలు చేస్తున్న ఇద్దరు కార్మికులు మృతి చెందారు. సింధుపాల్‌చౌక్ జిల్లా, బొటెకొషి హైడ్రోపవర్ ప్రాజెక్టు వద్ద ఈ దుర్ఘటన జరిగినప్పుడు పది మంది కార్మికులు పని చేస్తున్నారని అధికారులు ప్రకటించారు. కాగా, డాంగ్ జిల్లాలో ఉధృతంగా ప్రవహిస్తున్న రాప్తీ నదిలో పడిన 18 బాలుడు గల్లంతయ్యాడు. అతని ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. చెట్టు కొమ్మను పట్టుకొని ప్రాణాలు కాపాడుకున్న ఇద్దరిని భద్రతా సిబ్బంది సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. ఖట్మండుకు సుమారు 180 కిలో మీటర్ల దూరంలో ఉన్న డొలాఖా జిల్లాలో ఒక మహిళ వరద నీటిలో కొట్టుకుపోయినట్టు సమాచారం. అయితే అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. కాగా,భారీ వర్షాలతో నేపాల్‌లోని పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.



# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన బిఆర్‌ఎస్ గ్రేటర్ ఎమ్మెల్యేలు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** బిఆర్‌ఎస్‌కు చెందిన 6ఎంఎల్‌ఎలు రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్ధిళ్ల శ్రీధర్‌బాబుతో శనివారం కలిశారు. దీంతో ఈ అంశం గ్రేటర్ రాజకీయాల్లో హాట్ టాఫిక్ గా మారింది. బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలు సుధీర్ రెడ్డి, అరికెపూడి గాంధీ, కె.పి .వివేకానంద, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, మాధవరం కృష్ణారావులు మంత్రితో సమావేశమైయ్యారు. ఇప్పటికే బిఆర్‌ఎస్ పార్టీ 10 మంది ఎంఎల్‌ఎలు ఆ పార్టీకి రాజీనామా చేసి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇదే క్రమంలో తాజగా 6 మంది బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలు రంగారెడ్డి జిలా ఇంఛార్జీ మంత్రి శ్రీధర్ బాబును కలవడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయంశంగా మారింది.

## సమావేశాలు.. (మొదటి పేజీ తరువాయి)

కిరణ్ రిజిజు శనివారం ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ నేపథ్యంలో జులై 22 నుంచి ఆగస్టు 12 వరకు బడ్జెట్ సమావేశాలు జరుగుతాయని తెలిపారు. ఎన్నికల సంవత్సరం కావడంతో ఈ ఏడాది ఫిబ్రవరి 1న నిర్మలమ్మ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో పూర్తి స్థాయి బడ్జెట్‌ను తీసుకొస్తున్నారు. మోదీ 3.0లో ప్రవేశపెట్టనున్న తొలి బడ్జెట్ ఇదే. దీంతో వరసగా ఏడుసార్లు బడ్జెట్ సమర్పించిన ఘనతను నిర్మలా సీతారామన్ అందుకోనున్నారు. ఇప్పటి వరకు మొరార్జీ దేశాయ్ వరసగా ఆరుసార్లు బడ్జెట్ సమర్పించారు.

## రసాభాస (మొదటి పేజీ తరువాయి)

బొంతు శ్రీదేవి, కొప్పుల నర్సింహ్మారెడ్డి, రవీందర్, వెంకటేశ్, రాధా తదితరులు మాట్లాడారు. దివంగత కార్పొరేటర్‌ల సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం సభ ప్రారంభిస్తూ మేయర్ ఆరు నెలల తరువాత సమావేశం నిర్వహిస్తున్నామని, వర్షాకాలం, రోడ్లు, పారిశుద్ధ్యం ఇతర అనేక అంశాలపై చర్చించాల్సి ఉందని, అందుకు సభ్యులు సహకరించాలని మేయర్ పదే పదే సభ్యులను కోరారు. అయినా బిఆర్‌ఎస్ సభ్యులు మేయర్ రాజీనామా చేయాలని నినాదాలు చేస్తూ పొడియాన్ని చుట్టుముట్టారు. వారికి పోటీగా కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేశారు. పోటాపోటి నినాదాలతో సభ దద్దరిల్లిపోయింది. ఇలా సభ నాలుగు పర్యాయాలు వాయిదా పడింది. చివరిసారి మేయర్ ఎజెండాలో ఉన్న అంశాలను ఆమోదిస్తున్నట్లు ప్రకటించి, సభను నిరవధికంగా వాయిదా వేశారు. దీంతో ఒక్క అంశంపై సభలో చర్చ జరగకుండానే ఎజెండాలో అంశాలు ఆమోదం పొందాయి. 'కాంగ్రెస్, బిఆర్‌ఎస్, ఎంఐఎం దోస్తీ', 'సమస్యలతో ప్రజల కుస్తీ' అనే నినాదాలతో కూడిన సిఎం రేవంత్ రెడ్డి, మాజీ సిఎం కెసిఆర్, ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీల కార్టున్‌లతో కూడిన ప్లకార్డులను బిజెపి సభ్యులు సభలో ప్రదర్శించారు. దీంతో ఎంఐఎం కార్పొరేటర్లు తీవ్ర స్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్లకార్డును ఎంఐఎం సభ్యులు లాక్కునే క్రమంలో ఇరు పార్టీల సభ్యుల మధ్య స్వల్ప స్థాయిలో తోపులాట చోటు చేసుకుంది. బిజెపి సభ్యుల చేతిలో ఉన్న ప్లకార్డును ఎంఐఎం సభ్యులు కుర్చీలపైకి ఎక్కి లాగేశారు. ప్లకార్డును చించివేశారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకోవడంలో సభలోకి పెద్ద సంఖ్యలో మర్షల్స్ ప్రవేశించి, ఇరు పార్టీల సభ్యుల మధ్య నిబడ్డారు. ఒక వైపు బిఆర్‌ఎస్, కాంగ్రెస్, మరో వైపు బిజెపి, ఎంఐఎం సభ్యుల మధ్య పరస్పర వాగ్వాదాలతో సభలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో సభ అదుపులోకి వచ్చే పరిస్థితి లేకపోవడంతో సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు మేయర్ ప్రకటించారు. ఎక్స్ ఆఫిషియో సభ్యులైన ఈటెల రాజేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, టి.పద్మరావు, ముఠా గోపాల్, గోపినాథ్, ఆరికెపూడి గాంధీ, సుధీర్ రెడ్డి, రహమాత్ బేగ్ తదితరులు హాజరుకాగా, బిఆర్‌ఎస్‌కు చెందిన సబితా ఇంద్రారెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డిలు హాజరుకాలేదు.

# విభజన సమస్యలపై పరిష్కార కమిటీ

(మొదటి పేజీ తరువాయి)





భావించలేదని, అయితే పరిష్కార మార్గాలను చూపేందుకు విధానపరమైన వ్యవస్థను ఏర్పాటుచేసుకునేందుకు వీలుగా సిఎంలతో చర్చించారన్నారు. పరిష్కార మార్గాలను చూసేందుకు ముందుగా ఉన్నతస్థాయి అధికారులతో కూడిన కమిటీని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్థాయిలో ముగ్గురు చొప్పున కమిటీని ఏర్పాటుచేసి రెండు వారాల్లో సమావేశమై సాధ్యమైనంత వరకు వారి స్థాయిలో పరిష్కరించే విషయంపై ఒక అవగాహనకు వస్తారని, ఉన్నతాస్థాయి అధికారుల కమిటీ స్థాయిలో పరిష్కారం కాని అంశాలు ఉంటే రెండు రాష్ట్రాలకు సంబంధించిన మంత్రులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని, ఈ కమిటీలో పరిష్కార మార్గాలను చూడాలని సమావేశం నిర్ణయించనట్లు చెప్పారు. ఈ రెండు కమిటీల స్థాయిలో అప్పటికీ పరిష్కరం కాకపోతే మళ్లీ రాష్ట్ర స్థాయిలో సిఎంల స్థాయిలో సమావేశం నిర్వహించాలని సమావేశం నిర్ణయించందని భట్టి విక్రమార్క తెలిపారు. ప్రతిష్టాత్మకంగా యాంటి నార్కోటిక్స్ డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణాను తీర్చిదిదేందుకు డగ్స్‌కు వ్యతిరేకంగా కఠినమైన నిర్ణయాలతో ముందుకువెళ్తున్నామని, సైబర్ క్రైమ్ రాష్ట్రాన్ని కాపాడే ఉద్దేశంతో ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. అందులో భాగంగా రెండు రాష్ట్రాల సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని, రవాణ, రకరకాల బార్డర్ల నుంచి డ్రగ్స్ వస్తున్నాయని, అదనపు డిజి స్థాయిలో యాంటి నార్కోటెక్, ఎపిలో కూడా సమన్వయ అంశాలపై యుద్ధం చేసి మహామ్మరి నుంచి కాపాడేందుకు ముందుకు వెళ్లాలని నిర్ణయించామన్నారు. ఎపి మంత్రి సత్యప్రసాద్ ప్రమాట్లాడుతూ రెండు రాష్ట్రాల సిఎంల సమావేశం తెలుగు జాతి హర్షించే మంచి రోజు అన్నారు. విభజన చట్టంలోని పలు అంశాలు పెండింగ్‌లో ఉన్నాయని, రెండు రాష్ట్రాలు తెలుగువారు ఎక్కడ ఉన్నా సుభిక్షంగా ఉండాలని చంద్రబాబు పనిచేస్తారని, ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో వివిధ అంశాలపై చర్చించేందుకు లేఖ రాశారన్నారు. ఇందుకు తెలంగాణ కూడా సానకూలంగా స్పందించి, సమావేశాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. రెండు రాష్ట్రా మనోభావాలు దెబ్బతినకుండా, భావోద్వేగాలను పరిగణలోకి తీసుకుని ప్రతి అంశాన్ని చర్చించి, సానుకూలంగా సత్వరమే పరిష్కరించుకోవాలని సమావేశం నిర్ణయించినట్టు తెలిపారు. రానున్న రోజులలో మంచి వాతావరణంలో ఇరు రాష్ట్రాల సిఎంలు ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో పనిచేస్తున్నారన్నారు ఎపిలో 8వ తరగతి చదివే విద్యార్థుల బ్యాగులలో కూడా గంజాయి దొరికే దురదృష్టకర పరిస్థితులు ఉన్నాయని, డ్రగ్స్ కల్చర్‌ను నిర్మూలించేందుకు రెండు రాష్ట్రాలు సంయుక్త అధికారులతో కమిటీ వేసి, డ్రగ్స్ అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఇదిలా ఉండగా, సమావేశంలో చర్చించిన అంశాలపై తెలిసిన సమాచారం ప్రకారం భద్రాచలంలోని ఎపికి ఇచ్చిన ఏడు మండలాలలో ఐదు గ్రామాలు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కోరగా అందుకు ఎపి ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, కేంద్ర హోం శాఖకు లేఖ రాయాలని సమిష్టిగా నిర్ణయం తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తమైంది. ఎటపాక, పురుషోత్తమ పట్నం, కన్నాయి గూడెం, పిచ్చుకలపాడు, గుండాల గ్రామాలు తెలంగాణ కోరిన జాబితాలో ఉన్నాయి. సమస్యలు, వివిధ అంశాలపై రెండు కమిటీలు ఏర్పాటు చేసిన అనంతరం ఆ కమిటీలు చర్చించి రూపొందించిన నివేదికపై మరోసారి సమావేశం కావాలని ఇద్దరు సిఎంల సమావేశం నిర్ణయించినట్లు సమచారం. ఇప్పటి వరకు తెలంగాణలోని హైదరాబాద్‌లో ఉన్న కొన్ని భవనాలను ఇవ్వాలని ఎపి ప్రభుత్వం కోరగా, హైదరాబాద్ లోని ఆస్తులను, ఏ ఒక్క భవనాన్ని ఇచ్చేది లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసినట్లు తెలిసింది. అయితే హైదరాబాద్‌లో ఎపికి ఒక భవనమైనా ఉండాల్సిందేనని ఎపి ప్రభుత్వం స్పష్టం చేసిందని తెలిసింది. విద్యుత్ బకాయిల గురించి ఎపి అధికారులు సమావేశంలో వివరించారు. విద్యుత్ బకాయిలను చెల్లించేది లేదని తెలంగాణ అధికారులు స్పష్టం చేస్నిట్లు సమాచారం. ఎపిలోని గంగవరం, మచిలీపట్నం పోర్టులలో తెలంగాణాకు వాటా ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కోరగా ఎపి ప్రభుత్వం అందుకు నిరాకరించిందని అంటున్నారు. ఆర్‌టిసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, మూసీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు గురించి రేవంత్‌రెడ్డిని ఎపి సిఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. సిఎం చంద్రబాబుకు 'నా గొడవ' పుస్తకాన్ని రేవంత్‌రెడ్డి బహుకరించడం ద్వారా తెలంగాణ ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని రేవంత్‌రెడ్డి సంకేతాలిచ్చారని రాజీకయ పరిశీలకులు భావిస్తున్నారు.

# నివేదిక ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

రావడంతో వేలాదిమంది బీటెక్ పూర్తి చేసి, స్కిల్స్ లేక గ్రామాల్లోనే ఉండిపోతున్నారన్నారు. ఆర్థికం,తోడ్పాటు అందిన వారు మాత్రం విదేశాల్లో స్థిరపడుతున్నారన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ను హైదరాబాద్‌కు పరిమితం చేయకుండా, మొదట ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలోని ఉపాధి కల్పన, మార్కెటింగ్ మిషన్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు ఎంతమందికి శిక్షణ ఇచ్చారు, వారు ప్రస్తుతం ఏం చేస్తున్నారనే వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ కంపెనీలతో అనుసంధానం చేసుకుని ఉపాధి కల్పించే అంశంపై దృష్టి పెట్టాలని సూచించారు.

### వారం రోజుల్లో ప్రతి నియోజకర్గ కేంద్రాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు

గ్రామీణ ప్రాంతాల్లోని యువత ఉచితంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు రాబోయే వారం రోజుల్లోనే ప్రతి నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించబోతున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు. పోటీ పరీక్షల కోచింగ్‌కు నిపుణులైన వారితో ఉచితంగా గ్రామీణ యువతకు శిక్షణ ఇప్పించనున్నట్టు వివరించారు. నాలుగు నెలల్లోనే ఈ నాలెడ్ సెంటర్ల నిర్మాణాలను కూడా పూర్తి చేస్తామన్నారు. ఉపాధి హామీలోని పూడికతీత పనులను విస్తృతంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఆవాస గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలను సంతృప్త స్థాయిలో పూర్తి చేయాలన్నారు. కేంద్ర బడ్జెట్‌ను పరిశీలించిన తర్వాత పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు నిధులు మలుచుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. గత ఐదు సంవత్సరాల కాలంలో మ్యాచింగ్ గ్రాంట్స్ వినియోగించి కేంద్ర నిధులను సాధించుకునే అంశంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహారించారని, ఆ పొరపాటు మరోసారి జరుగొద్దని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న స్వీపర్ల వేతనాలకు సంబంధించిన వివరాలు వెంటనే పంపాలని అధికారులను ఆదేశించారు.

### కార్పొరేషన్ విఫలం

అప్పులు చెల్లింపుల్లో కార్పొరేషన్ విఫలమవ్వడంతో వాటిని ప్రభుత్వమే చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని భట్టి విక్రమార్క అన్నారు. అసలు గ్రామాల్లో మిషన్ భగీరథ నీటిని ఎంత శాతం మేరకు వినియోగిస్తున్నారనే అంశాన్ని సర్వేలో చేర్చాలని ఆదేశించారు. 60 శాతం మంది మాత్రమే మిషన్ భగీరథ నీటిని వినియోగిస్తున్నారని అధికారులు తెలిపారు. రూ.30 వేల కోట్లు ఖర్చు చేసి పూర్తిస్థాయిలో ఈ పథకాన్ని వినియోగించుకోకపోతే అర్థం లేదన్నారు. మిషన్ భగీరథ నీటి నాణ్యత, ఆరోగ్యం తదితర అంశాలపై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి వారిని చైతన్యవంతులను చేయాలని అధికారులను సూచించారు. మిషన్ భగీరథ నీటిని వినియోగించుకునే అంశం గ్రామ సభల్లో ఒక ఎజెండాగా చేర్చాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి హరిత, పంచాయతీరాజ్ శాఖ అధికారులు దివ్య దేవరాజన్, డిప్యూటీ సిఎం స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సులో పురుడుపోసిన ఆర్‌టిసి మహిళా సిబ్బందికి సన్మానం



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** తమ బస్సులో గర్భిణికి పురుడుపోసి మానవత్వం చాటుకున్న సంస్థ సిబ్బందిని టిజిఎస్ ఆర్‌టిసి యాజమాన్యం అభినందించింది. హైదరాబాద్ బస్‌భవన్‌లో శనివారం ఉన్నతాధికారులతో కలిసి సంస్థ ఎండి విసి సజ్జనర్ వారిని ఘనంగా సన్మానించారు. బస్సులో జన్మించిన చిన్నారికి తమ బస్సుల్లో జీవిత కాలం ఉచితంగా ప్రయాణించేలా బస్‌పాస్‌ను అందిస్తున్నట్లు ప్రకటించారు. ఆర్‌టిసి బస్సులు, బస్‌స్టేషన్‌లలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్ పాస్‌ను ఇవ్వాలని గతంలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు.. ఈ ఆడపిల్లకు బర్త్ డే గిఫ్ట్ గా ' లైఫ్ టైం ఫ్రీ బస్ పాస్'ను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. సకాలంలో కాన్పు చేసిన కండక్టర్ సరోజ, డ్రైవర్ ఎంఎం అలీ సేవలను ఈ సందర్భంగా టిజిఎస్ ఆర్‌టిసి ఎండి విసి సజ్జనర్ ప్రశంసించారు. వారు చాకచక్యంగా వ్యవహరించడంతోనే తల్లీ బిడ్డా క్షేమంగా ఉన్నారని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సంస్థ సిఈఓ డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, హైదరాబాద్ ఆర్ఎం వరప్రసాద్, ముషీరాబాద్ డిఎం కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# సీఆర్ స్ఫూర్తితో పనిచేసిన రామోజీ

## 'పత్రికారంగంపై చెరగని సంతకం పద్మవిభూషణ్ రామోజీరావు'... సంస్మరణ సభలో వక్తలు

ప్రజాపక్షం/హైదరాబాద్:రామోజీరావు విశ్వసనీయత, గొప్పదనం అందరికీ తెలుసునని, ప్రతి సందర్భంలోనూ ఆయన ప్రజల పక్షాన నిలబడ్డారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. హైదరాబాద్ కొండాపూర్‌లోని చంద్ర రాజేశ్వర రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపి, సిఆర్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు సురవరం సుధాకర్ రెడ్డి అధ్యక్షతన 'పత్రికా రంగంపై చెరగని సంతకం పద్మవిభూషన్ రామోజీరావు' సంస్మరణ సభను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభాపక్షం నేత కూనంనేని సాంబశివరావు, సిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు, సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ , సిఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంఎల్‌ఏ పల్లా వెంకట్ రెడ్డి, టిటివి న్యూస్ కోఆర్డినేటర్ పోచిరాజు శ్రీరామ్, సిఆర్‌ఫ్ కార్యదర్శి చెన్నమనేని వెంకటేశ్వరరావు, కోశాధికారి వి.చెన్నకేశవరావు, సిఆర్ ఫౌండేషన్ హెల్త్ సెంటర్ డైరక్టర్ డాక్టర్ కె.రజని,మహిళా సంస్థ ప్రిన్సిపాల్ జ్యోత్స్న భట్ల కల్పన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామోజీ రావుకు సంతాప సూచకంగా మౌనం పాటించారు.

అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు మహానాయకుని స్ఫూర్తిగా, ఆనాడు ఎన్‌టిఆర్, రామోజీరావు వామపక్ష భావజాలంతో వ్యవస్థలు, సంస్థల్లో పని చేశారని తెలిపారు. వారే నిక్కచ్చి కమ్యూనిస్టులు అని కొనియాడారు. 1983లో పుచ్చలపల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వర రావుతో కొన్ని రాజకీయ చర్చల సమయంలో 'మీకంటే నేనే ఎక్కువ కమ్యూనిస్టునని' ఎన్‌టిఆర్ అనే వారని మంత్రి తుమ్మల గుర్తు చేశారు. రామోజీరావు సహా వీరంతా ఏనాడు ప్రభుత్వం, పాలకపక్షాల తరపున నిలబడ్డ వ్యక్తులు కాదని, వారు నిలబడింది ప్రజల పక్షానేనని తెలిపారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా,. రాజకీయ కష్టం లేదా ప్రకృతి వైపరీత్యాలు, పాలనపరమైన ఇబ్బందులొచ్చినా ప్రజల పక్షాన మాత్రమే రామోజీ నిలబడ్డారని తుమ్మల నాగేశ్వరరావు కొనియాడారు.

**విలువలతో కూడిన వ్యవస్థలు, సంస్థలను నిర్మించిన ఘనత రామోజీరావుకే దక్కింది: సురవరం సుధాకర్ రెడ్డి**

సురవరం సుధాకర్ రెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ దేశంలో ప్రత్యేకించి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు వార్తా ప్రపంచం, తెలుగు భాష కోసం రామోజీరావు ఎనలేని కృషి చేశారన్నారు. విలువలతో కూడిన వ్యవస్థలు, సంస్థలు నిర్మించిన ఘనత రామోజీరావుకే దక్కిందని ఆయన ప్రశంసించారు.

**సి.ఆర్.ఫౌండేషన్ నిర్వహణను రామోజీ మెచ్చుకున్నారు: నారాయణ**

కె.నారాయణ మాట్లాడుతూ సిఆర్ ఫౌండేషన్‌తో రామోజీరావుకు సంబంధం ఉందన్నారు. సిఆర్ ఫౌండేషన్ ప్రాంగణంలో వృద్ధాశ్రమం, మహిళల సాధికారత లక్ష్యంగా కుట్టు మిషన్లు, ఇతర ఉపాధి రంగాలపై శిక్షణ ఇస్తున్నామని వివరించారు. సిఆర్ ఫౌండేషన్ నిర్వహణను రామోజీ ఎంతగానో మెచ్చుకునే వారన్నారు.




**రామోజీరావు భావాలు అద్భుతం: కూనంనేని సాంబశివరావు**

కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రామోజీ రావు భావాలు అద్భుతమన్నారు. అక్షర విప్లవకారుడు సామాజిక ఉద్యమకారుడు అక్షరాలను పరుగులు పెట్టించిన ఘనుడు రామోజీరావు ఒకప్పుడు కమ్యూనిస్టు అని ప్రశంసించారు. ఉదయం ఇంటికి ఈనాడు పత్రిక చేరవేయించడంతో పాటు తమ సంస్థల్లో పని చేస్తున్న 50 వేల కుటుంబాలకు ఉపాధి కల్పించారన్నారు. రామోజీరావు ఆనాడు నేర్చుకున్న ఓనమాలే మహా మనిషిగా ఎదిగేలా చేశాయన్నారు. అక్షరాలకు నడకనేర్పి,ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడుగా నిలిచిన మహనీయుడు రామోజీరావు అని అన్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించడంలో నిబద్ధతతో ఒదిగి పనిచేసే వ్యక్తి అని అన్నారు. కాగా తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా రామోజీరావుపైన స్వయంగా రాసిన పాడిన పాట సభికులను ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత కోకూరి బాబురావు, సి.ఆర్. ఫౌండేషన్ కార్యదర్శి, సిపిఐ మాజీ ఎంఎల్‌సి పి.జె. చంద్రశేఖర్ రావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పశ్యపద్మ తదితరులు పాల్గొన్నారు.





## డి.శ్రీనివాస్‌కు చాడ వెంకట్‌రెడ్డి నివాళి

### కుటుంబ సభ్యులకు పరామర్శ

**ప్రజాపక్షం / హైదరాబాద్:** ఇటీవల మరణించిన మాజీ పిసిసి అధ్యక్షులు, మాజీ మంత్రి డి.శ్రీనివాస్ కుటుంబ సభ్యులను శనివారం సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి పరామర్శించారు. హైదరాబాద్‌లోని ఎంఎల్‌ఎ కాలనీ గల డి.శ్రీనివాస్ నివాసంలో ఆయన చిత్రపటానికి చాడ వెంకటరెడ్డి పుష్పగుచ్ఛాలుంచి నివాళులర్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడైన డి.శ్రీనివాస్ మంత్రిగా ఉన్నప్పుడు తాను ఎంఎల్‌ఏగా ఉన్నానని, ఆయన ప్రజల కోసం అహర్నిశలు శ్రమించేవారని చాడ వెంకట్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. డి.శ్రీనివాస్ మరణం రాష్ట్ర రాజకీయాలకు తీరనిలోటని ఆయన పేర్కొన్నారు.

## నాడు రాజ్యాంగ బద్ధంగానే బిఆర్‌ఎస్‌లో విలీనం: నిరంజన్ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** గతంలో జరిగిన పార్టీ చేరికల పట్ల బిఆర్‌ఎస్ చట్టబద్ధంగా వ్యవహరించిందని, రాజ్యాంగ బద్ధంగా విలీనం జరిగిందని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి మాత్రం నాయకుల ఇంటికెళ్లి కండువాలు కప్పుతున్నారన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ హామీకి భిన్నంగా



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌లో బిఆర్‌ఎస్ ఎంఎల్‌సిలు, ఎంఎల్‌ఎలను చేర్చుకుంటున్న నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ అధినేత రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాసినట్టు వివరించారు. ఒక పక్క రాజ్యాంగం కాపాడతానని చెబుతున్న రాహుల్ , మరో పక్క రాజ్యాం గంలోని యాంటి డిఫెక్షన్ లాకు వ్యతిరేకంగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహి స్తున్నా రని ఆరోపించారు. పార్టీ మారిన వారితో రాహుల్ ఎందుకు రాజీనామాలు చెపించడం లేదని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాలను రక్షించడం, గౌరవించడం తమ బాధ్యత అని అన్నారు. కేశవరావుతో రాజీనామా చేయించినట్టుగానే పార్టీలో చేరుతున్న వారి ఎంఎల్‌ఎ, ఎంఎల్‌సిల పదవులకు రాజీనామా చేయిం చాలన్నారు. పార్టీ చేరికల అంశాన్ని జాతీయ స్థాయిలో ప్రశ్నిస్తామన్నారు. ఆరుగ్యారంటీల పేరుతో కాంగ్రెస్ రాష్ట్రంలోని అన్ని వర్గాలనూ వంచించారని, నిరుద్యోగులను మోసం చేశారని నిరంజన్ రెడ్డి ఆరోపించారు.



## సీనియర్ సిటిజన్ సమస్యను పరిష్కరించిన సిబ్బందికి రివార్డు : డిజిపి రవి గుప్త

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తన కారుకు తప్పుడు చలానా వేసారంటూ ఫిర్యాదు చేసిన వృద్ధ మహిళకు న్యాయం చేసిన బంజారాహిల్స్ ట్రాఫిక్ ఎఎస్‌ఐ భాగేందర్‌సింగ్, కానిస్టేబుళ్లు రాఘవచారి, మహ్మద్ ఇర్షాద్ అలీలను శనివారం తన కార్యాలయంలో డిజిపి రవిగుప్తా అభినందించి రివార్డులను అందజేశారు. మహిళా ఫిర్యాదుపై వెంటనే స్పందించి తప్పుగా ధృవీకరించిన ఇ చలాన్‌ను తొలగించడంతో సమన్వయంతో పనిచేసినందుకు ఆ మహిళా పోలీసుల కృషిని డిజిపి రవిగుప్తాతో పంచుకున్నారు. పోలీసులు తన సమస్యపట్ల స్పందించిన తీరును ఆమె డిజిపికి వివరించారు. దీంతో డిజిపి సదరు సిబ్బందిని అభినందించారు.పోలీసు స్టేషన్‌కు వచ్చే ఏ ఫిర్యాదునైనా వెంటనే పోలీసులు స్పందించి పరిష్కారం చేస్తే ప్రజల్లో పోలీసులకు గౌరవం పెరుగుతుందన్నారు.



## నిందితులకు శిక్ష పడేలా చూడండి

### ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కెఐబి శాస్త్రి

**ప్రజాపక్షం/హైదరాబాద్:**డ్రగ్స్ కేసులో నిందితులకు శిక్షలు పడేలా చూడడం ద్వారా డ్రగ్స్ సరఫరాకు అడ్డుకట్ట వేయవచ్చని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కెఐబి శాస్త్రీ అధికారులకు సూచించారు. శనివారం ఆబ్కారీ భవన్‌లో హైదారాబాద్ డివిజన్ అధికారుల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శాస్త్రీ మాట్లాడుతూ..డ్రగ్స్ పై ఈ మధ్యా కాలంలో చేసిన ఎన్ని కేసులు చేశారు, ఎంత మందిని అరెస్టు చేశారనే విషయంపై చర్చించారు. ప్రధానంగా ఈ మధ్య కాలంలో వచ్చిన కొత్తచట్టాల ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు.నిందితులకు శిక్ష పడేవిధాంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మరో పక్క డ్రగ్స్ రవాణ, అమ్మకాలు, వినియోగంపై గట్టి నిఘా పెట్టాలని, సమాచారం ఇవ్వడానికి అవసరమైన సమాచార వ్యవస్థను పెంచుకోవడానికి అవసరమైన ఏర్పాట్లను చేసుకోవాలన్నారు. మరోపక్క పెట్రోలింగ్ పెంచి డ్రగ్స్ అరికట్టడడంపై దృష్టి పెట్టాలని సూచించారు.అనుమతి లేని స్థలాల్లో మద్యం సేవించడం, ఆరు బయట మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగే ప్రాంతాలను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అనుమతి ఈవెంట్లో నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ రాకుండ చర్యలు చేపట్టాలని అదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్, ఎక్సైజ్ సూపరిండెంట్ విజయ్‌తోపాటు సిఐలు, ఎస్‌ఐలు పాల్గన్నారు.

## దేశంలో 'ది బెస్ట్ సిఎం' రేవంత్‌రెడ్డి

### మాజీ మంత్రి శంకర్ రావు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దేశంలో ది బెస్ట్ సిఎం రేవంత్‌రెడ్డి అని మాజీ మంత్రి శంకర్ కితాబు ఇచ్చారు. శనివారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పిసిసి బాధ్యతలు తీసుకుని 3 ఏళ్ల పూర్తి చేసుకోవడంతో పాటు తెలంగాణాలో కాంగ్రెస్‌ను అధికారం లోకి తీసుకకువచ్చేందుకు చేసిన కృషి గాను ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఐదు అమలు చేశారని, ఆగష్టులో మరో గ్యారంటీ కూడా అమలు కాబోతుందన్నారు. దేశ సమగ్రత కోసం గాంధీ కుటుంబం త్యాగాలు చేసిందని, ఇప్పుడు రాహుల్ గాంధీ కుల మతాలు,భాష తో సంబంధం లేకుండా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేశారన్నాని అందుకే ఆ పార్టీకి ప్రజల మద్దతు ఉందని తెలిపారు.

## బోనాల దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి

### ఆలయ కమిటీలకు చెక్కుల పంపిణీ
### మంత్రి కొండాసురేఖ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఈ యేడాది ఆషాఢ బోనాల ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ సంవత్సరం తెలంగాణ బోనాల దశాబ్ది ఉత్సవాలు పేరుతో బోనాల జాతరను నిర్వహిస్తున్నట్లు మంత్రి సురేఖ ప్రకటించారు. బోనాల జాతర నిర్వహణకు గాను అడగగానే రూ. 20 కోట్ల రూపాయలను విడుదల చేసినందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారికి మంత్రి సురేఖ ధన్యవాదాలు తెలిపారు.

జిహెచ్‌ఎంసి పరిధిలో ఆషాఢ బోనాల ఉత్సవాలను నిర్వహించే అమ్మవారి దేవాలయాల కమిటీలకు బోనాల నిర్వహణా ఖర్చుల నిమిత్తం శనివారం బేగంపేటలోని టూరిజం ప్లాజాలో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పలు ఆలయ కమిటీలకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోనాల జాతర పోస్టర్ ను, తేదీల వారీగా ఆయా దేవాలయాల్లో నిర్వహించే బోనాల జాతర వివరాలను తెలిపే బోనాల జాతర క్యాలెండర్‌ను, వీడియో సాంగ్ ను, బోనాల చరిత్ర, సంస్కృతి, పరిణామ క్రమం, క్రతువులను తెలుపుతూ సాంస్కృత శాఖ సంచాలకులు డా.మామిడి హరికృష్ణ బోనాలపై రాసిన 'బోనాలు' పుస్తకాన్ని మంత్రు లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డిగారు ముఖ్యమంత్రి హోదాలో ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయ బోనా ల జాతరలో పాల్గొంటారని మంత్రి సురేఖ ప్రకటించారు. మంత్రులు ఆయా దేవాలయాల్లో బోనాలు సమర్పిస్తారని తెలిపారు. ప్రజలు ఆనందోత్సాహాలతో అమ్మవార్లకు బోనాలు సమర్పిం చి, మొక్కులు చెల్లించుకుని భద్రంగా ఇండ్లకు చేరేలా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో సాగేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఆయా దేవాలయా ల పరిధిలో అమ్మవార్ల మహిమలు, దేవాలయ ప్రాశస్త్యాన్ని తెలిపేలా ఎల్‌ఈడి తెరల పై ప్రదర్శనలు, ప్రజలకు కనులవిందు కలిగించేలా లేజర్ షోలు వుంటాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంతరావు, డిప్యూటీ కమిషనర్ రామకృష్ణారావు, అసిస్టెంట్ కమిషనర్ బాలాజీ, సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బోనాలు పుస్తక రచయిత, సాంస్కృతిక శాఖ డైరక్టర్ డా. మామిడి హరి కృష్ణ, బోనాల జాతర వీడియో సాంగ్ రూపకల్పనలో పాలుపంచుకున్న బృందాన్ని మంత్రులు, అధికారులు శాలువాలతో సత్కరించారు.

## నిరుద్యోగుల జీవితాలు ఆగం చేయొద్దు

### మధుయాష్కి గౌడ్



**ప్రజాపక్షం / హైదరాబాద్:** పదేళ్లుగా ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిన బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఇప్పుడు నిరుద్యోగుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి దశలవారీగా ఉద్యోగాలు భర్తీ చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని, ఉద్యోగాల భర్తీ విషయంలో బిజెపి, బిఆర్‌ఎస్ లకు కాంగ్రెస్‌ను ప్రశ్నించే అర్హత లేదన్నారు. ప్రశ్నించిన వారిని గొంతు నొక్కేందుకే కేవలం పోలీస్ శాఖలో ఉద్యోగాల భర్తీ చేశారిని విమర్శించారు. మరోసారి బిఆర్‌ఎస్ ఉచ్చులో యువత పడొద్దని ఆయన సూచించారు. తెలంగాణ ఉద్యమం పేరిట ఆనాడు యువతను రెచ్చగొట్టి వారి బలిదానాలకు కెసిఆర్, హరీష్‌రావు, కెటిఆర్‌లు కారణమయ్యారని, ఇప్పుడు కూడా నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం వస్తుందని కెసిఆర్ ప్రకటించారని, ఆ తర్వాత అసెంబ్లీ సాక్షిగా ఇంటికో ఉద్యోగం ఇవ్వడం కుదరదని మాట మార్చిన చరిత్ర కెసిఆర్‌ది అన్నారు. కెసిఆర్ తన 10 ఏళ్ల పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారె చెప్పాలని మధుయాష్కీ ప్రశ్నించారు. ఉద్యోగాల ఖాళీల గుర్తింపు కోసం నియమించిన ఐఎఎస్ కమిటీ సుమారు మూడు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఇచ్చిన నివేదికను కూడా కెసిఆర్ పక్కన పెట్టారని యన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మందకృష్ణకు పిడమర్తి రవి బహిరంగ లేఖ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఎస్‌సి వర్గీకరణ అంశంలో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్, ఎంపిఅరవింద్‌పై యుద్ధం ఎందుకు చేయడం లేదని మందకృష్ణ మాదిగను ఎస్‌సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి ప్రశ్నించారు. ఈ మేరకు మందకృష్ణమాదిగకు పిడమర్తి రవి శనివారం బహిరంగ లేఖ రాశారు. మాదిగ, బహుజనజాతికి వ్యతిరేకమైన బిజెపికి ఎలా మద్దతునిస్తారని ప్రశ్నించారు.

## ఆటో డ్రైవర్ల హామీలు నెరవేర్చాలి

- 8న హిమాయత్ నగర్ 'వై జంక్షన్ ' వద్ద నిరసన ప్రదర్శన
- ఎఐటియుసి తెలంగాణ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ హెచ్చరిక

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని ఏఐటీయూసీ తెలంగాణ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం డిమాండ్ చేసారు. పాఠశాలలకు తోలే ఆటోలలో 6 గురు విద్యార్థులు కూర్చొనే అనుమతి ఉన్నా ఆర్‌టిఏ అధికారులు ఆటోలను ఆపి ముగ్గురు విద్యార్థులే కూర్చోవాలని చెప్పి భారీ జరిమానాలు విధించి వేధింపులకు గురిచేస్తున్నారని ఆయన తెలిపారు. హైదరాబాద్ హిమాయత్‌నగర్ సత్యనారాయణ రెడ్డి భవన్‌లో శనివారం ఏఐటియూసి తెలంగాణ ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కొంరెల్లి బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి బి. వెంకటేశం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యలను పూర్తిగా విస్మరించిందని, కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించి రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఆటో డ్రైవర్లకు ఏడాదికి 12వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తామని మేనిఫెస్టో కమిటీ చైర్మన్, ప్రస్తుత రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారని, ఇదే విషయాన్నీ సదరు మంత్రి అసెంబ్లీ సమావేశాల్లో కూడా మాటిచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరానికి నోచుకోలేదని అయన విమర్శించారు. దీనితోపాటు మహిళలకు ఆర్‌టిసి ఉచిత బస్సు ప్రయాణం మహాలక్ష్మి తో ఆటో డ్రైవర్ల జీవనోపాధి పూర్తిగా దెబ్బతిందని, వారిని ఆదుకుంటామని రవాణా శాఖ మంత్రి హామీ ఇచ్చి మూడు నెలలు గడిచిన ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 8 న హైదరాబాద్, హిమాయత్ నగర్ వై జంక్షన్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు బి. వెంకటేశం తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. జంగయ్య, నేతలు ఏ.బిక్షపతి యాదవ్, ఎండి. ఒమేర్ ఖాన్, ఎస్‌కే . లతీఫ్, జి.మల్లేష్, అశోక్, భాస్కర్, రవి, ఘనీ బాబు, నర్సిరెడ్డి, దావూద్‌లు పాల్గొన్నారు.




## త్వరలోనే "జిఒ317" నివేదిక ఇస్తాం

### మంత్రి దామోదర రాజనర్సింహ్మ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రభుత్వ ఉద్యోగులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే 'జిఒ 317' అంశంలో మంత్రివర్గ ఉప సంఘం తన తుది నివేదికను ఇవ్వనుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. జి ఒ 317 తో బాధిత ఉద్యోగుల ఎదుర్కొంటున్న పలు సమస్యలపై శాశ్వత పరిష్కారం చూపేలా మంత్రివర్గ ఉప సంఘం త్వరలో తగు నిర్ణయం తీసుకుం టుందన్నారు. జిఒ 317 బాధిత ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో హైదరాబాదులోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి దామోదర్ రాజ నర్సింహ సుదీర్ఘంగా సమావేశమయ్యారు.సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిఒ నంబర్ 317 తో ఉద్యోగుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా పలువురకు సూచనలను, ప్రతిపాదనలను ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకొస్తామన్నారు. సమస్యల పరిష్కారంపై సానుకూలంగా స్పందించారు.

## అంగన్‌వాడీ టీచర్లకు రూ.2లక్షలు, ఆయాలకు ఒక లక్ష

### రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌కు జిఒ విడుదల చేయాలి : కరుణ కుమారి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ప్రభుత్వం హామీ మేరకు అంగన్‌వాడీ టీచర్లకు రూ.2లక్షలు, ఆయాలకు ఒక లక్ష,రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను జిఓను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నండూరి కరుణ కుమారి డిమాండ్ చేశారు.ఐసిడిఎస్ కేంద్ర ప్రభుత్వ పథకంలో గత 50ఏళ్లుగా పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను గౌరవ వేతనం పేరుతో శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్ చెల్లిస్తామని చెప్పి అధికారంలోనికి వచ్చి 7నెలలు గడిచినా పాత జిఓను రద్దుచేయకపోవటంతో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు మానసిక ఆందోళనలో చెందుతున్నారని తెలిపారు. జూలై 3న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అంగన్వాడీ అసోసియేషన్ ప్రతినిధి వర్గం మంత్రి సీతక్కను కలిసి రిటైర్మెంట్ బెనిఫిట్ కింద టీచర్ల రూ.2లక్షలు, హెల్పర్లనకు లక్ష రూపాయలు ఇవ్వాలని కోరితే మంత్రి హామీ ఇచ్చినా హామీ మేరకు తక్షణమే జిఓవిడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు రిలీవింగ్ ఆర్డర్ ఇచ్చే వరకు విధుల్లో కొనసాగించి వారిని గౌరవంగా సన్మానించి బెనిఫిట్ డబ్బులు వెంటనే బ్యాంకులో జమచేయడానికి ప్రభు త్వం బడ్జెట్ విడుదల చేయాలని ఆమె కోరారు. లేకపోతే రాష్ట్రంలోని అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు పోరాటాలు, ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వాన్ని ఆమె హెచ్చరించారు.


ఫారం -VI
(చట్టం-30/2013 లోని సెక్షన్ 11(1) లోని సబ్ రూల్ - 1 రూల్ 19 ప్రకారం)
తెలంగాణ ప్రభుత్వం
కలెక్టర్/ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)
ప్రాథమిక నోటిఫికేషన్
File No.B/12/2022 తేది: 09.02.2024

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్గొండ గారి ఆదేశానుసారం పానగల్ గ్రామము నల్లగొండ మండలము నల్గొండ జిల్లాలో విస్తీర్ణం **ఎ. 5.00 గుంటల** భూమి ప్రజా ప్రయోజనార్థం నిమిత్తం అనగా ఉదయసముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఏ.ఎం.ఆర్.పి క్రింద హైకోర్ట్ ఉత్తర్వులు W.A.No. 1184/23 in W.P.No.15945/23 మేరకై అవసరము అయియున్నదని భావించబడినది.

G.O.Ms. No.54 Irrigation & CAD (LA R&R/A2) Department, dated.25.07.2017 ప్రకారం The Chapter-II and Chapter-III of RFCT LA RR Act, No.30/2013 ను మినహాయించనైనది మరియు భూసేకరణ కారణంగా ఎటువంటి కుటుంబాలు నిర్వాసితులయ్యే పరిస్థితి లేదు.

కావున ఈ ప్రాజెక్టుకు క్రింద పానగల్ గ్రామము నల్లగొండ మండలము నల్లగొండ జిల్లాలో నిర్దేశించబడిన కొలతల ప్రకారం వచ్చిన విస్తీర్ణం **ఎ. 5.00 గుంటల** భూమి భూసేకరణ నిమిత్తం ఈ క్రింద చూపిన విధముగా కలదు.

గ్రామము : పానగల్ మండలము : నల్లగొండ

| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | పట్టాదారు పేరు / తండ్రి పేరు | సరిహద్దులు | | | | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉ | ద | తూ | ప | |
| 1 | 194 | లావుని పట్టా | మెట్ట | 5.00 | మారోజి లింగయ్య తండ్రి కనకయ్య | 314 | 195 | 236 | 181 | లేవు |
| | | | మొత్తం: ఎ. 5.00 గుం. | | | | | | | |

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం, 2013 (నెం.30/2013) లోని నియమంలోని సెక్షన్ (11)1 ప్రకారం సంబంధించిన వారికి ఇవ్వనైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, నల్లగొండ మరియు భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే.) ఏ.యం.ఆర్.పి, యూనిట్-1, నల్గొండ గారి కార్యాలయంలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, నల్గొండ గారు ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే.), ఏ.యం.ఆర్.పి, యూనిట్-1, నల్గొండ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ (12) నిర్దేశం ప్రకారం పైన చూపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు తవ్వకం పనులు మట్టిలో చేపట్టడానికి మరియు సరైన విధముగా పని గావించుటకు అవసరమైనవన్నీ అనుమతించనైనది.

సెక్షన్ 11 (4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, నల్గొండ గారి అనుమతి లేకుండా ప్రకటన జారీచేసిన తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరింపబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం మరియు ఎలాంటి క్లెయిమ్ చేయరాదు.

భూసేకరణ విషయంలో సంబంధిత వ్యక్తులు ఏదైన అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం జిల్లా కలెక్టర్, నల్లగొండ / స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), ఏ.యం.ఆర్.పి., యూనిట్-1, నల్లగొండ గార్లకు ప్రకటన జారీచేసిన (60) దినముల లోపల తెలపవలసి ఉన్నది.

సం/- ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే.), ఏ.ఎం.ఆర్.పి, విభాగం-1, నల్లగొండ
సం/- అదనపు కలెక్టరు నల్లగొండ
సం/- జిల్లా కలెక్టర్ నల్లగొండ
DIPR RO NO. 101/LA/PP/Advt/Pub/2023-24



తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు & భవనముల శాఖ
(ఇ-ప్రొక్యూర్‌మెంట్)
NIT No. 03/SE/R&B/BKGM/2024-25, తేది: 03.07.2024
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 2 (రెండు) భవన పనులకు టెండర్లను ఆహ్వానించడమైనది. మరిన్ని వివరాలు తేది: 22.07.2024న మ.3.30గం.ల లోపు www.tender.telangana.gov.in నుండి పొందవచ్చు.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B) సర్కిల్ : భద్రాద్రి కొత్తగూడెం
DIPR R.O. No. : 254-DP/CL/ADVT/1/2024-25 Date: 06-07-2024



తెలంగాణ ప్రభుత్వం
జిల్లా పంచాయత్‌రాజ్ ఇంజనీర్, పిఐయు డివిజన్, సంగారెడ్డి.
టెండర్ నోటీసు నెం.: 01/T1/DPRESRD/2024-25-(01 to 02) టెండర్ నోటీసు తేది: 05.07.2024
మొత్తం (4) పనులలో: ఎఫ్‌ఆర్ మంజూరు కింద సంగారెడ్డి మండలంలో వర్షా కాలంలో దెబ్బతిన్న కల్వర్టుల అత్యవసర పనులు ఇతర పథకముల నుండి దిగువ సంతకందారుచే టెండర్లు కోరబడుచున్నవి. మొత్తం అంచనా వ్యయం: రూ. 40.00 లక్షలు. పాల్గొనేందుకు అప్లికేషన్ ముగింపు తేది: 11.07.2024 నాడు మరియు టెండరుషెడ్యూళ్లను 12.07.2024 నుండి పొంది, తేది: 15.07.2024 నాడు టెండర్లో పాల్గొనవచ్చును. ఇతర వివరాలను డిపిఆర్ ఈ పిఐయు, సంగారెడ్డి గారి ద్వారా పొందవచ్చును. ఇమెయిల్ ఐడి: ee.pr.srd@gmail.com, ఆఫీస్ ల్యాండ్ లైన్ నెం.08455-272890.
సం/-జిల్లా పంచాయతీ రాజ్, PIU విభాగం, సంగారెడ్డి.
DIPR R.O. No. : 248-DP/CL/ADVT/1/2024-25 Date: 06-07-2024

# పాప్‌కార్న్

## చనిపోయే ముందు భావోద్వేగాలు!



మరణం అంటే గుండె కొట్టుకోవడం ఆగిపోవడమని అనుకుంటాం. చాలా దేశాల్లో మెదడు పని చేయడం నిలిచిపోవడాన్ని మరణం అంటారు. గుండె కొట్టుకోవడం నిలిచిపోతే, రక్త సరఫరా కూడా ఆగిపోతుంది కాబట్టి మెదడు పనిచేయదనే వాదన ఉంది. ఏదిఏమైనా, మనిషి చనిపోయే ముందు మెదడులో జరిగే మార్పులు ఏమిటనే ప్రశ్న చాలాకాలంగా శాస్త్రవేత్తలను తొలిచివేస్తున్నది. చివరి క్షణాల్లో మనిషి ఆలోచనలు ఎలా ఉంటాయనే అంశంపై న్యూరో సైంటిస్టులు జరుపుతున్న పరిశోధనలు దాదాపు ఒక కొలిక్కి వచ్చాయని అనుకోవచ్చు. ప్రస్తుతం ఎలుకలపై చేస్తున్న ప్రయోగాలు త్వరలోనే ఒక సమగ్ర రూపాన్ని సంతరించుకుంటాయని అమెరికాకు చెందిన న్యూరో సైంటిస్టు జిమో బోర్జిగిన్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నది. తమ ప్రయోగాలలో రెండు ఎలుకలు చనిపోయే ముందు, వాటి మెదడులో జరిగే మరణ ప్రక్రియను ఆమె అధ్యయనం చేసింది. భావోద్వేగాలను నియంత్రించే సెరో టోనిన్ రసాయనం ఎక్కువగా ఉండడాన్ని గుర్తించింది. దీనితో, మరణ సమయంలో భావోద్వేగాలు పెరుగుతాయన్న ప్రాథమిక నిర్ధారణకు వచ్చింది. బీబీసీ ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ, ఎలుకల్లో అప్పుడు మానసిక భ్రాంతులు కలిగి ఉంటాయని పేర్కొంది. సెరోటోనిన్‌కు, భావోద్వేగాలకు ఉన్న సంబంధంతోనే ఈ నిర్ధారణకు వచ్చినట్టు వివరించింది. కాగా, ఈ ప్రాథమిక పరిశీలన అనంతరం ఆమె తన పరిశోధనలను ముమ్మరం చేసింది. గుండె ఆగిపోయిన తర్వాత చాలాసేపు నాడి అందకపోతేనే వైద్యపరంగా మరణించినట్టు నిర్ధారించాలని మిషిగన్ యూనివర్సిటీలో మాలిక్యులర్, ఇంటిగ్రేటివ్ ఫిజియాలజీ, న్యూరాలజీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న బోర్జిగిన్ స్పష్టం చేసింది. మొత్తం మీద ఆమె చేసిన పరిశోధనల్లో, వివిధ జంతువుల్లో గుండె కొట్టుకోవడం నిలిచిపోయిన తర్వాత కొద్దిసేపు వాటి మెదళ్లలోని న్యూరోట్రాన్స్‌మీటర్లలో భారీ మార్పులు కనిపించాయి. సెరోటోనిన్ 60 రెట్లు పెరిగింది. ప్రశాంతమైన అనుభూతిని కలిగించే డోపమైన్ అనే రసాయనం 40 నుంచి 60 రెట్లు పెరిగింది. జంతువు సజీవంగా ఉన్నప్పుడు ఈ స్థాయి మార్పులు ఉండవు. అందుకే, మనిషి చనిపోయే ముందు తీవ్రమైన భావోద్వేగాలకు గురవుతాడని, ఏదైనా అసాధారణ దృశ్యాన్ని చూసినట్టు దిగ్భ్రాంతికి గురవుతాడని, అదే సమయంలో మనసు ఆనందంగా, ప్రశాంతంగా ఉంటుందని ఆమె పరిశోధనల్లో ప్రాథమికంగా తేలింది. అయితే, లోతైన పరిశోధనలు జరిగితేగానీ, ఈ విషయాన్ని ధ్రువీకరించడానికి వీలుండదు.

## 'చెత్త' మనుషులు



ఎవరెస్టుపై పేరుకున్న చెత్తాచెదారం



మంచులో గడ్డకట్టిన మృత దేహం

పరిసరాలను చెత్తతో నింపడంలో మనిషికి మనిషే సాటి. చారిత్రక కట్టడాలైనా... హిమాలయ పర్వతాలైనా.. మహాసముద్రాలైనా.. చివరికి అంతరిక్షమైనా.. చెత్తతో నింపేయడం మనిషి చేస్తున్న అకృత్యాల్లో ఒకటి. ప్రకృతిని శక్తి వంచన లేకుండా ధ్వంసం చేస్తూ, వినోదం చూడడం మనిషికే చెల్లింది. ప్రపంచంలోనే ఎత్తయిన ఎవరెస్టును కూడా మనిషి విడిచి పెట్టలేదు. ఎవరెస్టును ఎక్కే మార్గంతోపాటు, శిఖరాగ్రంలోనూ చెత్తాచెదారం పేరుకుపోయింది. నేపాల్‌లోని ఖట్మండులో వ్యర్థాలను పునర్వినియోగానికి పనికివచ్చేవిగా మార్చడానికి ప్రాధాన్యమిచ్చే ఒక రీసైక్లింగ్ సంస్థ ఇటీవలే 'ఎవరెస్టు చెత్త'ను ఏరివేయడానికి ఒక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. ఎవరెస్టుపై వదిలేసిన వస్తువులే కాదు.. ఎక్కే తరుణంలో ఎవరూ వెలికితీయకపోవడంతో గడ్డకట్టిపోయిన మృత దేహాలు కూడా ఉన్నాయని గుర్తించింది. చెత్తాచెదారాన్ని తొలగించి, ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయడానికి కొన్ని సంవత్సరాలు పడుతుందని ఈ ప్రాజెక్టు అమలు బాధ్యతలను స్వీకరించిన షెర్పాల బృందం స్పష్టం చేస్తున్నది. ఎవరెస్టు పర్వతాన్ని మనిషి తొలిసారి జయించినపచ్చటి నుంచి, అంటే, సుమారు ఏడు దశాబ్దాలకాలంలో వేలాది మంది ఈ పర్వతాన్ని అధిరోహించారు. వారు విడిచిపెట్టిన టన్నుకొద్దీ చెత్తాచెదారం అక్కడ గుట్టగుట్టలుగా పేరుకుంది. అనేక మృత దేహాలను కూడా షెర్పాల బృందం గుర్తించింది. ఈ సంవత్సరం ప్రారంభంలో సుమారు 11,000 కిలోల చెత్తను తొలగించారు. నాలుగు మృతదేహాలను, ఒక అస్తిపంజరాన్ని కూడా బయటకు తీశారు. ఇది ప్రారంభం మాత్రమేనని, శుభ్రం చేయడానికి సంవత్సరాలు పట్టవచ్చని ఈ బృందం అంటున్నది. ఎవరెస్టునూ చెత్తకుండీలా మార్చిన ఘనత మనిషిదే!

## గెలాక్సీల వింత ప్రవర్తన..



విశ్వంలోని సుదూర ప్రాంతాల్లో ఉన్న గెలాక్సీల వింత ప్రవర్తనను శాస్త్రవేత్తలు గుర్తించారు. హబుల్ స్పేస్ టెలిస్కోప్ తీసిన చిత్రాలను పరిశీలిస్తే, ఇంత వరకూ కృష్ణ పదార్థం (బ్లాక్ మేటర్) గురించి ఏర్పరుచుకున్న అభిప్రాయాలు...రూపొందించుకున్న సిద్ధాంతాల్లో మార్పులు అనివార్యమని అంటున్నారు. విశ్వంలో కాంతి సరళ రేఖ మాదిరిగా కాకుండా, వంగి ఎలా ప్రసరిస్తుందనే ప్రశ్నకు సమాధానాన్ని వెతికే పనిలో శాస్త్రవేత్తలు నిమగ్నమవుతున్నారు. గెలాక్సీ క్లస్టర్ 370 చుట్టూ ఉన్న గీతలు గురుత్వాకర్షణ లెన్సింగ్ ప్రభావంతో వక్రీకరణ చెందిన కాంతితో ఏర్పడినవని ప్రాథమికంగా నిర్ధారించారు. ఇప్పటి వరకూ గెలాక్సీల ఉద్భవం.. చలనం.. కృష్ణ పదార్థాలు వద్ద వాటి ప్రవర్తన వంటి అంశాలపై శాస్త్రవేత్తలకు ఉన్న స్థిరమైన అభిప్రాయాలను క్లస్టర్ 370 మార్చేస్తున్నది. ఈ క్లస్టర్ చుట్టూ గురుత్వాకర్షణ ఉండడం కొత్త సిద్ధాంతాలకు శ్రీకారం చుడుతున్నది. ఇది గెలాక్సీల ప్రాథమిక స్వభావానికి పూర్తి భిన్నంగా కనిపిస్తున్న పరిణామం. గెలాక్సీ అంచున కనిపిస్తున్న నక్షత్రాలు, ఇతర పదార్థాలు తిరిగే విధానం కారణంగా కృష్ణ పదార్థం ఉనికిలో ఉందని ఖగోళ శాస్త్రవేత్తల అనుమానం. గెలాక్సీ కేంద్రానికి దూరంగా ఉన్న పదార్థాల భ్రమణ వేగం టెలిస్కోప్‌లో కనిపించే ప్రకాశవంతమైన నక్షత్రాల కంటే ఎక్కువగా ఉంటుంది. గురుత్వాకర్షణపై భౌతిక శాస్త్రవేత్తల ప్రస్తుత అవగాహన ప్రకారం, నక్షత్రాలను అదృశ్య పదార్థం తనవైపు ఆకర్షిస్తున్నది. నిజానికి గెలాక్సీలన్నీ వేలు, లక్షల నక్షత్రాలు, వాయువు, ధూళితో ఏర్పడతాయి. అదే విధంగా ప్రస్తుతం మనకు తెలిసిన సిద్ధాంతాల ప్రకారం అదృశ్య కృష్ణ పదార్థంలోని భారీ శూన్యం గెలాక్సీల చుట్టూ ఆవరించి ఉంటుంది. కాంతి గెలాక్సీని దాటి ప్రయాణిస్తున్నప్పుడు వక్రీకరణ పొందుతున్నదని తాజా పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. దీనిని గురుత్వాకర్షణ లెన్సింగ్‌గా పేర్కొంటున్నారు. ఈ లెన్సింగ్ గెలాక్సీల ద్రవ్యరాశికి తొలుత ప్రాక్సీని అందిస్తుంది.

గెలాక్సీ కేంద్రం నుంచి వివిధ దూరాల్లో ద్రవ్యరాశిని లెన్సింగ్ లెక్కిస్తుంది. అక్కడి నక్షత్రాలు కక్ష్యలో కదిలే వేగాన్ని అంచనా వేయడానికి ఉపయోగపడుతుంది. ఇప్పుడు లెన్సింగ్ ద్వారా గెలాక్సీల అసాధారణ పరివర్తనలను శాస్త్రవేత్తలు అధ్యయనం చేయనున్నారు.

## కొనసాగుతున్న సస్పెన్స్..



బోయింగ్ స్టార్‌లైనర్‌లో అంతరిక్ష యాత్రకు వెళ్లిన భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ తిరిగి ఎప్పుడు వస్తుందో తెలియడం లేదు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్/ ఐఎస్ఎస్)లో వారి పరిస్థితి ఏమిటనే విషయంపై సస్పెన్స్ కొనసాగుతునే ఉంది. సాంకేతిక లోపాల కారణంగా పలుమార్లు వాయిదా పడిన తర్వాత, జూన్ 5న స్టార్‌లైనర్ నింగిలోకి దూసుకెళ్లింది. సునీతతోపాటు, అంతరిక్షంలోకి వెళ్లిన బారీ విల్మోర్ జూన్ 14న తిరిగి రావాల్సి ఉండింది. కానీ, వ్యోమ నౌక సర్వీస్ మాడ్యూల్ నుంచి నాలుగు చోట్ల హీలియం లీకేజీ కనిపించడంతో, వారి తిరుగు ప్రయాణం వాయిదా పడింది.



ప్రస్తుతం ఐఎస్ఎస్‌లో ఉన్న వీరిద్దరినీ క్షేమంగా తీసుకురావడానికి నాసా శాస్త్రవేత్త లు కృషి చేస్తున్నారు. హీలియం లీకేజీలను సరిదిద్దిన తర్వాతే వారి ప్రయాణం సాధ్యమవుతుంది. ప్రస్తుతం వారిద్దరూ స్పేస్ సెంటర్‌లో క్షేమంగానే ఉన్నారని, మరో 45 రోజుల వరకూ అక్కడ ఉండేందుకు వీలుందని నాసా కమర్షియల్ క్రూ ప్రోగ్రామ్ మేనేజర్ స్టీవ్ రిచ్ ప్రకటించారు. అయితే, స్టార్‌లైనర్ వ్యోమనౌకను రూపొందించిన బోయింగ్ సంస్థపై ఎన్నో విమర్శలు ఉన్నాయి. ఆ సంస్థ తయారు చేసిన విమానాలు తరచు ప్రమాదాలకు గురికావడమే భద్రతాపరమైన అనుమానాలకు ప్రధాన కారణం. స్టార్‌లైనర్ బయలుదేరడానికి ముందే లీకేజీలను గుర్తించారు. షెడ్యూల్‌ను వాయిదా వేసి, లోపాలు సవరించారు. కానీ, వ్యోమగాములు ఐఎస్ఎస్‌కు చేరుకున్న తర్వాత తిరిగి అదే సమస్య తలెత్తడంతో, సునీత, విల్మోర్ రాక ఎప్పుడో తెలియడం లేదు. అంతా సవ్యంగా ఉందనే మాట తప్ప, నాసా నుంచి కూడా ఎలాంటి కీలక ప్రకటన వెలువడ లేదు. అయితే, తాజాగా 45 రోజుల వరకూ వారు ఐఎస్ఎస్‌లో ఉండేందుకు సరిపడా వసతులు ఉన్నాయని నాసా ప్రకటించడంతో, వారి రాక మరింత ఆలస్యమవుతుందని స్పష్టమవుతున్నది.

**బిఎస్ఎస్ మైత్రేయి**

# బెంగాల్ గవర్నర్ కజ్జాకోరుతనం

ప్రజాపక్షం
07-07-2024, ఆదివారం

ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు కేంద్ర హోంశాఖ ప్రత్యేక తరహా వ్యక్తులను ఏరికోరి గవర్నర్‌లుగా పంపుతున్నట్లు పదే పదే రుజువవుతున్నది. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం సాఫీగా పనిచేయకుండా చిక్కులు, చికాకులు కలుగజేయటంలో వారు సిద్ధహస్తులయి ఉంటారు. తమిళనాడులో డిఎంకె ప్రభుత్వంతో, కేరళలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వంతో, పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, ఢిల్లీ, పంజాబ్‌లలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వాలతో గవర్నర్‌లు పాటిస్తున్న ప్రతికూల వైఖరులు రాజ్యాంగ విరుద్ధంగా రెచ్చకెక్కినా, కొందరి విషయంలో సుప్రీంకోర్టు చురకలంటించినా వాటిని దులిపేసుకోవటానికి అలవాటుపడ్డారు సంబంధిత గవర్నర్‌లు. ప్రభుత్వానికి సలహాలివ్వటం, ఏ ముఖ్యమంత్రి అయినా అడ్డగోలుగా రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తే కేంద్ర హోంశాఖకు నివేదికలు పంపటం వారి విధి. రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులను ఆమోదించటమో, తిప్పిపంపటమో చేయకుండా — కాలపరిమితి లేకుండా నిరవధికంగా తొక్కిపెట్టటం వారి రాజ్యాంగబద్ధ విధి కాదు. రాజ్‌భవన్‌లు పోటీ ప్రభుత్వ కేంద్రాలు కానేకాదు. కాని కొందరు అలా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రభుత్వంతో ఘర్షణకు దిగుతున్నారు. అది బహుశా వారిని ఎంపిక చేసిన పెద్దలు అప్పగించిన బాధ్యత ఏమో — తెలియదు. ప్రస్తుతం ఉపరాష్ట్రపతిగా ఉన్న జగదీప్ థంకడ్‌ను ఆ ఉన్నతపదవికి బిజెపి ఎంపిక చేయకముందు పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా రాష్ట్రప్రభుత్వంతో పడిన ఘర్షణ తెలిసిందే. తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాల్జేసేందుకు ఆయన చేయని ప్రయత్నం లేదు. ఇప్పుడు గవర్నర్‌గా ఉన్న సి.వి.ఆనంద బోస్ ఆయనకేమీ తీసిపోకుండా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యర్థిగా వ్యవహరిస్తున్నారు. రాజ్‌భవన్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలొచ్చాక, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆయనపై చేసిన ఒక వ్యాఖ్యకు ఉగ్రుడై ఆమెపై పరువునష్టం దావా వేశారు. రాజ్‌భవన్‌కు వెళ్లటానికి స్త్రీలు భయపడుతున్నారని ఆమె పరుషమైన వ్యాఖ్య చేశారు. అందుకు ఆమెను ప్రేరేపించిన సందర్భం — ఇతర విషయాలలా ఉంచితే, ఉప ఎన్నికల్లో గెలిచిన ఇరువురు తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలచేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించకుండా సృష్టించిన వివాదం.

ఎమ్మెల్యేలుగా ఎన్నికైన నెలరోజులకు — సయంతికా బెనర్జీ, రియత్ సర్కార్‌లచేత స్పీకర్ బిమన్ బెనర్జీ శుక్రవారం అసెంబ్లీ సమావేశంలో పదవీ ప్రమాణం చేయించారు. ఇది రాజ్యాంగ అనౌచిత్యం అన్నారు గవర్నర్ ఆనందబోస్. ఆయన చేసిన పని రాజ్యాంగ సమ్మతమా? ప్రమాణ స్వీకారం చేసేందుకు ఆ ఎమ్మెల్యేలను రాజ్‌భవన్‌కు రమ్మన్నారు గవర్నర్. వారు అందుకు నిరాకరించారు. ప్రజాప్రాతినిధ్య వేదిక అయిన అసెంబ్లీలోనే తాము ప్రమాణం స్వీకరిస్తామని, ఇష్టమైతే గవర్నర్ అసెంబ్లీకి వచ్చి ఆ కర్తవ్యం నిర్వహించవచ్చు లేదా స్పీకర్‌కు ఆ అధికారం ఇవ్వవచ్చునని భీష్మించారు. అసెంబ్లీ మెట్లపై బైఠాయించి నిరసన కూడా తెలిపారు. స్పీకర్ శుక్రవారం అసెంబ్లీ ప్రత్యేక సమావేశం పిలుస్తూ, కొత్త ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం ఉంటుందని సూచన ప్రాయంగా వెల్లడించారు. గవర్నర్ తన పరువు పోతుందని భావించారో ఏమో — తెలివితక్కువతనంగా ప్రమాణ స్వీకారం చేయించే అధికారం డిప్యూటీ స్పీకర్‌కు ఇస్తూ ఉత్తర్వు పంపారు. స్పీకర్ ఉండగా తాను ప్రమాణ స్వీకారం చేయించటం సభాధ్యక్ష స్థానాన్ని అగౌరవపరచినట్టవుతుందని డిప్యూటీ స్పీకర్ ఆశీశ్ బెనర్జీ మర్యాదగా తప్పుకున్నారు. స్పీకర్ ఆ రాజ్యాంగ విధి నిర్వర్తించారు. బిజెపి శాసనసభ్యులు ఆ సమయంలో సభనుండి నిష్క్రమించి తమ విధేయత ఎక్కడ ఉందో వెల్లడించారు. ఇది చిన్న విషయం. గవర్నర్ ఉక్రోశంతో కాకుండా ఏ మాత్రం విజ్ఞతతో వ్యవహరించినా ఇది అసలు వివాదమే అయి ఉండేది కాదు.

# బుద్ధుడు అవతారమూర్తి కాదు.. చారిత్రక పురుషుడు!



డాక్టర్ దేవరాజు మహారాజు

బౌద్ధ సాహిత్యంలో పురాణాల ప్రసక్తిగానీ, హిందూ దేవీదేవతల పేర్లుగాని లేవు. కానీ రామాయణంలో బుద్ధ శబ్దం ఉంది. అంటే అది బుద్ధుడు తర్వాత కాలంలో వెలువడిన రచనగా మనం అర్థం చేసుకోవాలి. బుద్ధుడి కాలంనాటి భాష ప్రాకృత భాష. అదే అప్పటి ప్రజల భాష. ప్రాకృత అంటే ప్రకృతి. స్వభావ సిద్ధంగా ఏర్పడింది అని అర్థం. ప్రాకృతానికి మరోరూపం పాలి భాష. ఈ భాషను ధమ్మలిపిలో రాస్తారు. దేశంలో దొరికిన అతి ప్రాచీన శిలాఫలకాలు, స్థూపాలు, బౌద్ధ సంప్రదాయానికి చెందినవి. మరీ ముఖ్యంగా అశోకుడు కాలం నాటివే–ఎక్కువగా లభించాయి. ప్రాకృత భాష సంస్కరించబడి సంస్కృత భాష అయ్యింది. మొదట అది సంభాషణలకు మాత్రమే పరిమితమైన, లిపి లేని ఒక మాండలిక భాష. అది ఆర్యుల వ్యవహారిక భాష. భారతదేశం వచ్చాక, ఇక్కడి నాగరి లిపిలో దాన్ని రాసుకున్నారు. దానికి దేవ శబ్దం కలిపి ఆ లిపిని దేవనాగరి లిపి అని అన్నారు. అలాగే సంస్కృతాన్ని ఏకంగా ఉన్నతీకరించుకుని దేవ భాష అని అన్నారు.

అబద్ధాలు నిలవవు– అనడానికి ఒక మంచి ఉదాహరణ ఏమిటంటే, సంస్కృత భాషలో ఉన్న శిలాఫలకాలు దొరకలేదు. అలాంటప్పుడు సనాతనం అంటే ఏదవుతుంది? బౌద్ధ ధమ్మం–ధమ్మలిపి–ప్రాకృతి(పాలి)భాష సనాతనమవుతాయి. చారిత్రక ప్రమాణాల మీద కదా మనం ఏ నిర్ణయమైనా తీసుకునేది? సంస్కృతం, పురాణాలు, వైదికధర్మం వగైరాలన్నీ సనాతనం అని ప్రచారం చేసుకోవడమే తప్ప, అందుకు ఆధారాలు లేవు. అందువల్ల సనాతనమంటే బౌద్ధం ధమ్మం, బౌద్ధ సంస్కృతి అని చెప్పుకోవాల్సి ఉంటుంది. చివరికి బుద్ధుడు చెప్పిన 'వేదన' నుండే వైదిక మత ప్రబోధకులు వేదం–అనే పదం సృష్టించుకున్నారు. మనదేశంలో పురాతన సింధూ నాగరికత బయపడింది. హరప్పా–మొహంజోదారో శిథిలాలలో అవతారాల ఆనవాళ్ళు దొరికితే, వైదిక ధర్మమే సనాతనమైంది అని భావించే వాళ్ళం. కానీ, దొరకలేదు. దొరికే అవకాశమూ లేదు. కారణం అవన్నీ కల్పితాలు కాబట్టి! వాస్తవాలకే ఆధారాలు దొరుకుతాయి. కానీ, ఊహలకు, కల్పనలకూ దొరకవు కదా! అక్కడ అప్పటి నాగరికతకు, సభ్యతకూ ఆధారాలు దొరికాయి. శిలాఫలకాల మీద ఒక లిపి కూడా దొరికింది. అయితే ఆ లిపిని ఎవరూ చదవలేకపోయారు. కానీ, అది ద్రావిడ భాషా లిపులకు దగ్గరగా ఉన్నట్టు నిపుణులు తేల్చారు.

చైనా, జపాన్, ఇండోనేషియా, థాయ్‌లాడ్ వంటి ఆసియా దేశాలలో బౌద్ధం ఇంకా ఎందుకు ఉచ్ఛస్థితిలో ఉంది? భారతదేశంలో ఎందుకు సన్నగిల్లిందీ?–అంటే ఇక్కడ బౌద్ధాన్ని వక్రీకరించి రాసుకున్న వేదాలున్నాయి. బౌద్ధారామాల్ని కొలగొట్టి మార్చుకున్న దేవాలయాలున్నాయి. రామాయణంలో నాస్తికుల గూర్చి, చార్వాకుల గూర్చి, బుద్ధుడు గూర్చిన ప్రసక్తి ఉందంటేనే తెలుస్తోంది కదా? వారంతా పురాణ కాలానికి ముందు వారని! వారి ఆలోచనా విధానం పురాణకాలానికంటే ముందు కాలం నాటిదని!! ఒరిజనల్ ఒరిజనలే–కాపీపేస్ట్ కాపీపేస్టే! రుగ్వేదంలో స్థూపాల వర్ణన ఉందంటే, అది రాయబడక ముందే బౌద్ధ స్థూపాలు విరివిగా దేశంలో ఉన్నట్టే కదా! బౌద్ధులు విరివిగా ఉన్నదేశాలలో అష్టాంగ మార్గం–అహింస–మధ్య మార్గం–శాంతి– కొత్తదిశ వంటివి. అక్కడ ప్రజల జీవితాల్లో అంతర్భాగమైపోయాయి. ఇక్కడ మనదేశంలో ఎందుకు కాలేకపోయాయి అంటే ఇక్కడ అంతా కలుషితమై పోయింది కదా? బౌద్ధరామాలు, శిల్పాలు, స్థూపాలు విదేశీ దండయాత్రల వల్ల కొంతవరకు నాశనమైతే, ఇక్కడ బ్రాహ్మణార్యుల వైదిక ధర్మ ప్రబోధకుల నిర్వాకం వల్ల మిగతాది నాశనమైంది. పైగా మనువాద భావజాలా న్ని బలవంతంగా జనం మెదళ్లకు ఎక్కించి, అది తరతరాలుగా కొనసాగేటట్టు చేశారు. ఇంకా చేస్తూనే ఉన్నారు. బుద్ధుణ్ణి దశావతారాల లో కలుపుకున్నది ఆయన బోధనలు నిలుపుకోవడానికి కాదు. నలిపిపారేయ్యడానికి — నాశనం చెయ్యడానికి అనేది ముందు అర్థం చేసుకోవాలి!

ఇటు హిందూ పురాణాలు, అటు బౌద్ధ సాహిత్యం క్షుణ్ణంగా అధ్యయనం చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రకారం (జాతీ భేద్ క ఉచ్ఛేద్/ annihilations of casts వంటి పుస్తకాలు) అవతార వాదం అంతా అబద్ధం. విష్ణు దశావతారాలలో బుద్ధుడు తొమ్మిదో అవతారమని ప్రచారం చేయడంలో నిజం లేదు. ఎందుకంటే అవతార వాదమే తప్పుల తడక. ఉదాహరణకు హరివంశంలో విష్ణు ఆరు అవతారాలు ఎత్తాడని ఉంటే, నారాయణీయంలో పది అవతారాలు ఎత్తాడని ఉంది. వరాహ పురాణంలో పదకొండు అవతారాలు ఎత్తాడనీ, ఆ చివరిదైన అవతారం బుద్ధుడిదనీ రాసుకున్నారు. అలాగే వాయు పురాణంలో విష్ణు పన్నెండు అవతారాలు ఎత్తాడని రాసుకుంటే, భగవత్ పురాణంలో ఇరవై రెండు అవతారాలు ఎత్తాడనీ, అందులో ఇరవై ఒకటవ అవతారం బుద్ధుడిదనీ రాసుకున్నారు. మనం ఇక్కడ అర్థం చేసుకోవాల్సింది ఏమంటే వేదాల రచన, పురాణాల రచన సుదీర్ఘకాలం పాటు సాగింది. కాలనుగుణంగా ఎవరికితోచింది వాళ్ళు రాసుకున్నారు. అవతారాలకు నిర్దుష్టంగా ఒక సంఖ్య లేకపోవడం, అందులో బుద్ధుడి వరుస సంఖ్య మారుతూ ఉండడం అనుమానాలకు దారి తీస్తుంది కదా?



ఊహలకు, కల్పితాలకు ప్రామాణికత ఉండదు. కారణం, వాటికి ఏ రకమైన ఆధారాలు ఉండవు కాబట్టి!

''అవతారాలకు ఆధారాలేవీ?'' అని వైదిక ధర్మ ప్రబోధకులను, ప్రవచన కారులను అడిగి చూడండి. జవాబు చెప్పలేరు సరికదా క్షణంలో తోకముడిచి పారిపోతారు. చార్వాకులు, లోకాయతులు, బౌద్ధులు, జైను లు...వీళ్లందరూ భౌతికవాదులు. వీరు మనుషులకు నైతికత కావాలన్నారు. దృష్టి ఈ జగత్తు మీద పెట్టమన్నారు. సమస్యల్ని పరిష్కరించుకుంటూ, మానవ సమాజాన్ని ఉద్ధరించుకోవాలన్నారు. పీడ నుండి, దుఃఖం నుండి, వేదన నుండి బయటపడే మార్గాలు అన్వేషించుకోవాలన్నారు. దీనికి పూర్తి విరుద్ధంగా వైదిక ధర్మం ఏం చెప్పిందీ? బ్రహ్మ — సత్యం అనీ, జగత్తు మిధ్య అని అంది. పుణ్యం, పాపం, జన్మ, పునర్జన్మ, మోక్షం వంటి మూఢ నమ్మకాల్ని వ్యాప్తి చేసింది. ఎక్కడాలేని పరలోకాల గురించి ప్రచారం చేసింది. వెరసి, మనుషుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ తీసింది. హిందూ సన్యాసికి ఈ ప్రపంచంతో సంబంధం ఉండదు. కానీ, బౌద్ధ భిక్షువుకు ప్రపంచంతో తప్పక సంబంధం ఉంటుంది. వారు సామాన్య జనానికి సేవచేస్తారు. బౌద్ధ ధమ్మం బోధిస్తారు. వీరికి స్వంత ఆస్థి అంటూ ఉండదు.

ఇకపోతే, హిందువుల దశావతారాల్లో బుద్ధుణ్ణి చేర్చుకున్నారు కదా? బుద్ధుడు హిందూ మతంలో భాగమే అని అంటారు కదా? మరి బౌద్ధారామాల్ని పరిరక్షించుకోవాలని గానీ, పునరుద్ధరించుకోవాలని గానీ వైదిక సంస్థలకు, నేటి ప్రభుత్వాలకూ ఎందుకు ఉండదం లేదూ? విశాఖ పరిసర ప్రాంతాల్లో ఉన్న తొట్లకొండ, పావురాల కొండ, బొజ్జన్నకొండ, లింగాలకొండ లాంటివన్నీ ఎందుకు నిరాదరణకు గురవుతున్నాయీ? విషయాలు తెలుసుకుని, లోతుగా అధ్యయనం చేయవల్సిన విషయం. ఉదాహరణకు ఇక్కడ ఒక ప్రాంతం గురించి ప్రస్తావించాను కానీ, దేశవ్యాప్తంగా శిథిలమైపోయిన బుద్ధ విగ్రహాలు, స్థూపాలు, ఆరామాలు ఎన్నెన్నో ఉన్నాయి కదా? మరి వాటిని ఎందుకు పట్టించుకోవడం లేదూ? పునరుద్ధరించుకోవడం లేదంటే, అవి తమ వైదిక ధర్మానికి ఏమాత్రం సంబంధం లేనివి అని వారికి కచ్చితంగా తెలుసునన్న మాట! వైదిక ధర్మాన్ని నెత్తిన పెట్టుకునే ప్రభుత్వ పెద్దలవి నాటకాలు కావా? చారిత్రక అవగాహన తప్పనిసరికదా? ''సనాతన'' బౌద్ధ ధమాన్ని రక్షించుకుందామన్న చిత్తశుద్ధి అవసరం కదా? మనువాదుల ప్రభావంలో పడి తమను తాము గుర్తించుకోవడం మరచిపోయిన జనం, ఎప్పుడు వివేకవంతులవుతారో మరి? ఆరామాలని అరాచక కేంద్రాలని ప్రచారం చేశారు. మహాస్థూపాలను అన్యాయంగా 'లంజెదిబ్బ'లన్నారు. స్థూపాలు దిబ్బలైనాయి. విహారాలు గబ్బిలాలకు నిలయాలైనాయి. బుద్ధుడు విష్ణుమూర్తి అవతారమని ఒక మహా అబద్ధం ప్రచారం చేసిన వారే ఆ దుర్మార్గాలన్నీ చేశారు. ఇవన్నీ ప్రత్యక్షంగా కళ్ళకు కనిపిస్తున్న విషయాలు. కొన్ని స్థూపాలు నరసింహక్షేత్రాలయ్యాయి. తిరణాల స్థానంలో మంత్రతంత్రాలు ప్రతిష్టించారు. అష్టాంగ మార్గాన్ని అష్టోత్తరాలుగా మార్చారు. పంచశీలను పాతిపెట్టారు. నిబ్బాణకు బదులు వ్రతాల్ని ప్రవేశపెట్టి, గృహిణుల్ని మానసిక బానిసలుగా మార్చారు. పదిహేను వందల ఏళ్ళ పాటు శాంతియుత సుఖమయ, ఆనందకర జీవితాన్ని అందించిన బౌద్ధ జీవన శైలిని ఏరకంగా నాశనం చేశారో రఘుపతి రావు(2010) ఒక పుస్తకంలో విశదపరిచారు.

అశోకుడి కంటే ముందే 'సనాతన' సంస్కృతిలో (అంటే వారి వైదిక సంసృతిలో)అనేక స్థూపాలున్నాయని కొందరు తప్పుడు వ్యాఖ్యానాలు చేస్తున్నారు. సింహస్థంభ, ధ్వజస్థంభ , సూర్యస్థంభ, విజయ స్థంభ వంటి వాటి గురించి చెపుతూ – ఇవి, భూమి అనంత విశ్వాన్నుంచి విడివడడాన్ని (separation of earth with infinite cosmos) సూచిస్తాయని చెపుతారు. అయితే ఇందులో సింహస్థంభం, సూర్యస్థంభం బౌద్ధుల శిల్పాలకు పోలిక లున్నాయి. అబద్ధాలు ప్రచారం చేసే ఆ మందమతులు ఆ విషయం గ్రహించలేదు. ఇకపోతే అశోక స్థంబాల్ని స్ఫూర్తి (మోడల్)గా తీసుకుని తర్వాతకాలంలో కొందరు ప్రాంతీయ పరిపాలకులు కొంత భిన్నంగా స్థూపాలను నిర్మించి ఉంటారు. కాదనలేం. కార్బన్ డేటింగ్ చేయించి అవి ఏకాలంవో నిర్ధారణ చేయిస్తే గానీ అసలు విషయం బయట పడదు. ఏమైనా ఆశోకుడికి ముందు కాలంలో దేశంలో స్థూపాలున్న విషయం ఏ చరిత్ర కారుడూ నమోదు చేయలేదు. ఆ నాటి చరిత్రకారుల్ని నమ్ముదామా? లేక ఈనాటి ఈ మిడిమిడి జ్ఞానపు వైదిక హిందూ పండితుల్ని నమ్ముదామా? హేతుబద్ధంగా ఆలోచించేవారు నిజమైన ప్రమాణాల్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు.

ఆనాటి వైదిక మత గురువు శంకరాచార్యకు పెద్ద గొంతు, వాదనా పటిమ ఉండి ఉంటుంది. ఉంటే మాత్రం, సున్నిత మనస్కులైన బౌద్ధభిక్షువుల్ని హేళన చేసి, అవమానించి, న్యూనతాభావంతో వారు ఆత్మహత్య చేసుకునే దాకా వదిలిపెట్టే వాడు కాదు. ఉగ్రవాదం అనే పదం ఆ రోజుల్లో లేదు కానీ, అతను ఓరకమైన ఉగ్రవాదే! ఎంత చిన్నదైనా స్వంత సృజనాత్మక శక్తి గొప్పది. అరువు తెచ్చుకున్నది అరువు తెచ్చుకున్నదే అవుతుంది. గ్రీకుల కట్టడాలు కాపీ చేసి మందిరాలు నిర్మించుకున్నట్టు ఈజిప్టు, గ్రీకు దేవతల్ని కాపీ చేసి హిందూ దేవతల్ని ఏర్పరుచుకున్నట్టు పూర్తి ఆధారాలు దొరికాయి. లండన్‌లోని పెట్రీ మ్యూజియం ఆఫ్ ఈజిప్షియన్ ఆర్కియాలజీలో అన్ని ఆధారాలు ఉన్నాయి. కొన్ని ఆధారాలు అంతర్జాలంలో కూడా దొరుకుతాయి. ఇకపోతే — లాభసాటి వ్యాపారాలు నడుస్తాయంటే ఈ మనువాదులు, రేపొద్దున అంబేద్కర్‌ను కూడా దేవుడిగా చేసేయ్యగల సమర్థులు ! మనువాదుల మాయాజాలం మహావిచిత్రం. సాధారణ శకానికి ముందు బుద్ధుడు ఈ నేలమీద పుట్టిపెరిగి, దేశం నాలుగు చెరగులా తిరిగిన వాడు. కల్పితం కాదు. మరి కల్పించుకున్న దేవుళ్ళలో బుద్ధుణ్ణి చేర్చడమేమిటీ? వాస్తవాలకూ భ్రమలకు తేడా తెలుసుకోండి! అందువల్ల.. విష్ణు అవతారాలలో బుద్ధుడు కూడా ఒకడు అని చెప్పడం వందశాతం అబద్ధం!!

**(కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు విజేత, జీవశాస్త్రవేత్త)**

# కష్టాల కడలిలో 'కారు' పార్టీ

## రాజధాని సందడి

– బొమ్మగాని కిరణ్‌కుమార్

తెలంగాణ ఉద్యమ పార్టీగా ఆవిర్భవించి రూపాంతరం చెందిన బిఆర్ఎస్ పార్టీకి ఒక్కసారిగా కష్టాలు చుట్టుముడుతున్నాయి. గత వారంలో ఆ పార్టీ నుండి వరుసగా ఎంఎల్‌ఏల చేరిక పర్వం కొనసాగుతుండగా, గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత ఒకేసారి ఆరుగురు శాసమండలి సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఊహించని షాక్ . పిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్‌కు తిరిగి వస్తూనే తెల్లవారుజామున ఆరుగురు ఎంఎల్‌సిలకు కాంగ్రెస్ కండువా కప్పారు. వారు భాను ప్రసాద్‌రావు, ఎం.ఎస్.ప్రభాకర్, బసవరావు సారయ్య, బొగ్గారపు దయానంద్, దండె విఠల్, యెగ్గె మల్లేశం. ఇందులో బసవరాజు సారయ్య, భాను ప్రసాద్, ఎం.ఎస్.ప్రభాకర్ కాంగ్రెస్ పాత కాపులే. వారికి ఒక విధంగా ఘర్ వాపసీ. బసవరాజు రాజకీయ ప్రస్థానం గత కొద్ది సంవత్సరాలు మినహా అత్యధిక భాగం కాంగ్రెస్‌లోనే సాగింది. కాంగ్రెస్ నుండి ఎంఎల్‌ఏగా గెలిచి, మంత్రి కూడా అయ్యారు. భాను ప్రసాద్ రావు గతంలో ఎఐసిసి కార్యదర్శిగా పలు రాష్ట్రాలలో జాతీయ పార్టీ అప్పగించిన బాధ్యతలను నిర్వర్తించారు. ఎం.ఎస్.ప్రభాకర్‌ది కాంగ్రెస్ కుటుంబం. అయితే, వీరంతా నాడు కాంగ్రెస్ బలహీనపడడంతో పాటు, పలు కారణాలతో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరారు. తిరిగి ఇప్పుడు కాంగ్రెస్ బాట పడుతున్నారు. శాసన మండలిలోని 40 స్థానాలలో 2 ఖాళీలుగా పోగా, మిగిలిన 38లో కాంగ్రెస్ వాస్తవ బలం 4. మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్, తీన్మార్ మల్లన్న. అంతకుముందే ఇద్దరు కాంగ్రెస్‌లో చేరారు. వారు దామోదర్ రెడ్డి, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి. వీరందరిని కలుపుకొని , తాజా చేరికలతో అనధికారికంగా కాంగ్రెస్ బలం పెద్దల సభలో 12కు చేరినట్లయింది. అదే సమయంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు కూడా కాంగ్రెస్‌లో చేరారు. త్వరలో మరికొందరు అదే బాటలో ఉండనున్నట్లుగా వస్తున్న వార్తలతో కాంగ్రెస్ బలం మండలిలో సగం మార్కు దాటనుంది. ఇదంతా కూడా బడ్జెట్ సమావేశాల లోపు పూర్తి చేసి, బిల్లులు సాఫీగా ఆమోదం పొందేందుకు చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా శనివారం మరో బిఆర్ఎస్ ఎంఎల్‌ఏ బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరగా, జిహెచ్ఎంసి సర్వసభ్య సమావేశానికి ఇద్దరు బిఆర్ఎస్ ఎంఎల్ఏలు సబితా ఇంద్రారెడ్డి, గూడ మహిపాల్‌రెడ్డి గైర్హాజర్ అవ్వడం ఆసక్తికరంగా మారింది. బిఆర్ఎస్ మాత్రం ఫిరాయింపులపై ఎంత గట్టిగా ఆక్షేపణలు వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రజల్లో ఆసక్తి కనపడడం లేదు. కాంగ్రెస్ పార్టీ తన మ్యానిఫెస్టోల ఫిరాయింపుకు పాల్పడిన వారి చట్టసభల సభ్యత్వం వెంటనే తొలగించే చట్ట సవరణ చేస్తామన్న హామీని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాహుల్‌గాంధీకి ట్వీట్ చేశారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చీరాగానే కూలిపోతుందంటూ బిఆర్ఎస్, బిజెపిలు శాపనార్థాలు పెట్టడంతో అధికార పార్టీ వలసలను సమర్థించుకునేందుకు ఒక అవకాశంగా మారింది. మరోవైపు పరిస్థితులు ఎలా మారుతాయోననే ఆందోళన సైతం ఆ పార్టీలో నెలకొంది. దీంతో వలసలకు ఉపక్రమించాల్సి వచ్చిందని కాంగ్రెస్ నేతలు సమర్థించుకుంటున్నారు. వలసలకు తోడు ఎంఎల్‌సి కవితకు బెయిల్ రాకపోవడం కూడా బిఆర్ఎస్‌కు ఆందోళన కలిగిస్తోంది. అరెస్టయి దగ్గర దగ్గరగా నాలుగు నెలలు కావొస్తున్నప్పటికీ బెయిల్ లభించక పోవడం స్థయిర్యాన్ని దెబ్బతీస్తుంది. స్వయంగా ఆమె సోదరుడు కెటిఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులు ఢిల్లీకి వెళ్ళారు. కవితను కలిసి ధైర్యం చెప్పారు. త్వరలో సుప్రీం కోర్టులో బెయిల్ కోసం ప్రయత్నాలు చేయనున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు ఫామ్ హౌజ్‌లో బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ పార్టీ ఎంఎల్‌ఏలు , క్యాడర్‌ను కలుస్తున్నప్పటికీ పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. రెండు రోజుల క్రితం జిహెచ్ఎంసి నేతలతో పెట్టిన సమావేశానికి ఏడుగురు ఎంఎల్‌ఏలు గైర్హాజరవడం ఆ పార్టీని ఆందోళనకు గురి చేస్తుంది. మూడు నెలల్లో మార్పులు వస్తాయని, వచ్చే ఎన్నికల్లో గెలిచేది మన ప్రభుత్వమేనని, నియోజకవర్గాల పునర్విభజనతో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని, మహిళలకు అవకాశాలు వస్తాయని ఎన్నిరకాలుగా చెబుతున్నప్పటికీ బిఆర్ఎస్ వాళ్ళు గట్టిగా పార్టీలో కొనసాగుతారనే భరోసా కరువైంది. ఆ సమావేశాలకు హాజరైన ఎంఎల్‌ఏ ఒకరు కొద్ది రోజులకే కాంగ్రెస్‌లో చేరారు. గతంలో కూడా టిడిఎల్‌పి సమావేశానికి హాజరైన ఒక ఎంఎల్‌ఏ సమావేశ మందిరం నుండి నేరుగా బిఆర్ఎస్ ఆఫీసుకు వెళ్ళి గులాబీ కండువా కప్పుకున్న జ్ఞాపకాన్ని గుర్తుతెస్తోంది. ఒక వైపు ఎంఎల్‌ఏల బాటలో ఎంఎల్‌సిలు పార్టీ మారుతుండడంతో, కెసిఆర్ ఫామ్ హౌజ్‌లో సమావేశాలు పెడుతున్నా పెద్దగా ప్రయోజనం లేకపోవడం, కవితకు సుదీర్ఘకాలం బెయిల్ రాకపోవడం వంటి పరిణామాలు బిఆర్ఎస్‌ను ఆందోళనకు గురి చేస్తుంది. బిఆర్ఎస్ నాయకత్వం కష్టాలను ఎదురొడ్డి నిలుస్తుందా? లేక మరోదారి చూస్తుందా? అనేది చర్చనీయాంశంగా మారింది. సమస్యంతా అధికారంలో ఉన్నప్పుడు ఇతర పార్టీలు ఉండకూడదనే ఆలోచనతోనే వస్తుంది. ప్రజాస్వామ్యం భిన్నాభిప్రాయాలు, భిన్న వాదనలు, భిన్న సిద్ధాంతాల సమాహారం. అవి పరిఢవిల్లితేనే సాఫీగా అంతా సాగుతుంది. అలా కాకుండా ఇతర భావాలకు, వ్యక్తులకు, శక్తులకు చోటు లేదనే ధోరణి ప్రపంచవ్యాప్తంగా అధికారంలో ఉన్న పార్టీలలో కనిస్తున్నది. ఆ ఆలోచనా విధానం మారితేనే ప్రజాస్వామ్య మనుగడకు, సమాజంలో శాంతి, సామరస్యతకు దోహదపడుతుంది. లేదంటే నిట్టనిలువునా చీలుతుంది. ఇప్పటికైనా రాజకీయ వ్యవస్థ తనకీ తాను సవరించుకునే దిశగా అడుగులు వేయాలి. లేదంటే అధికారం దిగిపోయిన తరువాత చిక్కులు తప్పవు.

# మోస్ట్ వాంటెడ్ పార్థి గ్యాంగ్ అరెస్టు



* రాష్ట్రంలో పార్థి గ్యాంగ్‌పై 32 కేసులు నమోదు
* మహారాష్ట్రకు చెందిన గ్యాంగ్‌గా గుర్తింపు.. ఇద్దరు అరెస్టు.. పరారీలో మరో ఇద్దరు
* అరెస్టు సమయంలో కత్తులతో దాడులు.. గాల్లో పోలీసుల కాల్పులు
* జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్

**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై గతకొంత కాలంగా తరుచుగా దొంగతనాలకు పాల్పడుతున్న మోస్ట్‌వాంటెడ్ పార్థిదొంగల గ్యాంగ్‌ను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. శనివారం నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ మహారాష్ట్రకు చెందిన అప్ప పాండ్రంగా,శుభం అశోక్ దిల్వార్, కాశ్మీర్ శశిపాల్ భోంస్లే ఖశ్మీర్ , అధేష్ అనిల్ ఖలే అనే నలుగురు వ్యక్తులు పార్థి దొంగల ముఠాగా ఏర్పడి తెలంగాణ లో పలు ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడుతూ హత్యలు చేస్తున్నారన్నారు. వారిలో ఇద్దరి ని అరెస్టు చేసి విచారించగా రాష్ట్రంలో 32 నేరాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. వారి నుండి రూ.17 వేల రూపాయలు నగదు, రెండు కత్తెర లు, రెండు వెండి కాళ్ళ పట్టీలు, ఒక చేతి రుమాలు, టార్చ్ లైట్ ను స్వాధీనము చేసుకోవడం జరిగిందని తెలిపారు.

## నేరాలు.. వాటి వివరాలు..

నల్లగొండ జిల్లాలోని చిట్యాల, నార్కెట్‌పల్లి, కట్టంగూర్ మండలాలు, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్‌తో పాటు సంగారెడ్డి జిల్లాలో జాతీయ రహదారిపై వాహనములు ఆపి లేబే పై పడుకున్న వారిని రాళ్ళతో కొట్టి, భయ భ్రాంతులకు గురి చేసి వారి వద్ద నుండి బంగారం, డబ్బులు దొంగలించుకొనుచు, ఇంటిఆరుబయట ఇంటిలో పండుకున్న వారి మెడ లలో నుండి బంగారం వస్తువులు దొంగిలిస్తూ నేరాలకు పాల్పడుతున్నారని తెలియజేశారు. ఈ గ్యాంగ్ దొంగతనాలకు పాల్పడుతున్న సమయంలో ఎవరైనా ప్రతిఘటించిన వారిని విచక్ష ణ రహితంగా కొట్టి చంపుతారని అదే క్రమంలో మే 18 తేదీన కట్టంగూర్ పోలీసు స్టేషన్ పరిధిలో టాటా మినీ గూడ్స్ వాహనం లో పండుకొన్న ఆంధ్రప్రదేశ్ కృష్ణా జిల్లాకు చెందిన కొల్లూరి రాజవర్ధన్ అనే వ్యక్తి ని కాలు చేతులు కట్టేసి కొట్టి స్క్రూ డ్రైవర్ తో చేతి కి పొడిచి విచక్షణ రహితంగా కొట్టి చంపి అతని వద్ద నుండి రూ.14,500 దొంగలించుకొని పారిపోయారన్నారు. దీనిపై కేసు నమోదు చేసుకొని పోలీసు ప్రత్యేక బృందాన్ని రెండు టీంలు ఏర్పాటు చేసి నిఘా పెంచడంతో ఈ నెల 5వ తేదీ శుక్రవారం పార్థి గ్యాంగ్ కదిలికలని పసికట్టిన నల్లగొండ జిల్లా పోలీస్ సిబ్బంధి తో కలిసి సంయుక్తంగా వారిని వెంబడించే సమయంలో, పోలీస్ వారిని చూసిన పార్థి గ్యాంగ్‌కు చెందిన ఇద్దరు దొం గలు ఒక టాటా ఏసి వాహనం ఎక్కి వెళ్ళుచుండగా వారిని వెంబడించి హయత్ నగర్ ఔటర్‌రింగ్ రోడ్డు సమీపంలో గల సంపూర్ణ హోటల్ ఎదురుగా గల ఔటర్ రింగ్ రోడ్డు సర్విస్ రోడ్డు వద్ద పోలీసులను పారిపోయేందుకు ప్రయత్నించగా వారిని అరెస్ట్ చేయటకు ప్రయత్నించగా ఇద్దరు వ్యక్తులు వారి వద్దగల స్క్రూ డ్రైవర్, కత్తెరలతో పోలీస్ వారిపై దాడి చేసి పోలీస్‌లను చంపుటకు ప్రయత్నించగా లొంగిపొమ్మని చెప్పిన వినకుండా పోలీస్ వారిపై దాడిచేసే క్రమంలో పోలీస్‌లు రక్షణ కోసం వారి వద్దగల పిస్టల్ తో రెండుసార్లు గాలిలో కాల్పులు జరిపి, వారిద్దరినీ చాకచక్యంగా పట్టుకున్నట్లు తెలిపారు.ఈ దాడిలో విక్రమ్ శంకర్ కానిస్టేబుల్ కుడి మణికట్టు పైభాగంలో గాయం అయి, ఉంగరపు వేలు విరిగిందని తెలిపారు. అరెస్టైన ఇద్దరిని విచారించగా నలుగురు పార్థి గ్యాంగ్ ముఠాకలిసి నల్లగొండ,హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ఏరియాలలో మొత్తం 32 కేసులలో నేరం చేసినట్లు అంగీకరించినట్లు తెలిపారు.ప్రస్తుతం కట్టంగూర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన టాటా ఏసి ఆటో డ్రైవర్‌ను చంపిన కేసులో రిమాండ్‌కు పంపి మళ్లి మిగతా కేసుల విచారణ నిమిత్తం కస్టడిలోకి తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కేసు ను చేధించిన నల్లగొండ డిఎస్‌పి శివరాం రెడ్డి, నార్కెట్ పల్లి సిఐ కె నాగరాజు, చిట్యాల ఎస్ఐడి సైదా బాబు, సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన్ గిరి, కానిస్టేబుళ్లు విక్రమ్, సాయి రామ్, కలీమ్, సాయికుమార్, మోహసీన్ పాషాలను ఎస్‌పి అభినందించారు.

## ఆ బాధ్యత కార్మికులదే

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దే బాధ్యత పారిశుధ్య కార్మికులదేనని ఎంఎల్‌ఎ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం తెల్లవారుజామున వివిధ వార్డుల్లో పారిశుధ్య పనులను ఆయన పర్యవేక్షించి అనంతరం కార్మికులతో మాట్లాడారు. పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దాలంటే కార్మికులు ప్రధాన పాత్ర పోషించాలని, బస్టాండ్, రైతు మార్కెట్, మున్సి పల్ కాంప్లెక్స్, రాజీవ్‌చౌరస్తా, డాక్టర్స్ కాలనీల్లో నిత్యం ప్రజలతో రద్దీగా ఉంటుందని, ఈ ప్రదేశాల్లో చెత్త, వ్యర్థాలు నిల్వ ఉంచకూడదని, వర్షాకాలంలో చెత్త, వ్యర్థాలు నిల్వ ఉండకూడదన్నారు. కార్మికులందరికి తోడుగా ఉంటానని, ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. పారిశుధ్యంలో మిర్యాలగూడను ఇతర పట్టణాలు ఆదర్శంగా తీసుకునే విధంగా విధులు నిర్వహించాలన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు అల్ఫోర్స్ విద్యార్థుల ఎంపిక



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కరీంనగర్‌లోని కొత్తపల్లిలో గల అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారు. ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిధిగా అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. నేటి సమాజంలో విద్యార్థులు ఫుట్‌బాల్ పట్ల ఆసక్తి ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. ప్రాథమికంగా పాఠశాల స్థాయిలో పరిశీలన చేసి వివిధ పోటీలకు ఎంపిక చేస్తున్నామన్నారు.5న జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి పో టీల లో పాఠశాలకు చెందిన బి.సహస్రరెడ్డి (9వ), డి.సుస్మితా రెడ్డి (6వ) అత్యుత్తమ ప్రదర్శనతో జిల్లా స్థాయి పోటీలకు ఎంపికవడమే కాకుండా 12, 13, 14 తేదీన మహబూబ్ నగర్‌లో నిర్వహించబడే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించడం గొప్ప విషయమన్నారు. విజేతలకు పుష్పగుచ్ఛాలను అందజేసి రాష్ట్రస్థాయిలోనూ విశేషంగా రాణించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వాలని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## మూడు రోజులు పారిశుధ్య కార్యక్రమాలు

**ప్రజాపక్షం/నల్లగొండ :** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో రానున్న 3 రోజులపాటు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. శనివారం ఆయన జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులతో గ్రామాలలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ పై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణ తోపా టు, ఇతర ప్రభుత్వ సంస్థలు, రహదారులకు ఇరువైపులా పిచ్చి మొక్కలు లేకుండా తొలగించాలని, చెత్తా,చెదారాన్ని తీసివేయాలని ఆదేశించారు. మురికి కాలువలు నిండిపోకుండా చెత్తా, చెదారం అడ్డు రాకుండా తొలగించాలని, ప్రతి ప్రభుత్వ సంస్థ ఆవరణలో శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. బుధవారం వరకు అన్ని గ్రామాలలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించి శుభ్రంగా ఉంచాలని, గురువారం ప్రజావాణి తర్వాత వీటిని తనిఖీ చేస్తామని, సోమవారం మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణిలో సోమవారం సైతం గ్రామపంచాయతీ కార్యదర్శులు హాజరుకావాలని ఆదేశించారు. మండల స్థాయి ప్రజావాణిలో ఒక్కో గ్రామపంచాయతీ వారిగా సమగ్రంగా సమీక్ష చేయాలని ఎంపిడిఓలను ఆదేశించారు. టెలీ కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర , అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్స్‌లో నాణ్యమైన బియ్యం అందించాలి : వలమల్ల

**ప్రజాపక్షం/దేవరకొండ:** గురుకుల పాఠశాలలకు, సంక్షేమ హాస్టల్స్‌కు, ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన బియ్యం అందించాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఏఐఎస్ఎఫ్ ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకుల, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లకు ప్రభుత్వం అందిస్తున్న బియ్యంలో నాణ్యత కొరవడిందని నాసి రకమైన బియ్యం ఇవ్వడం వలన విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని, విద్యార్థులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని అన్నారు. శాఖ పరమైన అధికారులు వెంటనే స్పందించి నాణ్యమైన బియ్యాన్ని విద్యార్థులకు అందించాలని విద్యార్థుల ఆరోగ్యాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ సహాయ కార్యదర్శి ఎనమల్ల సాయి, నాయకులు అరవింద్, అరుణ్, శశి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## వేగవంతంగా భూసేకరణ పనులు

### జిల్లా కలెక్టరేట్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** ముక్త్యాల బ్రాంచీ కెనాల్ లిఫ్ట్ స్కీం భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ నీటి పారుదలశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో నీటి పారుదలశాఖ అధికారులతో నీటి నిల్వలు, లభ్యత, భూసేకరణ పనులపై సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చింతలపాలెం మండలం వెల్లటూరు సమీపంలోని ముక్త్యాల బ్రాంచి కెనాల్ లిఫ్ట్ స్కీం భూ సేకరణకు 68 ఎకరాలు అవసరమని తెలిపారు. హుజూర్ నగర్ ఎన్ఎస్‌పి కార్యాలయానికి సంబంధించిన హద్దుల నిర్ణయంపై కోర్టు ఆదేశాల ప్రకారం ఆర్‌డిఓ, ఈఈ, తహసీల్దార్‌లను అడిగి వివరాలు సేకరించాలని సూచించారు. నీటిపారుదలశాఖ చీఫ్ ఇంజనీర్ ఓవి రమేష్ బాబు, ఎస్‌సివర్గం నర్సింహ్మారావు, ఈఈలు పాల్గొన్నారు.

## చేనేత పరిశ్రమను రక్షించాలని వినతి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** రాష్ట్రవ్యాప్తంగా సంక్షోభంలో ఉన్న చేనేత పరిశ్ర మను ఆదుకొని రక్షించాలని కోరుతూ చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్‌కు టై అండ్ డై ట్రస్ట్ చైర్మన్ తడక రమేష్ శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా చేనేత పొదుపు, చేనేత మిత్ర నేతన్న భీమా పథకాలను అమలు, బడ్జెట్లో చేనేతకు రూ.1000 కోట్లు కేటాయించాలని సహకార, సహకారేతర రంగంలోని నిల్వలో పేరుకు పోయిన వస్త్ర ఉత్పత్తులను ఖరీదు చేయాలని, కళ్యాణ లక్ష్మీ , షాదీముబారక్ పథకాలలో పోచంపల్లి పట్టుచీరను చేర్చాలని పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్‌లో కొంతభాగం చేనేత ప్రయోగశాలగా మార్చి, మిగితా భాగంలో పూర్తి స్థాయిలో మగ్గాలను ఏర్పాటు చేసి పని కల్పించాలని, ఐఐహెచ్‌టిని పోచంపల్లిలో ఏర్పాటు, చేనేత సహకార సంఘాలను ఎన్నికలను నిర్వహించాలనే పలు డిమాండ్లను ఆమె దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీనికి ఆమె సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కారానికి ప్రయత్నం చేస్తానని తెలిపినట్లు చెప్పారు.

## మంత్రిను కలిసిన ఎంఎల్ఎ సామేల్



**ప్రజాపక్షం/తిరుమలగిరి :** తుంగతుర్తి నియో జకవర్గంలోని గ్రామ పంచాయతీలో రోడ్ల నిర్మాణానికి రూ. 230 కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ శనివారం హైద రాబాద్ సెక్రెటేరియట్‌లో గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కకు ప్రతిపాదనలు సమర్పించారు. ఆమె సానుకూలంగా స్పదించి నిధుల మంజురుకు కృషి చేస్తాని చెప్పారు.

## పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

### ఎఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు



**ప్రజాపక్షం/జమ్మికుంట :** అఖిల భారత విద్యార్థజ సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆద్వర్యం లో శనివారం జమ్మికుంట పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణుమాట్లాడుతూ మధ్యాహ్నభోజన పథకానికి అధిక నిధులు కేటాయించి విధ్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. కొన్ని పాఠశాల భవనా లు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటికి నూతన భవనాలు నిర్మించాలన్నారు. మంచి నీటి సౌకర్యం లేక విధ్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో ఫిల్టర్ వాటర్ ఏర్పాటు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అటెండర్, స్కా వెంజర్ , పిఈటీ పోస్టులు భర్తీ చేయాలని డిమాం డ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచాలన్నారు. ప్రభు త్వం చేపట్టిన మన ఊరు మన బడి పథకం ద్వారా సమస్యలను పరిష్కరించి ప్రతి పాఠశాలలో ఈ పథకం వర్తించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇల్లందుల శ్రీనాథ్, మొలుగూరి వినయ్, కుమార్‌లున్నారు.

## బిల్లు పెట్టేంత వరకు ఉద్యమం కొనసాగిస్తాం




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** పార్లమెంట్‌లో బీసీ బిల్లుపెట్టేంత వరకు ఉద్యమం కొనసాగిస్తామని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు.శనివారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత అనేక దశాబ్దాలుగా బీసీలు బీసీ బిల్లు కోసం ఉద్యమిస్తుంటే కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా ఉందని ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటి తరహాలో బీసీ అట్రాసిటీ చట్టం తేవాలని,కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగణలలో బీసీ జనగణన చేపట్టాలని,పంచాయతీరాజ్ వ్యవస్థలో రిజర్వేషన్లు 52 శాతం పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.బీసీ జనగణన చేపట్టడం ద్వారా దేశ జనాభాలో ఏ కులం ఎంత అని తెలుస్తుందని తద్వారా దామాషా పద్దతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు వారికి అందేలా చూడొచ్చన్నారు.రాజకీయ రిజర్వేషన్లు కూడా కుల గణన లేకపోవడం వలన బీసీ కులాలు తీవ్రంగా నష్టపోతున్నాయన్నారు.జనాభా దామాషా పద్దతిలో కేటాయించి ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల ఉన్నతికి పాలకులు పాటుపడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమి తి నాయకులు రావుల సత్యం,జడ వెంకన్న, అమరారపు పున్నయ్య, కొట్టు లక్ష్మి నారాయణబాబు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆఫీసుకు అనుమతులు లేవు!!

### అసెస్‌మెంట్ లేదు.. ప్రాపర్టీ ట్యాక్స్ నిల్

### జిల్లా గులాబీ ఆఫీసు వివాదాస్పదం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ఉద్యమాల ఖిల్లా కరీంనగర్‌లో టిఆర్ఎస్ ప్రస్తుత బిఆర్ఎస్ కంచుకోటగా పేరుగాంచింది. రాష్ట్ర సాధనకు కేంద్ర బిందువుగా నిలిచింది. పదేళ్ల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిబంధనలు ఉల్లంఘించింది. బిఆర్ఎస్‌ఆఫీసును అనుమతులు లేకుండా నిర్మించడం వివాదాస్పదంగా మారింది. అనుమతులు తీసుకోకపోవడమే కాకుండా ఇప్పటి వరకు ఇంటి పన్ను చెల్లించేందుకు అసెస్‌మెంట్ చేయించుకోకపోవడం, లక్షల ట్యాక్స్‌ను పంచాయతీలకు ఎగ్గొట్టడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికార పార్టీ కావడంతో నిర్మాణ సమయంలో తాము ఏమనలేకపోయామని, ఇప్పటికీ ఎలాంటి అనుమతులు తీసుకోలేదని అప్పటి పంచాయతీ సెక్రటరీలు వాపోతున్నారు. ఇతర జిల్లాలోని బిఆర్ఎస్ కార్యాలయాలపై వివా దం నెలకొనడంతో 'ప్రజాపక్షం' కరీంనగర్ బిఆర్ఎస్ ఆఫీసు అనుమతులపై ఆరా తీయగా అనేక విషయాలు వెలుగు చూశాయి.

**నిరుపయోగంగా బిఆర్ఎస్ ఆఫీసు:** కరీంనగర్ శివారులలో చింతకుంటలో కరీంనగర్ వేములవాడ హైవే పక్కన బిఆర్ఎస్ ఆఫీసు నిర్మాణానికి అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది విలువైన భూమిని అప్పగించింది. కేవలం రూ.100 కే ఎకరం కేటాయించింది. 2019 జూన్‌లో తమ పార్టీకి మాత్రమే భూమి కేటాయించుకుని గుర్తింపు పొందిన సిపిఐ, సిపిఎం లాంటి పార్టీలు ధరఖాస్తులు ఇచ్చినా ఎక్కడా స్థలాలు ఇవ్వలేదు. ఈ క్రమంలోనే 2019 జూన్‌లో అప్పటి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కరీంనగర్ ఆఫీసు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ ఆఫీసు నిర్మాణానికి పంచాయతీ నుంచి గానీ డిటిసిపి నుంచి గానీ ఎలాంటి అనుమతి తీసుకోలేదు. బిల్డింగ్ పూర్తయి మూడేళ్లయినా ఇప్పటి వరకు పంచాయతీ సిబ్బంది అసెస్‌మెంట్ చేసి ఇంటి నెంబర్ ఇవ్వలేదు. ఇంటి పన్ను సైతం వసూలు చేయడం లేదు. పార్టీ కార్యకలాపాల కోసం నిర్మించిన ఈ ఆఫీసును ఏనాడూ తెరవకపోవడంతో ఆవరణలో పిచ్చి మొక్కలు పెరిగిపోయి చిట్టడివిని తలపిస్తోంది.

## గ్రామాల అభివృద్ధికి కృషి

### ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ప్రజాపక్షం/ఆలేరు :** గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం ఆలేరు మండలం గుండ్లగూడెం శివలాల్ తండా గ్రామాలలో 15 లక్షలతో సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామాలు అభివృద్ధి చెందాయని ఇప్పుడు కూడా గ్రామాలు అభివృద్ధి జరుగుతున్నాయని అందుకు సిఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. గ్రామాలలో సమస్యలు ఉంటే తమ దృష్టికి నేరుగా తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ నవ్య, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, మాజీ ఎంపీపీ అశోక్ కౌన్సిలర్ సునీత శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దూసరి విజయ ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి ము రళి, మండల యువజన విభాగం అధ్యక్షులు సురేష్, యూత్ అధ్యక్షుడు ప్రశాంత్, నాయకులు గాజుల దశరథ, ముదిగొండ శ్రీకాంత్, జంగిర్, సుంకరి విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు సవరించండి

### ధరణి అప్లికేషన్స్ త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ హన్మంత్ కే జెండగే




**ప్రజాపక్షం/తుర్కపల్లి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం ఆరు గ్యారెంటీల పథకం కోసం గ్రామాల్లో ప్రజా పాలన దరఖాస్తు కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న ప్రజలకు ఎలాంటి అసౌకర్యానికి గురి చేయకుండా దరఖాస్తులను సవరించాలని జిల్లా కలెక్టర్ హన్మంత్ కే జెండగే మండల అధికారులకు సూచించారు. శనివారం తుర్కపల్లి మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆఫీసులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్ర దరఖాస్తు కౌంటర్‌ను పరిశీలించి, దరఖాస్తులో లోపాలను సరిదిద్దే విధానాన్ని తనిఖీ చేశారు. అనంతరం తుర్కపల్లి తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ధరణి అప్లికేషన్లు త్వరగా పరిష్కరించాలని స్థానిక ఎమ్మార్వో గుగులోతు దేశ్యను ఆదేశించారు. అన్ని శాఖల మండల అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు.ఎంపీడీఓ జాన్సీలక్ష్మి , కంప్యూటర్ ఆపరేటర్ ఇమ్రాన్ కార్యాలయాల సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## కాల్వ నర్సయ్య ప్రజాహిత సేవలు చిరస్మరణీయం

### సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కార్మిక ఉద్యమానికి బాటలు వేసి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేసి అనేక ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహించిన కాల్వ నర్సయ్య యాదవ్ సేవలు చిరస్మరణీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి కొనియాడారు. శనివారం కాల్వ నర్సయ్య యాదవ్ 5వ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలో నర్సయ్య యాదవ్ స్మారక స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి మర్రి వెంకటస్వామి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బైపాస్ రోడ్డులో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల్వ నర్సయ్య యాదవ్ అనేక సంవత్సరాల పాటు కార్మికులకు కర్షకులకు కమ్యూనిస్టు పార్టీకి విశేష సేవలు అందించారన్నారు. ఎక్కడ సమస్య ఉంటే నాదే సమస్య అని భావించి సమస్య పరిష్కారం కోసం పనిచేసేవాడన్నారు. ఆయన మరణం కార్మికులకు, కష్టజీవులకు, ప్రధానంగా గొల్ల కురుమ వర్గానికి తీరని లోటని సిపిఐ భావిస్తోందన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా నీడన శ్రామిక వర్గం కోసం శ్రమ జీవుల రైతు కూలీల కోసం వారి హక్కుల కోసం పార్టీలకతీతంగా ముందుండి పని చేశారని, అధికారం ఉన్నా లేకున్నా ప్రభుత్వ అధికారుల వద్దకు వెళ్లి పనిచేసేవాడని, ప్రజల పక్షాన నిలబడిన నాయకుడు అజాత శత్రువన్నారు. ఏ లక్ష్యం కోసం ఆయన పనిచేశాడో ఆ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి సిపిఐ శ్రేణులు, ఏఐటియుసి కార్మిక నాయకులు, కార్మికులు పనిచేయాలన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని, అప్పుడే నర్సయ్య యాదవ్‌కు నిజమైన నివాళులు అర్పించినవారమవుతామని వెంకటస్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, కరీంనగర్ నియోజకవర్గ కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, బూడిద సదాశివ, నలువాల సదానందం, ఏఐటియుసి జిల్లా నాయకులు జంగం తిరుపతి, కాశెట్టి లక్ష్మ ణ్, సాయవేని రాజమల్లు, వీరయ్య, సంపత్, నర్సయ్య యాదవ్ కుటుంబ సభ్యులు కాల్వ లక్ష్మి శ్రీనివాస్, జ్యోతి, నవీన్ యాదవ్, మల్లేశం యాదవ్, కుర్మ యాదవ సంఘాల నాయకులు కడారి అయిలయ్య , బండి మల్లేశం, మంచాల రవి తదితరులున్నారు.

## మొక్కలు నాటడంలో ఖమ్మంజిల్లా టాప్

### సమీక్షలో అటవీ ముఖ్య సంరక్షణ అధికారిణి ప్రియాంక



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రాష్ట్రంలో వర్షాలు మొదలవ్వడంతో ప్లాంటేషన్‌ను ఒక పండుగలా చేపడుతున్నట్లు రాష్ట్ర అటవీ ముఖ్య సంరక్షణ అధికారిణి ప్రియాంక వర్గీస్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్‌తో కలిసి వన మహోత్సవం పై అధికారులతో అటవీ ముఖ్య సంరక్షణ అధికారిణి ప్రియాంక వర్గీస్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటడంలో ప్రతిసారి ఖమ్మంజిల్లానే టాప్‌గా నిలుస్తుందన్నారు. జిల్లా లక్ష్యం 31.06 లక్షల మొక్కలు నాటడమని వాటిని త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. గతంలో నాటిన మొక్కల సంరక్షణ చేయాలని, చనిపోయిన మొక్కల స్థానే కొత్త మొక్కలను నాటాలని ఆమె తెలిపారు. గతంలో ఏ ప్రాంతంలో ఏ మొక్కలు బాగా పెరిగింది, ఏ ప్రాంతంలో ఏమొక్కలు నాటాలి, ఏఏ మొక్కలు నాటాలి, ఏ మొక్కలు మనుగడ పొందుతాయో చూడాలన్నారు. సమయానుకూలంగా మొక్కలు నాటితే మనుగడకు ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు. ప్రజా ప్రతినిధులు, యువత, పిల్లలు, అన్ని వర్గాల వారిని వన మహోత్సవంలో భాగస్వామ్యం చేయాలన్నారు. జిల్లా రోడ్ మ్యాపును అనుసరించి ప్లాటింగ్ కాని ప్రాంతాలలో ప్లాంటేషన్ చేయాలన్నారు. సింగరేణి స్థలాల్లో పచ్చదనం పెరిగేలా ప్లాంటేషన్ చేపట్టాలనారు. ప్రతి పాఠశాలలో మునగ, నిమ్మ, కరివేపాకు మొక్కలు ఖచ్చితంగా ఉండేలా చూడాలన్నారు. డిమాండ్ మేరకు మొక్కలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రాధాన్యత కార్యక్రమంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లాకు 31.06 లక్షల మొక్కలు నాటే లక్ష్యం ఉన్నట్లు, వివిధ శాఖల ద్వారా పూర్తి చేయుటకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్‌డివో సన్యాసయ్య, జెడ్పిసిఈవో ఎస్. వినోద్, డిపివో హరికిషన్, జిల్లా విద్యాధికారి సోమ శేఖర శర్మ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా పరిశ్రమల అధికారి అజయ్‌కుమార్, అటవీ అభివృద్ధి అధికారి మంజుల, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమిషనర్ సంపత్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ గదిలో బీరుబాటిల్స్

### ఆందోళనకు దిగిన విద్యార్థినీలు
### విచారణ జరిపిస్తామని అధికారుల హామీ



**ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్:** విద్యార్థినీలకు విద్యతో పాటు సత్ప్రవర్తన నేర్పి వారి ఉన్నతికి బంగారు బాటలు వేయాల్సిన ఓ ప్రిన్సిపాల్ అందరు దేవాలయంగా భావించే విద్యాలయాన్ని బారుగా మార్చింది. తన గదిలోనే రాత్రి వేళల్లో మద్యం సేవిస్తూ ఆ మైకంలో నిత్యం విద్యార్థినీలను వేదింపులకు గురి చేయడంతో విసిగి వేసాగిన వారు ఈ ప్రిన్సిపాల్ మాకు వద్దంటూ ఈనెల 3న మండలంలోని బాలెంల గ్రామ సమీపంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు సూర్యాపేటజనగాం రహదారిపై రాస్తారోకో చేసిన విషయం తెలిసిందే. దీంతో అధికారులు స్పందిస్తూ ఆమెను విధుల నుండి పక్కకు పెట్టి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా షేక్ జకిరాబేగంను నియమించారు. ఇదిలా ఉండగా విద్యార్థినీలు ఆరోపించించే శుక్రవారం రాత్రి బయటపడింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల, జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శైలజ గది నుండి ఖాళీ బీరుబాటిళ్లను అసిస్టెంట్ కేర్ సౌమిత్రి బ్యాగులో బట్టల మధ్యన బయటికి తీసుకెళ్తుండగా విద్యార్థులకంట పడింది. దీంతో విద్యార్థినీలు ఆ బ్యాగును ఓపెన్ చేసి చూడగా నాలుగు బీరు బాటిళ్లు లభ్యమయ్యాయి. ఒక్కసారిగా షాక్ అయిన విద్యార్థినీలు ఇన్ చార్జి ప్రిన్సిపాల్ షేక్ జకిరాబేగంకు సమాచారం ఇచ్చారు. వాటిని పరిశీలించిన ఆమె ఆ బాటిళ్లను ఓ గదిలో పెట్టి తాళం వేశారు. శనివారం ఉదయం సంబంధిత అధికారులకు సమాచారం అందజేశారు. ఈ లోపు తిరిగి విద్యార్థినీలు విద్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఆర్‌డిఓ వేణుమాధవరావు, జిల్లా పరిషత్ డిప్యూటి సీఈవో శిరీష, డిఎస్‌పి రవి, డిఎస్‌డిఓ లత, ఆర్‌సీఓ అరుణ కుమారి, పట్టణ సిఐ రాజశేఖర్‌లు కళాశాల వద్దకు చేరుకోని వివరాలను సేకరించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థినీలను నచ్చచెప్పి దీనిపై పూర్తి విచారణ జరిపి కలెక్టర్‌కు నివేదిక ఇస్తామని హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థులు ఆందోళనను విరమించారు. ప్రిన్సిపాల్ శైలజను తాత్కాలికంగా విధుల నుండి తప్పించడం కాదని సర్వీస్ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ కాంట్రాక్టర్‌గా కొనసాగుతున్న రాములు అనే వ్యక్తి బీరుబాటిళ్ళను కళాశాలకు తీసుకవస్తున్నారని ఆరోపిస్తూ అధికారులకు విద్యార్థినీలు ఫిర్యాదు చేశారు. విద్యార్థులు చేసిన ఆందోళనకు పలు విద్యార్థి సంఘాల నాయకులు తమ సంఘీభావం తెలిపారు.

## ఎల్‌ఒసి అందించిన ఎంఎల్ఎ కడియం



**ప్రజాపక్ష / వేలేరు :** వేలేరు మండలకేంద్రానికి చెందిన బిల్ల రాధ కిడ్నీ లివర్ సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందున్న విషయాన్ని తెలుసుకున్న వేలేరు గ్రామమాజి సర్పంచ్ విజయపురి మల్లికార్జున్ ఇట్టివిషయాన్ని స్టేషన్‌ఘన్‌పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి దృష్టికి తీసుకెల్లగా మానవతా దృక్పదంతో స్పందించిన ఎంఎల్ఏ కడియం శ్రీహరి బాధితురాలికుటుంబ సభ్యులకు శనివారం హనుమకొండలోని తననివాసంలో (2,30,000)అక్షరాల రెండు లక్షల ముప్పై వేల రూపాయల ఎల్‌ఒసిని బిల్ల రాధ కుటుంబ సభ్యురాలైన బిల్ల విజయకు అందించారు కార్యక్రమంలో వేలేరు గ్రామమాజి సర్పంచ్ విజయపురి మల్లికార్జున్,మల్లికుదుర్ల గ్రామమాజి సర్పంచ్ గోదల రాజిరెడ్డి,వేలేరు గ్రామమహిళా సంఘం సభ్యురాలు బిల్ల విజయ,మహిళా సంఘంరాష్ట్ర నాయకురాలు పెసరు అరుణ పాల్గొన్నారు.

## భద్రకాళీ శాకాంబరి ఉత్సవాలు ప్రారంభం



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఓరుగల్లు ఇలవేల్పు దైవం భద్రకాళి దేవాయలంలో భద్రకాళి శాఖాంబరి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ శాఖాంబరి ఉత్సవాలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి శనివారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భద్రకాళి అమ్మవారి శాఖాంబరి ఉత్సవాలు ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానని, జిల్లా ప్రజలపై భద్రకాళి అమ్మవారి కరుణకటక్షాలుండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయిని రాజేందర్‌రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులతో పాటు ప్రధాన అర్చకుడు శేషు, ఈవో శేషు భారతి,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఈవి శ్రీనివాస్ రావు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

### తెలంగాణ వైద్య విధాన్ పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్



**ప్రజాపక్షం / నర్సంపేట:** సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉంటూ, ప్రభుత్వ ఆస్పత్రి వచ్చే రోగులకు మెరుగైనా వైద్య సేవలు అందించాలని తెలంగాణ వైద్య విధాన్ పరిషత్ కమీషనర్ అజయ్ కుమార్ అన్నారు. నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రిని శనివారం తెలంగాణ వైద్య విధాన్ పరిషత్ కమీషనర్ అజయ్ కుమార్ ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి పరిసరాలు, ఓపీ, ఐపి, గైనిక్, దయాలసిస్, బ్లడ్ బ్యాంక్, ల్యాబ్ తదితర వాటిని పరిశీలించి రికార్డులను పరిశీలించారు. ప్రతి రోజు ఓపి, ఐపికి వచ్చే రోగుల రికార్డులను పరిశీలించారు. వైద్యులు అందిస్తున సేవలు, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వర్షకాలం ప్రారంభమైందని, సీజనల్ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉంటాయని, వైద్యులు అప్రమత్తంగా ఉంటూమెరుగైనా చికిత్స అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ గోపాల్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మనోజ్‌లాల్, నర్సింగ్ సూపరింటెండెంట్ రమాదేవి, డాక్టర్ వీరేన్, జూనియర్ అసిస్టెంట్ సురేష్, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కనీస మద్దతు ధర చట్టం అమలు చేయాలి



**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** పెరుగుతున్న రైతుల పెట్టుబడిని పరిగణలోకి తీసుకుని కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర చట్టం అమలుచేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. కనీస మద్దతు ధర కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఆంజనేయులుకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ రైతు పంట వేయక ముందే పంట ధరను నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ప్రకటించిన పంటల మద్దతు ధరలు సరిగ్గా లేవన్నారు. పిన్నింటి సమ్మయ్య, రైతు సంఘం మండల అధ్యక్షుడు మూడిక కొమురయ్య, నీరటి కొమరన్న, పిన్నింటి సత్తన్న, ఎర్ర రవి, మంచాల బుచ్చన్న, మంచాల రాజలింగం, మంచాల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో ప్రాణాలర్పించిన మహనీయుడు శ్రీపాదరావు



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** ప్రజా సేవలో ప్రాణాలర్పించిన మహనీయుడు శ్రీపాదరావు అని కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి అంగోత్ సుగుణ, జిల్లా ప్రధధాన కార్యదర్శి అలుబాక సుజాత, కాటారం మాజీ ఎంపిటీసి జాడి మహేశ్వరి, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు బందెల సత్యమ్మ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్ ఆవరణ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ శ్రీ పాద రావు ప్రజా సేవ చేస్తూ ప్రాణాలర్పించారని అంతటి మహనీయుని విగ్రహం ఏర్పాటు చేస్తే తప్పుపడతారా అంటూ ప్రశ్నించారు.బిఆర్ఎస్ మహిళా నాయకురాలు గీతా బాయికి శ్రీధర్ బాబు రాజకీయాల్లోకి తీసుకొచ్చి పరిచయం చేసారని అది మరిచారా అన్నారు.మాజీ ఎంపిపి రాణీ బాయి,జడ్పిటీసి గుడాల అరుణ,మహిళా నాయకురాలు కుంభం పద్మ తదితరులు పాల్గొన్నారు

## ధరణి పెండింగ్ ఫైల్స్ రిజక్టేనా..

### రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న బాధిత రైతులు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణిలో నెలకొన్న పెండింగ్ భూముల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన విషయం విధితమే. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి టీఎం 33 ఆప్షన్ ఆన్‌లైన్ పేరిట బచ్చన్నపేట మండలంలో 550పై చిలుకు రికార్డుకు రాని భూములపై దరఖాస్తులు చేసుకున్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా దరఖాస్తులను పరిశీలించి మోకాపై రైతు భూమి ఉందా లేదా సంబంధిత ఎంఆర్ఐ, సర్వేయర్లతో మోకా ఎంక్వైరీ చేయడం జరిగింది. మోకాపై రైతు ఉండే పంట సాగు చేసుకున్న వివరాలను తెలుసుకుని పక్క రైతుల స్టేట్‌మెంట్ తీసుకుని ఎంక్వైరీ రిపోర్టు రాసి సంబంధిత అధికారులకు తహశిల్దార్ కార్యాలయం నుండి ఆన్‌లైన్ చేయడం జరిగిందని, తిరిగి సంబంధిత అధికారులు అదే ఆన్‌లైన్‌లో వందకు 20శాతం కూడా రైతులకు న్యాయం జరుగలేదు. దీనికి కారణం పెద్ద మొత్తంలో రిజెక్ట్ చేయడమేనని, భూమిపై ఉన్నప్పటికి సాగు చేస్తున్నప్పటికీ, పక్క రైతుల స్టేట్‌మెంట్ ఇచ్చినప్పటికి ఎందుకు రిజెక్ట్ అవుతున్నాయని రెవెన్యూ కార్యాలయంలో అధికారులను బాధిత రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై రైతులు కార్యాలయం చుట్టూరా చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. దరఖాస్తుల రిజెక్టుపై సంబంధిత తహశిల్దార్‌ను వివరణ కోరగా (ఆర్ఎస్) రికార్డు ప్రకారం ఉన్న భూమి కన్నా ఎక్కువ పెంచలేని, రికార్డు ప్రకారం అట్టి భూమిలో నమోదుకు ఖాళీ ఉన్నప్పుడే దరఖాస్తుదారునికి భూమి ఎంట్రీ చేయగలమని, రికార్డుకు ఎక్కువ పెంచి నమోదుచేసే ఆప్షన్ లేదని వెల్లడించారు.

# ములుగు జిల్లా డెంగీ, మలేరియా రహితంగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర




**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:** డెంగీ, మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీజనల్ వ్యాధుల నియంత్రణపై జిల్లా స్థాయి కోఆర్డినేషన్ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లాలో చాలా మంది చెరువులు, వాగులు, చలిమల ద్వారా వచ్చే సహజసిద్ధమైన త్రాగునీటిని ఉపయోగిస్తున్నారనికానీ అలా చేయడం సురక్షితం కాదని, ఈ నేపథ్యంలో స్థానికంగా ఉండే ఆశా కార్యకర్తలకు, అంగన్‌వాడీ టీచర్‌లకు, మహిళా సంఘాల సభ్యులకు సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని దీని ద్వారా స్థానికంగా గ్రామ ప్రజలకు వారు అవగాహన కల్పిస్తారని కలుషిత నీరు త్రాగడం వలన అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా సురక్షితమైన మంచినీటిని అందించడం జరుగుతుందని, మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను నిరంతరం శుభ్రం చేయాలని సూచించారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్, డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ఏరియా ఆసుపత్రి సూపరింటిండెంట్ జగదీశ్వర్, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌లాల్, ప్రోగ్రాం అధికారి రవీందర్, ఏటూరునాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటిండెంట్ డాక్టర్ సురేష్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్‌దుర్గారావు,తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు జంతువులకు వాక్సిన్ తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** జిల్లా పశు సంవర్ధక శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ జూనోసిస్ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి వల్లూరు పాల్గొన్ని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పెంపుడు జంతువులకు యాన్టీ రాబీస్ వాక్సిన్‌ను తప్పని సరిగా వేయించాలని సూచించారు. 1885 సంవత్సరంలో జులై 6వ తేదిన లూయిస్ పాశ్చర్ అనే శాస్త్రవేత్త మొట్టమొదట సారిగా పిచ్చి కుక్క కాటుకు ఇచ్చిన వ్యాక్సిన్ విజయవంతం అయిన రోజుని దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం జులై 6వ తేదిన జూనోసిస్ దినోత్సవంగా నిర్వహింస్తుంటామని తెలిపారు. సంగారెడ్డి పట్టణంలో దాదాపు వెయ్యి కుటుంబాలు పెంపుడు కుక్కలను పెంచుకుంటున్నాయని వీరందరు తమ పెంపుడు కుక్కలకు యాన్టీ రాబిస్ వాక్సిన్ వేయించాలన్నారు. పెంపుడు కుక్కలకు జిల్లా కలెక్టర్ యాన్టీ రాబిస్ వాక్సిన్ వేశారు. గణాంకా ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 50 వేల మందికి జంతువుల నుండి సక్రమించే వ్యాధుల ద్వారా మృత్యువా పడుతున్నారన్నారు. ప్రపంప వ్యాప్తంగా మనిషి ఏదో ఒక విధంగా జూనోటికి వ్యాధికి గురవుతున్నాడని పేర్కొన్నారు. జంతుసంక్రమిత వ్యాధుల నివారణకు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. ఇంట్లో పెంచుకుంటున్న కుక్కలకు వ్యాధి నిరోదక టీకాలు పశువైద్య కేంద్రాలలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పెంపుడు జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధుల పట్ల అవగాహన యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. జిల్లాలోని కుక్కలకు యానిమల్ బర్త్ కంట్రోల్ (ABC) చేయుస్తున్నామన వాటి సంఖ్యను ను నియంత్రించడానికి వంద శాతం పెర్టిలైజేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి రవీందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరగా ఐటిఐ కాలేజీ భవన నిర్మాణ పనులు



**ప్రజాపక్షం/కాటారం:** ఐటిఐ కాలేజీ భవన నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ రాహుల శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం కాటారం మండలం గంగారం గ్రామంలో ఐటిఐ,కాలేజీ నిర్మాణానికి కెటాయించిన స్థనలాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంగారం గ్రామంలోని కేజీబివి పాఠశాలకు ఆనుకొని ఉన్న ఎడు ఎకరాల స్థలాన్నిఐటిఐ, కాలేజీ నిర్మాణానికి కెటాయించడం జరిగిందని తెలిపారు. గతంలో టెండర్లు పిలువగా ఒక గుత్తేదారు నిర్మాణ పనులు దక్కించుకోవడం జరిగిందని కాని ఇప్పటి వరకు పనులు మొదలుపెట్టలేదని అధికారులు తెలుపగా వెంటే నిర్మాణ పనులు ప్రారంభించాలని లేదంటే గుత్తేదారు కాంట్రాక్టు రద్దు చేసి మరొకరికి కెటాయించాలని అన్నారు. స్థలం అన్యాక్రాంతం కాకుండా స్థలం చుట్టూ కంచె వేయాలని ఆదేశించారు. తహసీల్దా ర్ నాగరాజు,ఐటిఐ,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఐఎంకు ఎంపికైన దివ్యాంగ శివానికి అభినందనలు

### జహిరాబాద్ ఎంపి సురేష్ కుమార్ శెట్కర్



**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** జహీరాబాద్ పట్టణం గడికి చెందిన వేణుగోపాల్ రెడ్డి విజయలక్ష్మి దంపతుల ద్వీతీయ పుత్రిక అయిన శివాని అంధురాలు శివాని ఐఐఎంకు ఎంపిక కావడం పట్ల ఎంపి సురేష్ కుమార్ శేట్కార్ అభినందించారు. ఆమె ప్రతిభకు సలాం చేసారు. ఎంపి శెట్కార్ శివాని స్వగృహాన్ని సందర్శించి ఆమె తల్లి దండ్రులను సన్మానించి అభినందనలు తెలియజేసారు. పుట్టుకతో అందులైనా ఎంతో ప్రతిభ కనబరి ఐఐఎంకు ఎంపిక కావడం గొప్ప విషయమన్నారు. ఆమెను స్పూర్తిగా తీసుకొని విద్యార్థులు రాణించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏలాంటి సహాయ సహకారాలు కావాలన్న సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. సిఎంతో శివానిని సన్మానింప చేస్తామన పేర్కొన్నారు. శివాని పట్టుదలను కొనియాడారు. ఆమె చూపిన ప్రతిభ జహిరాబాద్ కే గర్వకారణమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. నర్సింహా రెడ్డి, బి. శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నేత కె. భాస్కర్ రెడ్డి, అశోక్ శేటి వైస్ ఎంపిపి సాకీర్, అలీతో పాటు సద్రుద్దీన్ గౌరీ గుండా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి , నాగిరెడ్డి శుక్రవర్ధన్ రెడ్డి నారాయణ రెడ్డి, పుణ్యమ్మ, అత్తర్ గోరి , నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకోవాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోడుగు శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మత్స్యశాఖ నూతన కమీషనర్‌గా డాక్టర్ ప్రియాంక బాద్యతలను చేపట్టిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి బోకె అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా గొడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో మత్స్యకార భవన్ మరియు చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. చేపల దోపిడి దొంగతనాలు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఉన్న బయ్యారం, జయ్యారం, కంబాలపల్లి చెరువులను ఆక్వా పర్యాటక అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న బీమాలను లబ్దిదారుల కుటుంబాలకు వారిని ఆదుకోవాలన్నారు. ఈసంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లల నగదు సొసైటీ ఖాతాలలో వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు చిల్లా సహదేవ్, నాయకులు నీలం దుర్గేష్, కొత్తూరు రమేష్, గుండా వెంకన్న, ఎదరబోయిన సూరయ్య, ధనుంజయ్య, వెంకటేశ్వర్లు, పాండవుల మల్లయ్య, గందం చంద్రమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్‌లు కేటాయించాలి

### రౌండ్ సమావేశంలో వక్తల డిమాండ్



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** హన్మకొండ 31వ డివిజన్‌లోని న్యూ శాయంపేటలో అర్హులైన దళిత, బడుగు బలహీన వర్గాల వారికి డబుల్ బెడ్‌రూంలు కేటయించాలని రౌండ్ టేబ్ సమావేశంలో పలువురు వక్తలు డిమాండ్ చేశారు. శనివారం న్యూ శాయంపేట బస్టాండ్ కూడలిలో డివిజన్ సమస్యల సాధన కమిటి ఆధ్వర్యంలో రౌండ్ టేబ్ సమావేశం నిర్వహించారు. ఈ రౌండ్ టేబ్ సమావేశం గన్నారపు ప్రసాద్ అధ్యక్షతన జరుగగా సీపీఐ జిల్లా నాయకులు, సమస్యల సాధన కమిటి అధ్యక్షులు వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ న్యూ శాయంపేట ప్రాంతంలో దళిత, బడుగు, బలహీన వర్గాలు భవన నిర్మాణం, పెయింటింగ్ వర్కర్స్, షాపు గుమస్తాలు, చిరు వ్యాపారులు, బీడి కార్మికులు, అసంఘటిత రంగం కార్మికులు పని చేస్తున్నారని, వీరికి సొంత ఇళ్లు లేక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.గతంలో న్యూశాయంపేటలో బీఆర్ఎస్ ప్రభుత్వం 343 సర్వే నెంబర్‌లో గల స్థలంలో నిరుపేదలకు 600 పైగ డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపట్టారని, వీటిని ఈ ప్రాంతంలో అర్హులైన వారికి కేటాయించాలని కోరారు.ఈ సమస్యను దశల వారీగ అధికారుల, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలని, ఆందోళన చేపట్టాలని నిర్ణయించి నూతన డివిజన్ కమిటిని ఎన్నుకున్నారు. నూతన కమిటి అధ్యక్షులుగా వేల్పుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శిగా గన్నారపు ప్రసాద్, ఉపాధ్యక్షులుగా అంకేశ్వరపు సురేందర్,కడవేరి శ్రీనివాస్, వేల్పుల వేణుగోపాల్, ఏశబోయిన ఓనివాస్, సహాయ కార్యదర్శులుగా మాడిశెట్టి శ్యామ్, తాళ్లపల్లి రాజు,సత్తు రమేష్, జంపల హరీష్, శీలం శ్రీనివాస్, బి.రాజు, కోశాధికారిగా వెల్దండి రమేష్, పెరుగు సురేష్,పిండి రాజు,పిండి రమేష్, ముఖ్య సలహాదరుగ దేవులపల్లి జానకి రాములు, లీగల్ అడ్వైజర్‌గా కొల్లూరి ఆదిత్యతో పాటు 12 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ సత్య శారద



**ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి:** వైద్యులు, వైద్య సిబ్బంది విధుల పట్ల ఆలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. శనివారం ఎంజిఎం ఆస్పత్రిని ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులలో తిరిగి స్వయంగా రోగుల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎంజిఎం సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశార. విభాగాల వారిగా హాజరు రిజిస్ట్రర్లు పరిశీలించి, అనధికారికంగా విధుల్లో లేని డాక్టర్ల గైర్హాజరుపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల ఆలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ఆర్‌డిఓ కృష్ణవేణి, ఆర్ఎంఓ డాక్టర్ మురళి, శ్రీనివాస్, తహసీల్దార్ ఇక్బాల్, టిజిఎం ఐఐసి ఈఈ ప్రసాద్, సంబంధిత విభాగాల డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అభియాన్ కార్యక్రమం సద్వినియోగం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**ప్రజాపక్షం/మహాదేవపూర్:** సంపూర్ణ అభియాన్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా యాస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శనివారం పలిమెల మండల కేంద్రంలో సంపూర్ణ అభియాన్ ఆరంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాన రహదారి నుండి సంపూర్ణత అభియాన్ అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.అనంతరం అంగన్వాడీ కేంద్రం,ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసారు.పాఠశాల ఆవరణలో గ్రామీణ అభివృద్ధి శాఖ,వైద్య ఆరోగ్య, ఉద్యాన వన, వ్యవసాయ శాఖలచే ఏర్పాటు చేసి స్టాళ్లను ఆయన పరిశీలించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెనుబడిన ప్రాంతాల అభివృద్ధే అక్ష్యంగా నీతి ఆయోగ్ దేశవ్యాప్తంగా 500బ్లాకులను ఎంపిక చేయాగా అందులో జిల్లా నుండి మహా ముత్తారం,పలిమెల మండలాలు ఎంపిక కాబడ్డాయని అన్నారు.యాస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధుల ద్వారా రానున్న 3 నెలల నిర్దేశిత కాలంలో వైద్య, విద్య, సంక్షేమ, వ్యవసాయ, ఉద్యాన గ్రామీణాభివృద్ధి తదితర శాఖ సమన్వయంతో లక్ష్యలను సాధించాలని అన్నారు. ప్రభుత్వ పారామీటర్ల ప్రకారం అన్ని శాఖలు పని చేయాలని ఆదేశించారు.గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన నవజాత శిశువులు జన్మిస్తారని అన్నారు.గర్భిణీలకు క్రమం తప్పకుండా వైద్యసేవలు అందించాలని అన్నారు.ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా 11 రకాల వ్యాక్సిన్లు వేయించాలని అన్నారు.30 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ మధుమేహం,బిపి పరీక్షలు చేయించుకోవాలని నిర్ధారణ జరిగాక ఉచితంగా మందులు పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,యాస్పిరేషనల ప్రొఫెషనల్ గాయత్రి,సిపిఓ సామ్యుయెల్,డిఎంహెచ్ఓ మధుసూధన్,డిపిఓ నారాయణ రావు. డిఆర్డి నరేష్, ఉద్యాన శాఖ అధికారి సంజీవ రావు,వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, మహిళా సంక్షమ అధికారిణి అవంతి, డిఈఓ రాజేందర్, ఈఆర్ఈఈ దిలీప్ తహసీల్దార్ హేమ,ఎంపిడిఓ శ్రీనివాస్, సడిపిఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో అందుబాటులో వైద్యులు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** నిరుపేదలకు సకాలంలో వైద్యం అందేవిధంగా డాక్టర్లు అందుబాటులో ఉండాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి వైద్యుల పనితీరును పర్యవేక్షించారు. హాజర్ రిజిస్టర్‌ను పరిశీలించి సిబ్బంది హాజరు తక్కువగా ఉండడంతో కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆక్సిజన్ ప్లాంట్‌ను సందర్శించి నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలన్నారు. సిటీ స్కాన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. వాటర్ ప్లాంట్‌ను ఎప్పటికపుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ అత్యంత అవసరమని భద్రత మరింత పెంచాలన్నారు. కలెక్టర్ వెంట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గోపాల్‌రావు, ఇంచార్జి పర్యవేక్షకులు కేశవనాథ్, ఎమర్జెన్సీ నిర్వాహకులు బిక్షపతి, డాక్టర్ వినయ్, నర్సింగ్ కళాశాల పర్యవేక్షకులు, వైద్య సిబ్బంది, తదితరులున్నారు.

## మత్తు పదార్థాలకు యువత దూరం



**ప్రజాపక్షం/కాటారం:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె అన్నారు. శనివారం కాటారం మండలకేంద్రంలోని పోలీస్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాలపై నిర్వహించిన అవగామన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు వాడడం వల్ల శరీరంలో తెలియని మార్పులు చోటు చేసుకుంటాయని అన్నారు. విద్యార్థులు చెడు మార్గాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రుల కష్టాలను గుర్తుపెట్టుకుని క్రమ శిక్షణతో చదువుకును మంచి పేరు తేవాలని అన్నారు. డ్రగ్ మహమ్మారి తో ఎందరో జీవితాలను నాశనం చేసుకున్నారని ప్రపంచాన్ని పీడిస్తున్న చెడు అలవాటని అన్నారు.గంజాయి సేవించే వారిపై గట్టి నిఘా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి రామ్మోహన్ రెడ్డి,సిఐ నాగార్జున రావు,ఎస్సైలు అభినవ్,నరేష్,మహేందర్,హరి శంకర్,చక్రపాణి,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గోదాములను పరిశీలించిన చైర్మన్



**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని గూడూరులో నిర్మించిన మార్కెట్ గోదాములను చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి శనివారం పరిశీలించారు. గోదాములలో రైతులు పండించిన పంటలు నిల్వ చేసుకోవడం కోసం, అలాగే వ్యాపారస్తులు కొనుగోలు చేసిన సరుకులు సైతం నిలువ చేసుకోవడానికి అనుకూలంగా ఉండాలని, గోదాములకు ఏమైనా మరమ్మత్తులతు ఉంటే వెంటనే జరిపించాలని అధికారులతో ఆయన అన్నారు. చైర్మన్ వెంట వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కందిక శ్రీనివాస్, సుమలత, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలి

ఐటిడిఎ పిఒ కుష్బు గుప్తా



ప్రజాపక్షం/మంచిర్యాల : జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఐటిడిఎ పిఒ ఖుష్బూ గుప్త సూచించారు. శనివారం జిల్లాలోని తిర్యాని మండలంలోని గిన్నెదరి ఆశ్రమ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుండి విద్యార్థులకు అందుతున్న వివిధ రకాల వస్తువుల పై విద్యార్థులను అడిగి తెలుసుకొని వారికి పాఠాలు బోధించి వారితో కలిసి భోజనం చేశారు. రిజిస్టర్లు అవకతవకలు ఉన్న కారణంగా సిబ్బందిని మం దలించారు. ఈ సందర్భంగా ఐటిడిఎ పిఒ మాట్లాడుతూవి ద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సకాలంలో ఔషధాలు ఉంచనందున ఫార్మసిస్ట్ కు, పిఒ ఆదేశాలు ఉల్లంఘించినందుకు అక్కడి ఎటిడిఒకి షోకాజు నోటీసు జారీ చేశారు. వర్షకాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబల కుండా, వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిలువకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి బ్యాటరీ వీల్‌చైర్ పంపిణీ

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాపక్షం/ నస్పూర్ : దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు, కార్యక్రమాలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని భీమారం మండలం ఎల్కేశ్వరం గ్రామానికి చెందిన సూరం పవన్కుమార్ అనే దివ్యాంగుడికి జిల్లా స్త్రీ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి కె. చిన్నయ్యతో కలిసి 1 లక్షా 20 వేల రూపాయల విలువ గల బ్యాటరీ వీల్ చైర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా బ్యాటరీ వీల్ చైర్ పంపిణీ చేయడం జరిగిందని, జిల్లాలో మరో 8 మందికి బ్యాటరీ వీల్ చైర్స్ మంజూరు అయ్యాయని, త్వరలోనే అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు



ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : సమాజంలో జరుగుతున్న నేరాలు, వాటి నివారణతో పాటు శాంతి, భద్రతల పరిరక్షణలో సిసి కెమెరాలు కీలక పాత్రను పోషిస్తున్నాయని శ్రీరాంపూర్ ఎస్ఐ మేకల సంతోష్ అన్నారు. ఈ మేరకు శనివారం ఏరియాలోని ప్రజలకు, యువతకు కాలనీలో సిసి కెమెరాలు అమర్చుకోవడం వలన కలిగే ప్రయోజనాలు, ఆవశ్యకత పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సమాజంలో జరుగుతున్న నేర కార్యకలాపాలను అరికట్టడం, దొంగతనాలకు పాల్పడిన నేరస్తులను గుర్తించి, వారిని పట్టుకోవడంలో సహాయపడతాయన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు సిసి టివి పుటేజీలు అమూల్యమైనవని పేర్కొన్నారు. కాలనీలలో సురక్షిత వాతావరణం కొరకు బాధ్యతతో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

## వాణిజ్య సంస్థల భవనాల్లో అధికారుల తనిఖీ



ప్రజాపక్షం/నిజామాబాద్ జిల్లా ప్రతినిధి : నగరంలోని షాపింగ్ మాల్స్, వాణిజ్య సంస్థల భవనాల్లో నగర పాలక సంస్థ అధికారుల తనిఖీలు కొనసాగుతున్నాయి. డిప్యూటీ కమీషనర్ రాజేంద్రకుమార్ ఆధ్వర్యంలో శనివారం పలు గోల్డ్ షాప్స్, హోటళ్లను పరిశీలించారు. భవనాల నిర్మాణాల్లో తేడాలున్నట్లు గుర్తించారు. అదేవిధంగా ట్రేడ్ లైసెన్స్ యూజర్ చెల్లింపులు సక్రమంగా చెల్లించని వారికి జరిమానాలు విధించారు. ఈ తనిఖీల్లో రెవెన్యూ అధికారి నరేందర్, సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి : వాసుదేవరెడ్డి

ప్రజాపక్షం/జమ్మికుంట : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ సభ్యుల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు శనివారం స్థానిక సువర్ణ ఫంక్షన్ హాలులో ప్రారంభించారు. ప్రిన్సిపాల్‌గా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్ వ్యవహరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం రోజు రోజుకూ పెరిగిపోతుందని, మను ధర్మ శాస్త్రం పేరుతో కులాలు, మతాల మధ్య అసమానతలు సృష్టిస్తూ బిజెపి రాజకీయంగా లబ్ది పొందాలని ప్రయత్నిస్తోందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా మ్యాజిక్ ఫిగర్ కాలేదని, చావు తప్పి కన్ను లొట్ట పోయినట్లుగా సీట్లు సాధించిందన్నారు. ఎన్నికల ముందు 400 సీట్లు సాధించి రాజ్యాంగాన్ని మారుస్తామని రిజర్వేషన్లు సవరిస్తామని చెప్పిన మాటలను ప్రజలు తిరస్కరించి ఇదివరకు 303 సీట్లను 240కు పరిమితం చేశారని, సొంతగా అధికారంలోకి రాక ఎన్డీఏ పక్షాలను కలుపుకుని నరేంద్ర మోడీ ప్రధాని పీఠాన్ని అధిరోహించారన్నారు. ఇది పూర్తి కాలం నిలబడే ప్రభుత్వం కాదని, మిత్రపక్షాలు బిజెపి ఒంటెద్దు పోకడలను భరించలేక ఏ క్షణంలోనైనా ప్రభుత్వం నుంచి వైదొలిగే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు శీలం అశోక్, వెలమారెడ్డి రాజిరెడ్డి, మండల నాయకులు కొప్పుల శంకర్, బాసిర సంపత్ రావు, తదితరులున్నారు.



## సహకార సంఘాలతోనే మెరుగైన భవిష్యత్తు



ప్రజాపక్షం/మంథని: సహకార సంఘాల ద్వారానే మెరుగైన భవిష్యత్ నిర్మించవచ్చని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు.అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా మంథని పిఎసిఎస్ కార్యాలయ ఆవరణలో సహకార పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో సహకార ఉద్యమం వ్యాప్తి చెందిన సందర్భంగా ఐక్యరాజ్య సమితి, యునైటెడ్ నేషన్స్ కమిటి ఫర్ ప్రమోషన అడ్వాన్స్మెంట్ ఆఫ్ కో ఆపరేటివ్స్ సంయుక్తంగా జెనీవా దేశంలో జూలై నెల 1995లో ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ కో ఆపరేటివ్ అలయన్స్ వారు కో ఆపరేటివ్ ఉద్యమం అభివృద్ధి సమీక్షించుకోవడానికి ప్రతి ఏటా జూలై మొదటి శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. చిన్న వ్యాపార సంస్థల నుంచి బడా వ్యాపార సంస్థల వరకు మత్స్య, పాల ఉత్పత్తులు, ఫిషరీష్ మొదలగు వాటిని ప్రోత్సహిస్తూ సహకార రంగాన్ని బలోపేతం చేయడం జరుగుతుందని ఆయన వివరించారు.అనంతరం మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డితో పాటు పదవీకాలం పూర్తి చేసుకున్న తాజా మాజీ ఎంపిపి కొండ శంకర్‌లను పాలకవర్గ సభ్యులు ఘ నంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి, డైరెక్టర్‌లు ఆకుల రాజబాపు, లెక్కల కిషన్‌రెడ్డి, కొత్త శ్రీనివాస్, దేవళ్ల విజయ్‌కుమార్, దాసరి లక్ష్మి మొండయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అధికారం పేరిట బిజెపి సర్కార్ వ్యాపారం

మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ : కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బొగ్గు గనుల వేలాన్ని వ్యతిరేకిస్తూ శనివారం టిబిజికెఎస్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ జిఎం ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం జిఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల మాజీ ఎంఎల్ఎ నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణలోని బొగ్గు బ్లాకులను ఎలాంటి వేలం లేకుండా సింగరేణికి అప్పగించాలని, తెలంగాణకు మణిహారం సింగరేణి అని అన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ అధికారం పేరటి వ్యాపారం చేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం ద్వారా భవిష్యత్తులో యువతకు ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర గనుల శాఖ మంత్రిగా ఉన్న తెలంగాణ బిడ్డ, ఎంపి కిషన్ రెడ్డి గనుల వేలం నిర్వహించకుండ చూడాల్సింది పోయి గనుల వేలంకు ప్రకటనలు చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. తెలంగాణలోని అన్ని బొగ్గు బ్లాకులను సింగరేణికి అప్పగించాలని, కార్మికుల ప్రయోజనాలకు నష్టం వాటిల్లే విధంగా వ్యవహరిస్తే చూస్తూ ఉరుకునేంది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ యువ నాయకులు విజిత్, టిబిజికెఎస్ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టణాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు

- పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాలి
- పెండింగ్ పన్నుల వసూళ్లపై దృష్టి పెట్టాలి
- కలెక్టర్ కోయ శ్రీహర్ష



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్ పట్టణాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో పెద్దపల్లి, సుల్తానాబాద్ పట్టణాల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4.2 కోట్లతో చేపట్టే జంక్షన్ల అభివృద్ధి, మార్కెట్, వైకుంఠ ధామం, కమర్షియల్ బ్లాక్ నిర్మాణ పనుల ప్రణాళికలను స్థానిక ఎంఎల్ఏతో కలిసి సిద్ధం చేయాలని, మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకుని ఎంఎల్ఏతో సమన్వయం చేసుకుంటూ తుది ప్రణాళిక తయారు చేయాలని ఆయన సూచించారు. పెద్దపల్లి పట్టణంలో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు, బీటీ రోడ్లు ఇతర పనుల టెండర్ ప్రక్రియ జూలై 10నాటికి పూర్తి చేసి 20నాటికి పనులు ప్రారంభించాలని, పనులు త్వరగా ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని, ప్రతిరోజు రోడ్లను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని, డ్రైనేజీలనుక్లీన్ చేయాలని, రోడ్లపై నీరు నిల్వకుండా, ప్లాస్టిక్ కనిపించకుండా చూడాలన్నారు. ప్రతి రోజు ఉదయం వార్డు అధికారులు, శానిటేషన్ సూపర్‌వైజర్‌లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుద్ధ్య నిర్వహన చేసేలా పర్యవేక్షించాలన్నారు. గత సంవత్సర కాలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాల జాబితాను తయారు చేయాలన్నారు, పట్టణంలో నూతన లేఔట్‌ల అనుమతులు నిబంధనల ప్రకారం అందించాలని, వాటిలోని ఓపెన్ ప్రదేశాలను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. సుల్తానాబాద్ పట్టణంలో పెండింగ్ అభివృద్ధి పనుల టెండర్లు పూర్తి చేసి జూలై 20నాటికి పనులు పూర్తయ్యేలా ఉండాలన్నారు. వనమహోత్సవ కార్యక్రమం కింద లక్ష్యం మేరకు మొక్కలు నాటి వాటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్,టౌన్ ప్లానింగ్, శానిటేషన్ అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### రేషన్‌షాప్‌లకు బియ్యం త్వరగా సరఫరా చేయాలి



ఎంఎల్ఎస్ పాయింట్ పరిధిలో పెండింగ్ లో ఉన్న రేషన్ షాప్‌లకు బియ్యం త్వరగా సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం పెద్దపల్లి బ స్టాండ్ సమీపంలోని పెద్దపల్లి ఎంఎల్ఎస్ పాయింట్‌ను ఆయన ఆకస్మిక తని ఖీ చేశారు. ఎంఎల్ఎస్ పా యింట్ వద్ద స్టాక్ రిజిస్ట్రర్, ఇష్యూరిజిష్టర్, గూడ్స్, రికార్డులు, ఆన్‌లైన్ రికార్డులు, వెయింగ్ యంత్రాల రశీదులను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు బియ్యం సరఫరా చేసే విధానంపై ఆయన ఆరా తీశారు. పెద్దపల్లి, రామగుండం, ధర్మారం, పాలకుర్తి, అంతర్గం మండలాల్లోని 195 రేషన్ షాపులకు బియ్యం సరఫరా చేయాల్సి ఉండగా జూలై మాసానికి సంబందించి ఇప్పటి వరకు 170షాపులకు సరఫరా పూర్తి చేసినట్లు అధికారులకు తెలిపారు.స్టేజ్ 2 తుది కాంట్రాక్టర్ ఫైనల్ అయిన నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న షాపులకు సైతం త్వరగా బియ్యం సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, నాయబ్ తహాశీల్దార్ రాంబాబుతో పాటు తదితరులు ఉన్నారు.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తన పుట్టిన రోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై చర్చించారు. జగిత్యాల సమగ్ర అభివృద్ధికి సహకరిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, జగిత్యాల నియోజకవర్గ ప్రజల పక్షాన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాపక్షం / జగిత్యాల ప్రతినిధి

## వనమహోత్సవంలో జుక్కల్ ఎమ్మెల్యే



ప్రజాపక్షం/నిజాంసాగర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా, ప్రతిష్మాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శనివారం పాల్గొన్నారు. నిజాంసాగర్ మండలంలోని మంగ్లూరు గ్రామంలో అటవీశాఖ అధికారులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మొక్కలు నాటి వాటికి నీటిని పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తమవంతు భాధ్యతగా మొక్కలు నాటి తరిగిపోయిన అడవులను తిరిగి పెంచాలని సూచించారు. అనంతరం అటవీశాఖ అధికారులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

# పెంబిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

కలెక్టర్ అభిలాష అభినవ్



ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి : సంపూర్ణత అభియాన్‌లో భాగంగా పెంబి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం పెంబి మండల కేంద్రంలోని నీతి ఆయోగ్ ప్రతిపాదిత ఆస్పిరేషనల్ బ్లాక్‌లో భాగంగా సంపూర్ణతా అభియాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, నీతి ఆయోగ్ ప్రత్యేక అధికారి సుమోదా కపూర్‌లతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు విద్యార్థులు, స్థానిక ప్రజలతో నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రాథమిక, ఉన్నత, కేజీబీవీ పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నీతి ఆయోగ్ ప్రతిపాదిత ఆస్పిరేషనల్ బ్లాక్, సంపూర్ణతా అభియాన్‌లో పెంబి మండల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అత్యంత వెనుకబడిన, మారుమూల 500 మండలాలను నీతి ఆయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్‌లుగా ఎంపిక చేసి అభివృద్ధికి చర్యలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా ఎంపికైన పెంబి మండల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.ప్రభుత్వ శాఖల సమన్వయంతో పాటు మండల అభివృద్ధికి ప్రజల సహకారం, భాగస్వామ్యం అవసరమన్నారు. సంపూర్ణతా అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశుద్ధ్యం,సామాజిక అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమం వంటి ఆరు అంశాలలో వందశాతం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మూడునెలల కార్యకారణ రూపొందించి, ప్రతి గ్రామంలో నిర్దేశిత లక్ష్యాలు వంద శాతం పూర్తి చేయడానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. పెంబి మండలం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఐఐటీ బాసరలో ఐదుగురు విద్యార్థులు సీటు పొందడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. అంగన్వాడీల ద్వారా పిల్లలకు, బాలింతలకు పోషకాహారం అందించాలని,ఐదు సంవత్సరాల లోపు పిల్లలను ఖచ్చితంగా అంగన్వాడీల్లో చేర్పించాలని సిబ్బందిని ఆదేశించారు. స్వయం సంఘాల మహిళలకు శిక్షణలు అందించి,మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని సూచించారు. మండలంలో టెలి మెడిసిన్ సదుపాయా న్ని అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా వందశాతం పూర్తి చేయాలన్నారు. నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ సంపూర్ణత అభియాన్ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ పథకాల లబ్ధిదారులు, స్వయం సంఘాల మహిళలు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందిన తీరును వివరించారు.అంతకుముందు నిర్వహించిన వ్యాసరచన,డ్రాయింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. ఐఐటీ బాసరలో ప్రవేశాలు పొందిన ఐదుగురు విద్యార్థులను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశా రు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో గోవింద్,డీఆర్డీవో విజయలక్ష్మి,డీఈవో రవీందర్ రెడ్డి,డీపీవో శ్రీనివాస్,డీఎంహెచ్ ఓ ధన్‌రాజ్,జిల్లా వ్యవసా య అధికారి అంజిప్రసా,డీడబ్లువో నాగమణి, అధికారులు, ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాల్లో తనిఖీలు

రెండు షాపులపై 6ఏ కేసు నమోదు



ప్రజాపక్షం/మంథని:పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని పలు రేషన్‌దుకాణాల్లో సివిల్ సప్లై అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శనివారం మండలంలోని సూరయ్యపల్లి, గంగాపురి, మైదుపల్లి, గుమ్నూర్ రేషన్ షాప్‌లలో అధికారులు తనిఖీలు చేశారు. స్టాకు, నిల్వ, పంపిణీ అయిన బియ్యం వివరాలను పరిశీలించారు. అయితే గుమ్నూర్ రేషన్ దుకాణంలో పది క్వింటాళ్ల బియ్యం తక్కువగా, మైదుపల్లి రేషన్ షాప్‌లో మూడున్నర క్వింటాళ్ల బియ్యం ఎక్సస్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు ఆయా షాప్‌ల డీలర్‌లపై 6ఏ కేసు నమోదు చేయడం జరిగిందని డీఎస్‌సీఓ ప్రేమ్‌కుమార్ తెలిపారు. పేద ప్రజలకు అందించాల్సిన రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలని, నిర్లక్ష్యం, అక్రమాలు చేసినా సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట సివిల్ సప్లై అధికారులు ఉన్నారు.

## జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.

ప్రజాపక్షం/వేములవాడ : దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో బాబూ జగ్జీవన్ రాం వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగ్జీవన్ రాం చేసిన సేవలు ఈ తరానికి ఒక స్ఫూర్తిగా నిలిచేలా కృషి చేయాలన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలన్నారు. జగ్జీవన్ రాం ఒక గొప్ప సంఘసంస్కర్త, రాజకీయ వేత్త, సమాజంలో అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం కుల రహిత సమాజం కోసం పోరాడిన ఒక గొప్ప పోరాట యోధుడన్నారు. ఎంపిగా, కేంద్ర మంత్రిగా దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిస్సహాయకులకు సహాయం చేయడానికి ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రైతు రుణమాఫీ చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని, అది కూడా ఏకకాలంలో రుణమాఫీ చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఏకకాలంలో రైతులకు 68వేల కోట్లు రుణమాఫీ చేశామని, మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకకాలంలో 2లక్షల రుణమాఫీతో రాష్ట్రంలో 31వేల కోట్లు చేయడం జరుగుతుందన్నారు. రైతు బంధు, రైతు భరోసాగా పేరు మార్చామని, గతంలో గుట్టలకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు బంధు ఇచ్చారని, కానీ ఇప్పుడు నిజమైన రైతులకు ఇస్తామని, దాని కోసం రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసిందన్నారు. రానున్న రోజుల్లో వారి ఆలోచన పూర్తిగా తీసుకుని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తోడ్పడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు



# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

హైకోర్టు జడ్జి సుజోయ్ పాల్ హితవు

న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



ప్రజాపక్షం/నిజామాబాద్ జిల్లా ప్రతినిధి : భవిష్యత్తును అంధకారంగా మారుస్తూ జీవితాన్ని నాశనం చేసే మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు ప్రతిఒక్కరూ దూరంగా ఉండాలని రాష్ట్ర హైకోర్టు జడ్జీ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సుజోయ్ పాల్ హితవు పలికారు. ప్రత్యేకించి ఉజ్వల భవిత కలిగిన విద్యార్థులు మత్తు పదార్థాల వైపు మళ్లకుండా తమ లక్ష్యం దిశగా అకుంఠిత దీక్షతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిర్మూలన అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జస్టిస్ సుజోయ్ పాల్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా, హైకోర్టు జడ్జీ శ్రీసుధ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి పంచాక్షరి, జిల్లా సెషన్స్ జడ్జీ సునీత కుంచాల, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో హైదరాబాద్ జోనల్ డైరెక్టర్ సచిన్ గోర్పడే, సీపీ కల్మేశ్వర్ తదితరులు పాల్గొనగా జస్టిస్ సుజోయ్ పాల్ మాట్లాడారు. తాము చదువుకునే రోజుల్లో విద్యార్థుల ఆత్మహత్యలు ఉండేవి కావని, డ్రగ్స్ అనే పదమే వినిపించేది కాదన్నారు. నేడు అనేక మంది విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటుపడి మానసిక కుంగుబాటుకు లోనవుతూ బలవన్మరణాలకు పాల్పడుతుండటం ఆందోళన కలిగించేలా మారిందన్నారు. అందుబాటులోకి వచ్చిన ఆధునాతన సాంకేతికత, సమాచార విప్లవంతో విజ్ఞాన పరమైన అనేక అంశాలను తెలుసుకునే వెసులుబాటు ఏర్పడిందని, అదేసమయంలో యువత, విద్యార్థులు పెడద్రోవ పట్టేందుకు కూడా ఇవి కారణ భూతంగా నిలుస్తున్నాయని అభిప్రాయపడ్డారు. స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పర్చుకుని నిరంతర కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో గమ్యం దిశగా ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుండే క్రీడలు, వ్యాయామాలు వంటివి ఆచరిస్తే గెలుపోటములను సమానంగా స్వీకరించే మానసిక స్థైర్యం అలవడుతుందన్నారు.హైకోర్టు జడ్జీ పి.శ్రీసుధ మాట్లాడుతూ బాధ్యతల భారం తెలియని నేటి తరం పిల్లలు, చిన్నచిన్న కారణాలకే మానసిక సమతూల్యాన్ని కో ల్పోతున్నారని, అలాంటి వారు ఎంతో సులభంగా డ్రగ్స్ వైపు మొగ్గుచూపుతూ వాటికి బానిసలుగా మారి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నా రు. ప్రతిఒక్కరూ మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉంటూ తమను తాము పరిరక్షించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావా లు వాటికి దూ రంగా ఉండేందుకు అనుసరించాల్సిన పద్ధతులు, డ్రగ్స్ వినియోగం, వాటిని కలిగి ఉండటంతో ఎదుర్కొవల్సి వచ్చే శిక్షలు తదితర అంశాలపై నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో హైదరాబాద్ జోనల్ డైరెక్టర్ సచిన్ గోర్పడే పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సవివరంగా తెలియజేశారు. డ్రగ్స్ శారీరక, మానసిక దౌర్భల్యతను కలిగించడమే కాకుండా సమాజానికి కూడా ఎంతో హానికరంగా మారాయన్నారు. కాగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక కార్యక్రమాలపై జిల్లా జడ్జీ సునీత కుంచాల వివరించారు. ఈ సదస్సులో న్యాయాధికారులు వివిధ పాఠశాల, కళాశాలల విద్యార్థులు ఆయా శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి



ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ ప్రతినిధి : టిజిఎస్ ఆర్‌టిసిలో పనిచేస్తున్న ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లకు వేతనాలు పెంచి ఇతర సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఈ నెల 10వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని ఎఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ డిమాండ్ చేశారు. శనివారం ఓనర్స్ అసోసియేషన్, యూనియన్ నాయకుల మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయని తెలిపారు. చర్చలు విఫలం కావడంతో డిపో మేనేజర్‌కు ఈనెల 10నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని సమ్మె నోటీస్ ఇచ్చారు. ఆర్‌టిసిలో పనిచేస్తున్న ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లను ఆర్‌టిసి యాజమాన్యం, ప్రభుత్వం శ్రమ దోపిడికి గురిచేస్తుందని, కనీస వేతనం 32 వేలు, ఇఎస్ఐ,పిఎఫ్, బోనస్ సమస్యను పరిష్కరించాలని అన్నారు. ఆసిఫాబాద్ డిపోలో సుమారుగా గత 15 సంవత్సరాల నుంచి ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్లుగా పనిచేస్తూ చాలీచాలని వేతనాలు తీసుకుంటూ డిపో అభివృద్ధి చెందడంలోనూకీలకపాత్ర పోషిస్తున్న కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు.ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మిక కుటుంబ సభ్యులందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్య సదుపాయం అందించాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిసి ప్రైవేట్ బస్ డ్రైవర్స్ యూనియన్ (ఎఐటియూసి) ఆసిఫాబాద్ డిపో అధ్యక్షుడు మధుసూదన్, ఉపాధ్యక్షుడు అయిల్లా భాస్కర్, ప్రధాన కార్యదర్శి షెఫీ, జాయింట్ సెక్రటరీ తేజ, విజయ్, కోశాధికారి సాయి కృష్ణ, కార్మికులు, విజయ కుమార్, తిరుపతి,హైమద్, వినోద్, ప్రకాష్, బాలకృష్ణ, గణేష్, నగేష్, శంకర్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతికి జగ్జీవన్ కృషి



ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి : దళితుల అభ్యున్నతికి బాబు జగ్జీవన్‌రాం ఎనలేని కృషి చేశారని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. శనివారం హన్మకొండ బల సముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో డీహెచ్‌పిఎస్ ధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రాం 39వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రాం దేశానికి తొలి దళిత ఉప ప్రధానిగ పనిచేసి సేవలు అందించారని, దళిత హక్కుల కోసం తపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రొంటాల దేవా, నాయకులు జక్కు రాజు గౌడ్, స్టాలిన్, కుంట పద్మ దతదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి



ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి: పజా వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి డిమాండ్ చేశారు. మండల ముఖ్యకార్యకర్తల సమావేశం ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని భారతీయ సురక్ష సైదంగా ఎవిడియోంట్స్ చట్టాన్ని ప్రదేశ భారతదేశ సాక్షా సహిత డిఏస్సీ యూఏగా పేరు మార్చి వ్యక్తి స్వేచ్ఛను హక్కును కాలరాస్తున్న దానిని ప్రతిపక్షాలు ఉభయ సభలనుండి బహిష్కరించి ఆ చట్టాలను అమోదించడం అప్రజాస్వామిక మన్నారు. మీదిడి అశోక్, సిపిఐజిల్లాసహాయకార్యదర్శి ఎస్‌కే భాష్మియా, మండల కార్యదర్శి బూస రవీందర్, మండల సహాయ కార్యదర్శి గుండె బద్రి, కుమార్, పరికరాల రమేష్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## 15 ఎకరాలున్నా..రైతుభరోసా ఇవ్వాలి



ప్రజాపక్షం/మోత్కూర్ : రాష్ట్ర ప్రభుత్వం 15 ఎకరాలు కలిగిన రైతులకు, కౌలు రైతులకు రైతు భరోసా అందించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ మోత్కూర్ మండల కౌన్సిల్ సమావేశం మొగుళ్ళ శేఖర్ రెడ్డి అధ్యక్షతన కెఆర్ భవన్‌లో జరిగింది. ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూప్రభుత్వం 15 ఎకరాల వర కు రైతు, కౌలు రైతులను గుర్తించి రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వానా కాలము వ్యవసాయ సీజన్ ప్రారంభమై నెల గడుస్తున్నా ఇంకా జమ చేయకుండా రైతుల అభిప్రాయాల సేకరణ పేరుతో ఆలస్యం చేయడం తగదన్నారు. అన్ని గ్రామాలలో సిపిఐ గ్రామ శాఖలసమావేశాలు పిఐ అనుబంధ సంస్థ ప్రజా సంఘాల సమావేశాలు జరిపి, ప్రజా సంఘాలను బలోపేతం చేసి, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేయాలని పిలుపునిచ్చారు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాలదామోదర్‌రెడ్డి, చేనేత సంఘం రాష్ట్ర కార్యదర్శి పాషికంటి లక్ష్మీ నరసయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమని హరిచంద్ర, సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ గీతా పనివాళ్ల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు పుష్పాక నరసింహ, పట్టణ కార్యదర్శి పులకర మల్లేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జిట్టా రాములు, శాఖ కార్యదర్శులు ఎండి అబ్బా సాలి, వల్లపు అంతయ్య, శాతరాజు సత్తయ్య, దొండ రాములు తదితరులు ఉన్నారు.

## వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చు



ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్ : నూతన భారత న్యాయ చట్టాలపై మండల పరిధిలోని వికాస ఫార్మసి కళాశాల విద్యార్థులకు శనివారం మహిళ శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రాల ఆధ్వర్యంలో సంయుక్తంగా అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. జిల్లా సివిల్ జడ్జి, చీఫ్ జ్యూడిషల్ మెజిస్ట్రేట్, జిల్లా న్యాయ సంస్థ సెక్రటరి శ్రీవాణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె సురేష్ మాట్లాడారు. భారత న్యాయ సంహిత గురించి మహిళలకు ఉచిత న్యాయ సహాయం చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండా ఇంటి నుండే ఈమెయిల్, వాట్సాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చన్నారు. యాంటి ర్యాగింగ్ చట్టం, ద్విచక్రవాహనాలపై ముగ్గురు ప్రయాణిస్తే విధించే శిక్షల గురించి విద్యార్థులకు వివరించారు.లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సత్యనారాయణ పిళ్లై, బొల్లెద్దు వెంకటరత్నం, పి వాణి పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణ అడ్డుకుంటేనే సింగరేణికి మనుగడ

## వామపక్ష, కార్మిక సంఘాల ర్యాలీలు,దీక్షలు



కొత్తగూడెంలో..



జయశంకర్‌భూపాలపల్లిలో..



నిర్మల్/ఆదిలాబాద్‌లో..

ప్రజాపక్షం/కొత్తగూడెం : బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను అడ్డుకుంటేనే సింగరేణి సంస్థ మనుగడ ఉంటుందని, కోల్ బెల్ట్ ప్రాంతాల యువతకు ఉపాది అవకాశాలు లభిస్తాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్ పాషా, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. తెలంగాణలోని శ్రావణపల్లి బొగ్గుబ్లాకుతోపాటు ఇతర బొగ్గుబ్లాకులను వేలం వేసేందుకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు జరపతలపెట్టిన రిలే నిరాహారదీక్ష శిభిరాన్ని శనివారం వారు ప్రారంభించి మాట్లాడారు. మోడీ ప్రభుత్వం దేశ సంపదను కుబేరులకు కట్టబెట్టి మరింత కుబేరులను చేసే చర్యలకు పాల్పడుతోందని, ఇది పరోక్షంగా ఆర్థిక నేరానికి పాల్పడటమేనన్నారు. ప్రజలకు చెందాల్సిన బొగ్గు నిక్షేపాలు బడాబాబులకు కట్టబేడతామంటే చూస్తూ ఊరుకోబోమని, ప్రజా ఉద్యమాలతో మోడీకి కంటిమీద కునుకులేకుండా చేస్తామని హెచ్చరించారు. బొగ్గు వెలికితీతలో సుధీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థను కాదని లాభాల కోసం పనిచేసే ప్రభుత్వేతర ప్రైవేటు సంస్థలకు బొగ్గుబ్లాకులను అప్పగించడం పరోక్షంగా సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసే చర్యల్లో భాగమేనని, తెలంగాణ ప్రజలు, తెలంగాణ పరిశ్రమలంటే కేంద్రానికి నిర్లక్ష్యమెందుకో సమాదానం చెప్పాలన్నారు. సింగరేణి సంస్థను పరిరక్షించుకునే భాద్యత తెలంగాణ సమాజంపై ఉందని, అందుకోసం విపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు చేపట్టబోయే ఆందోలన, పోరాటాల్లో కలిసి రావాలని పిలుపునిచ్చారు. బొగ్గుగనుల వేలం పాటను నిరసిస్తూ చేపట్టిన వారం రోజుల నిరసన దీక్షలు విజయవంతం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దమ్మాలపాటి శేషయ్య, వంగా వెంకట్, జి.వీరస్వామి, వి.మల్లికార్జున్‌రావు, ఎస్.వి.రమణమూర్తి, జె.గట్టయ్య, రాము, కిష్టాపర్, సందె బోయిన శ్రీనివాస్, ఎస్.నాగేశ్వర్‌రావు, చంద్రయ్య, బండారు మల్లయ్య, నాగయ్య, భూక్య దస్రు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, గోపి కృష్ణ, టి.లక్ష్మి నారాయణ, నూనావత్ గోవిందు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకులను కార్పొరేట్ కంపెనీలకు వేలం వేయకుండా సింగరేణి సంస్థకే కేటాయించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం కేంద్ర ప్రభు త్వం సింగరేణి బొగ్గు గనుల వేలం వేయడాన్ని నిరసిస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిఎం కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై దీక్షా శిబిరంలో కార్మికులకు దండలు వేసి దీక్షలను ప్రారంభించారు. మొదటి రోజులో భాగంగా భూపాలపల్లి ఏరియా కేటీకే వన్ ఇంక్లైన్ ఫిట్ కమిటీనాయకులు,కార్మికులు దీక్షలో పాల్గొన్నారు. రాజ్‌కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం జాతీయ సంపదలైన 60 బొగ్గు బొగ్గు బ్లాకులను కార్పోరేట్ కంపెనీలకు వేలం వేయడానికి నిర్ణయించిందని అం దులో భాగంగానే తెలంగాణ నుండి శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ ను కూడా వేలం వేయడం జరుగుతుందని, శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ ను సింగరేణి సంస్థకే కేటాయించాలని కోరారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ముందు, అంబేద్కర్ సెంటర్లో పెద్ద ఎత్తున ఇప్పటికే ర్యాలీ నిర్వహించడం జరిగిందని, ఈరోజు జిఎం కార్యాలయం ముందు రిలే దీక్షలు చేయడం జరుగుతుందని, ఈ నెల 12 వరకు ఈ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని అన్నారు. ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, విజేందర్, నూకల చంద్రమౌళి జి శ్రీనివాస్ క్యాథరాజు సతీష్ సుమారు వందమంది కార్మికులు పాల్గొన్నారు.

**నిర్మల్/అదిలాబాద్:** ఏఐటియుసి, సిఐటియు, ఇఫ్టూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆదిలాబాద్ బస్టాండ్ వద్ద సింగరేణి గనులు ప్రైవేట్ పరం చేయకుండా సింగరేణికే కేటాయించాలని పెద్ద ఎత్తున రాస్తా రోకో నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.విలాస్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సింగరేణి ప్రైవేటికరణకు వ్యతిరేకంగా ఈ నెల 5నుండి18వరకు ఉద్యమం చేయాలనీ కార్మిక సంఘాల నిర్ణయంలో మేరకు, సింగరేణి ప్రాంతంలోని బొగ్గు బావులను సింగరేణిని కే కేటాయించాలని, భూపాలపల్లి, గోలేటి, మణుగూరు,మాదారం గనులను సింగరేణి కే కేటాయించాలన్నారు. అదేవిధంగా కొత్తగూడెంలోనిపెనగాడా ఇల్లందు లోని గుండాల మైన్స్‌ని వేలం వేయరాదాని అన్నారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్రా దేవేందర్,ఉప ప్రధాన కార్యదర్శి గజేంగుల రాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నామోళ్ల కిరణ్, ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి వేంకట నారాయణ,ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టేది చెస్

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: భారత యువ చెస్ సంచలనం గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానందను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని చెస్ టోర్నమెంటులో రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. శనివారం తిమ్మాపూర్ మండలం అలుగునూరు గ్రామంలోని లక్ష్మీ నరసింహ గార్డెన్‌లో జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ ఓపెన్ అండ్ యూ13 చెస్ టోర్నమెంట్‌ను కలెక్టర్ ప్రారంభించారు. సమావేశంలో మాట్లాడుతూ చెస్ ఆట మేధస్సుకు పదును పెడుతుందని, ఏకాగ్రత, మేధాశక్తి పెరగడానికి దోహదపడుతుందని తెలిపారు. చెస్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద, అతని సోదరి వైశాలి చెస్ రంగంలో రాణిస్తూ భారతదేశ కీర్తిని చాటి చెబుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు ఏ రంగంపై ఆసక్తి ఉంటుందో ఆ రంగంపై తల్లిదండ్రులు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. దివ్యాంగులతో పాటు అనారోగ్యం బారిన పడిన వారు చెస్ ఆడితే ఉత్తేజం, ఉల్లాసం కలుగుతుందన్నారు. ఏదైనా చిన్నప్పటి నుంచి నేర్చుకుంటేనే అలవడుతుందని చెప్పారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి చెస్ టోర్నమెంటును కలెక్టర్ ప్రారంభించారు. టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్‌రెడ్డి, సంగెం లక్ష్మణ్‌రావు, కార్పొరేటర్ కమల్జిత్ కౌర్, తహసీల్దార్ కనకయ్య, జీనియస్ చెస్ అకాడమీ టోర్నమెంట్ డైరెక్టర్ కంకటి అనూప్, ఫౌండర్ కంకటి కనకయ్య ఉన్నారు.

## నీటి సంపులో పడి రైతు మృతి

ప్రజాపక్షం/జగదేవ్‌పూర్: ప్రమాదవశాత్తు వ్యవసాయ పోలం వద్ద నీటి సంపులో పడి ఓ యువ రైతు మృతి చెందిన సంఘటన జగదేవ్‌పూర్ మండలం పరిధిలోని బస్వాపూర్‌లో చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బస్వరాజు యాదగిరి(50) అనే రైతు తన వ్యవసాయ బావి వద్ద ఉన్న సంపులోకి దిగి కరెంటు మోటారును సరి చేస్తుండగా ప్రమాద వశాత్తు కాలు జారి సంపులో పడిపోయినట్లు పేర్కొన్నారు.నీటిలో మునిగిపోయాడు. అతని భార్య రైతుల సహాయంతో ఆసుపత్రికి తరలిస్తుండగా యాదగిరి మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకోని శవ పంచనామా నిర్వహించి పోస్టు మార్టం కోసం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా మండల రజక సంఘం అధ్యక్షులు రాచమల్ల ఏల్లేష్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు శనివారం గ్రామంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

## నయీమ్ ఖాతాలో తమ భూములు వేయడం దారుణం

### 30 మంది భువనగిరి రైతులు ఆవేదన

ప్రజాపక్షం/హైదరాబాద్: గ్యాంగ్ స్టార్ నయీమ్ భూముల సీజింగ్ వ్యవహారంలో కొండ నాల్కకు మందేస్తే ఉన్న నాలిక ఊడినట్లు ఉంది మన అధికారుల నయీమ్ భూములు సీజింగ్‌లో పొరపాటున రైతుల భూములు కూడా సీజింగ్ లీస్టులో చేరడంతో బాధితులు లబోదిబో మంటున్నారు. ఏళ్లు గడుస్తున్నా వారి భూములు సీజింగ్ నుంచి విడుదల చేయకపోవడంపై రైతులు మండిపడుతున్నారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. భువనగిరి యాదాద్రి జిల్లా భువనగిరి మండలం, భువనగిరి గ్రామం సర్వే నెంబర్ 764 లో నయీమ్‌కు చెందిన ఎకర వ్యవసాయ భూమిని అప్పట్లో అధికారులు సీజ్ చేశారు. ధరణి వెబ్‌సైట్ వచ్చిన తరువాత అందులో సర్వే నెంబర్ 764లో ఉన్న నయీమ్‌కు చెందిన ఎరక భూమితో పాటు అదే సర్వే నెంబర్‌తో ఉన్న ఇతర రైతుల భూములను కూడా నిషేధిత జాబితాలో చేర్చారు. అయితే ధరణి వెబ్‌సైట్‌లో నయీమ్‌కు చెందిన ఎరక భూమిని మాత్రమే నిషేధిత జాబితాలో చేర్చాల్సి ఉంది.ధరణిలో సాంకేతిక లోపంతో అదే సర్వే నెంబర్ కింద ఉన్న 30 మంది రైతుల భూములు కూడా నిషేధిత జాబితాలోకి చేరాయి. దీంతో రైతులకు పాస్‌బుక్‌లు రాలేదు. భూములు అమ్మాలన్నా, రైతు బందు తీసుకోవాలన్న 30 మంది రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలంటూ బాధిత రైతులు పలు మార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా వారి సమస్య పరిష్కారం కాలేదు. దీంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. సదరు బాధిత రైతులు నయీమ్‌కు చెందిన భూములను మాత్రమే నిషేధిత జాబితాలో పెట్టి, తమ భూములను విడుదల చేయాలని, అందరి రైతుల మాదిరిగానే తమకు కూడా పట్టా పుస్తకాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## నాయకులతో కాదు.. నిరుద్యోగులతో చర్చించాలి

### యువజన, విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ డిమాండ్



ప్రజాపక్షం/హైదరాబాద్ : నిరుద్యోగుల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్చించాల్సింది కాంగ్రెస్ నాయకులతో కాదని, నిరుద్యోగులతో మాట్లాడాలని యువజన, విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మీడియా సమావేశంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వలి ఉల్లా ఖాద్రి, ధర్మేంద్ర, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్టా లక్ష్మణ్, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్, పిడిఎస్‌యు జాతీయ నాయకులు ఎస్. నాగేశ్వర రావు, రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనకంటి వెంకటేష్, ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.ఎల్ మూర్తి, తాళ్ల నాగరాజు, పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు పి. మహేష్, పి.వై.ఎల్ నాయకులు మాట్లాడారు. డిఎస్సి, గ్రూప్ అభ్యర్థులు గత 3వారాలుగా ఆందోళన చేస్తుంటే సిఎం రేవంత్‌రెడ్డి వారితో చర్చించకుండా కాంగ్రెస్ విద్యార్థి, యువజన నాయకులతోనే మాట్లాడడం సరికాదని వామపక్ష విద్యార్థి నాయకులు అన్నారు. హాస్టల్ వార్డెన్ పరీక్షలు రాసిన కొద్ది రోజులకే డిఎస్సి ఉండడం, అలాగే డిఎస్సి, గ్రూప్ 2 పరీక్షలకు సైతం తక్కువ సమయం ఉండడంతో పరీక్షలకుప్రిపేర్ అయ్యే అవకాశం లేనందున అభ్యర్థులు ఆం దోళన చెందుతున్నారన్నారు.పరీక్ష పరీక్షకు మధ్య కనీసం 45 రోజులనైనా పొడిగించాలని వారు కోరారు. అదేవిధంగా పోస్టులు పెంచిన తర్వాతనే పరీక్షలు నిర్వహించాలని డిఎస్సి, గ్రూప్స్ అభ్యర్థులు బలంగా కోరుకుంటున్నారని వారు తెలిపారు. దీనిపై అభ్యర్థులు భయాందోళనలకు గురవుతున్న తరుణంలో సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే స్పందించాలన్నారు. నిరుద్యోగులు, అన్ని విద్యార్థి,యువజన సంఘాల నాయకులతోచర్చించకుండా కాంగ్రెస్ అనుబంధం విద్యార్థి యువజన సంఘాల నాయకులతోనే మాట్లాడడం సమస్య కొలిక్కి రాదన్నారు. బాధిత అభ్యర్థులతో పిలిచి చర్చించాలని,అభ్యర్థుల భయాందోళనపై సీఎం స్పష్టతనివ్వాలని కోరారు. ఉద్యోగ క్యాలండర్ ను విడుదల చేయాలని, లేనియెడల వామ పక్ష విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎఐవైఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్, పివైఎల్ గ్రేట్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.రవి కుమార్, బి.ఎస్ కృష్ణ, డివైఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు జావిద్, హష్మీ, పి.వై.ఎల్ నాయకులు నాగరాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ యుజి కౌన్సెలింగ్ వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవడం గమనార్హం. కొన్ని కొత్త వైద్య కళాశాలకు అనుమతుల ఇస్తూ లేఖలను జారీ చేసే ప్రక్రియ కొనసాగుతుందని, అనుమతులు లభిస్తే మరికొన్ని సీట్లు పెరిగే అవకాశాలున్నాయని వర్గాలు చెప్పాయి. అమనుమతులు ప్రక్రియ ముగియగానే కౌన్సెలింగ్‌కు కొత్త తేదీలను ప్రకటించవచ్చని తెలిపాయి. ఈ నెలాఖరు నాటికి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశాలున్నాయని స్పష్టం చేశాయి. కాగా, ఈ ఏడాది మే 5వ తేదీన దేశవ్యాప్తంగా నీట్ యుజి 2024 పరీక్ష నిర్వహించారు. అయితే పరీక్ష పేపర్ లీక్ కావడంతో పాటు పరీక్ష నిర్వహణలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు వార్తలు రావడంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. ఫలితాల్లో ఏకంగా 67 మందికి జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు రావడంపైనా పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. నీట్ అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం, ఒఎంఆర్ షీట్లు అందకపోవడం, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు సహా నీట్‌ను రద్దు చేయాలన్న డిమాండ్లతో సుప్రీంకోర్టులో దాదాపు 26 పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై గతంలో విచారణ జరిపిన న్యాయస్థానం.. కౌన్సెలింగ్ వాయిదా వేయాలన్న పిటిషనర్ల అభ్యర్థులను తోసిపుచ్చింది. మరోవైపు, సుప్రీం ఆదేశాల మేరకు ఇటీవల గ్రేస్ మార్కులు కలిపిన విద్యార్థులకు మళ్లీ పరీక్ష నిర్వహించి సవరించిన నీట్ ర్యాంకుల జాబితాను ఎన్‌టిఎ విడుదల చేసింది. ఈ క్రమంలోనే అక్రమాల ఆరోపణలపై కేంద్రం, ఎన్‌టిఎ శుక్రవారం సర్వోన్నత న్యాయస్థానానికి అఫిడవిట్లు సమర్పించాయి. నీట్ యుజి పరీక్షను రద్దు చేయడం వల్ల నిజాయతీ కలిగిన లక్షల మంది అభ్యర్థులు నష్టపోతారని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు రుజువులు లేనప్పుడు ఆ చర్య చేపట్టడం హేతుబద్ధం కాదని స్పష్టం చేసింది. ఈ పిటిషన్లపై జులై 8న తదుపరి విచారణ జరగనుంది. ఈ పరిణామాల వేళ కౌన్సెలింగ్‌ను వాయిదా వేయడం గమనార్హం.

## మట్టికరిపిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కచ్చితంగా ఓడిస్తామన్నారు. పార్లమెంట్‌లో తాను నాన్ బయాలాజికల్ ప్రధానిని అని, దేవుడితో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయని మోదీ చెప్పారని,అయితే ఆయనకు దేవుడితో సంబంధాలుంటే అయోధ్యలో బిజెపి ఎలా ఓడిపోయిందని రాహుల్ ప్రశ్నించారు. మోదీ అయోధ్య నుండి పోటీ చేయాలనుకున్నారని,అయితే తాను ఓడిపోతానని, రాజకీయ జీవితం ముగుస్తుందని సర్వేయర్లు అతనికి సలహా ఇచ్చారన్నారు. అందువల్లే ఆయన పోటీ చేయలేదన్నారు. మళ్లీ వారణాసిని ఎంచుకున్నారని, అయితే అక్కడ మనం కొన్ని తప్పులు చేశామని, లేకుంటే అక్కడ కూడా ఆయనను ఓటమి పోలయ్యేవారన్నారు. విమానాశ్రయ నిర్మాణం పేరుతో అయోధ్యలోని సామాన్యుల భూములను కొల్లగొట్టారని, ఎంతో మంది తమ విలువైన స్థలాలు కోల్పోయారని, రామమందిర ప్రారంభోత్సవానికి దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖులను, ధనవంతులను ఆహ్వానించిన కేంద్రం.. స్థానికులను మాత్రం పిలవలేదని విమర్శించారు. ఇటీవల రాజ్‌కోట్‌లోని గేమ్‌జోన్‌లో అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను రాహుల్ పరామర్శించారు.

## తిరుమల దర్శనానికి సిఫార్సు లేఖలకు ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజాపక్షం/హైదరాబాద్ : తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి దర్శనం కోసం వెళ్ళే భక్తుల సౌకర్యార్థం తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిందిగా ముఖ్యమంత్రులు భేటీలో ప్రస్తావించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఆయన శనివారం సిఎంకు లేఖ రాశారు.భక్తులకు వసతితో పాటు దర్శనం కోసం తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను టిటిడి అధికారులు ప్రాధాన్యం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుయుకు విజ్ఞప్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని మంత్రి తుమ్మల లేఖలో కోరారు.

## తహసీల్దార్లను బదిలీ చేయండి



ప్రజాపక్షం/హైదరాబాద్: శాసనసభ, లోక్‌సభ ఎన్నికల ముందు దూర ప్రాంతాలకు బదిలీ అయిన తహశీల్దార్లను పూర్వ జిల్లాలకు తిరిగి బదిలీ చేయాలని తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టిజిటిఎ) సిసిఎల్ఎ నవీన్ మిట్టల్‌ను విజ్ఞప్తి చేసింది. సాధారణ బదిలీలపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధాన్ని ఎత్తివేస్తూ కనీసం రెండేళ్లుగా ఒకే వద్ద పని చేస్తున్న వారిని బదిలీ చేయాలనే నిబంధన నేపథ్యంలో ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహశిల్దార్లకు అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. టిజిటిఎ అధ్యక్షుడు ఎస్.రాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు రమేష్ పాక, అరేటి రాజేశ్వర్, సెక్రెటరీ జనరల్ ఫూల్ సింగ్.చౌహాన్,కోశాధికారి శ్రీనివాస్ శంకర్, మహిళా విభాగం అధ్యక్షురాలు రాధ తదితరుల ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో సిసిఎల్ఎ నవీన్‌మిట్టల్‌ను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన తహశీల్దార్లకు ప్రస్తుత సాధారణ బదిలీలలో అర్హ త లేకుండాపోయిందని వారు నవీన్ మిట్టల్ దృష్టికి తీసుకెళ్లారు. రెండేళ్లు ఒకే చోట పని చేస్తున్న వారికే బదిలీలకు అర్హులనే నిబంధనల నుంచి తహశీల్దార్లకు ప్రత్యేక మినహాయింపు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. దూర ప్రాంతాల్లో పని చేస్తూ ఇబ్బంది పడుతున్న తహశీల్దార్లను తిరిగి పూర్వ జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు. 2009 నుంచి ప్రతి ఎన్నికల సమయంలోనూ బదిలీ అయిన తహశీల్దార్లను ఎన్నికలు పూర్తయిన తర్వాత వారిని తిరిగి పూర్వ జిల్లాలకు బదిలీ చేశారని, ఇప్పుడు కూడా అలాగే బదిలీ చేయాలని వారు కోరారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Baddam Yella Reddy Bhavan, Ganesh Nagar, KARIMNAGAR - 505001 Telangana State. RNI TELTEL /2018/76746, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com



## పాలమూరు విద్యార్థినికి డాక్టరేట్

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** మహబూబ్‌నగర్ పట్టణంలోని గోల్డ్ పార్కు కాలనీకి చెందిన మద్దూర్ స్వాతి డాక్టరేట్ పొందారు. హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో కెమిస్ట్రీ విభాగంలో పలు అంశాలలో పరిశోధనలు చేపట్టారు. ఈ అంశంలో ప్రత్యేకించి ప్రత్యేక పరిశోధనలు చేపట్టడంతో మద్దూరు స్వాతి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ పట్టాను పొందారు. ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకుడు శివరాజ్ ఆధ్వర్యంలో స్వాతి పరిశోధనలు చేపట్టారు. కెమిస్ట్రీ విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి మద్దూరు స్వాతి డాక్టరేట్ పట్టాను పొందడం పై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## పాఠశాల, ప్రజాసమస్యలను తీర్చండి

### జిల్లా కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం/మావనపాడు :** జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండలం, జల్లాపురం రగామం ఈ గ్రామానికి సంబంధించిన కొన్ని సమస్యలు విద్య, వైద్యం, వ్యవసాయం , రవాణా, నిరుద్యోగ సమస్యలతో పాటు గవర్నమెంట్ ప్రభుత్వ అఫిషియల్ నోటిఫికేషన్ విద్య అర్హతతో కూడిన నూతన రేషన్ డీలర్ల నియామకం ఏర్పాటు చేయ్యాలని కోరుతూ అలాగే ఈ గ్రామానికి గద్వాల జిల్లా నుండి జల్లాపురం గ్రామానికి బస్సు సౌకర్యం అగిపోయింది. మళ్లీ రవాణా సౌకార్యలు కల్పించాలని కోరుతూ గ్రామంలో చదువుకున్న వారికి ఉద్యోగాలు లేక లేబర్ కూలీ పని చేసుకుంటున్నారు. ఎలాంటి ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగులుగా ఉన్నారు. వీరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతు గ్రామంలో వికలాంగుల, వితంతువుల , వృద్యాప్య ఒంటరి మహిళా పెన్షన్ కొత్తవి మధ్యలో ఆగిపోయిన పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తూ గ్రామంలో ఉండే రైతన్నలు వర్షాకాలంలో వారి పంట పొలాలకు విత్తనాలను, మిరపనార్లను కూలీలను ఫెర్టిలైజర్ బస్తాలను ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ల ద్వారా తీసుకుపోవాలన్న అత్యవసర పరిస్తితుల్లో రాత్రి పగలు ఒంటరిగా పంట పొలానికి నడుచుకుంటూ వెళ్లాలి అనుకున్న పెద్దపెద్ద బురద గుంతలు ఉండటంతో పొలాలకు వెళ్లలేని పరిస్థితులు కావునా ఇట్టి నక్ష రోడ్లకు బీటీ రోడ్లు వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, లక్కిరెడ్డి, కర్ణసింహరెడ్డి, సామజిక ఆర్టీఐ కార్యకర్తలు శాంతకుమార్, లక్ష్మి నారాయణ,నజీర్, భాష తదితరులు ఉన్నారు.



## కృష్ణ యాదవ్‌కు పరామర్శ

**ప్రజాపక్షం/జడ్చర్ల :** బిసి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ తండ్రి గత రెండు రోజు ల క్రితం మరణించారు. విషయం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ జడ్చర్ల మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామంలోని కృష్ణయాదవ్ నివాసానికి చేరుకుని బూర్గుపల్లి కృష్ణయాదవ్ ను మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ పరామర్శించారు.



## ప్రజాపాలన దరఖాస్తులో తప్పులు సవరణను సరిదిద్దుకోండి

**ప్రజాపక్షం/బాలానగర్ :** గత జనవరి నెలలో ప్రజాపాలన పథకాలకు సంబంధించిన దరఖాస్తులో దొరిలిన తప్పులను సరిదిద్దుకునేందుకు మరొకసారి అవకాశం కల్పించబడిందని, దీనిని సంబంధిత అర్జీదారులు సద్వినియోగం చేసుకోవాలని బాలానగర్ ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ రాజశేఖర్ పటేల్ పిలుపునిచ్చారు. శనివారం ఈ మేరకు ఆయన ప్రజాపాలనకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మాట్లాడారు. ప్రజాపాలన దరఖాస్తు , ఫోన్, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, గ్యాస్ బాండ్, కరెంటు బిల్లు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా ఎల్‌పిజి గ్యాస్ కస్టమర్ ఐడి, కన్జ్యూమర్ నెంబర్ మ్యాచ్ అయితేనే గ్యాస్ సబ్సిడీ మ్యాచ్ అవుతోందన్నారు. కస్టమర్ ఐడి, వినియోగదారు నెంబరు సంబందిత గ్యాస్ కంపెనీ వారి వద్ద విడిగా రాయించుకుని రావాలన్నారు. ప్రజాపాలన ఇచ్చిన ఆధార్‌కార్డు, రేషన్ కార్డు మ్యాచ్ అయినాక సంబంధిత ఫోన్‌కు ఓటిపి వస్తుందని, ఫోన్ తప్పక కావాలని, మరిన్ని సందేహాలకు ఎంపీడీవో కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలని ఆయన సూచించారు.



## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం / పాన్‌గల్ :** మండల పరిధిలోని చింతకుంట గ్రామానికి చెందిన మండ్ల ఆంజనేయులుకు శస్త్ర చికిత్స జరగడంతో బాధితుడిని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పరామర్శించారు. కొత్తపేట మాజీ సర్పంచ్ , బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు గద్వాల రమేష్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతరం దావుత్ ఖాన్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ నాగేష్ నాయుడు , నాయనమ్మ కొంకల నాగమ్మ మృతి చెందడంతో మృతురాలి కుటుంబ సభ్యులను, చిక్కెపల్లి గ్రామ మాజీ వార్డు సభ్యులు బోయ కృష్ణయ్య ఇటీవల గుండె పోటుతో మృతి చెందాడు. మృతుల కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ ఎస్ పార్టీ నాయకులు వెంకటయ్య నాయుడు, గోపాల్ రెడ్డి, రంగాపురం శివారెడ్డి, రాజేష్ రెడ్డి, బాలస్వామియాదవ్ , భాస్కర్ రెడ్డి, తిలకేశ్ గౌడ్ , నర్సింహ, ప్రవీణ్‌రెడ్డి, రాంబాబునాయక్ , నవీన్‌రెడ్డి, శ్రీనివాసులు, రాంబాబు, అశోక్ , స్వామి, రాములు, వెంకట్రాములు, ధర్మారెడ్డి తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి కలిసి పని చేస్తాం

## కోమటిరెడ్డి బ్రదర్స్‌ను కలిసిన తెలంగాణ పారిశ్రామిక వేత్తల సమాఖ్య



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** తెలంగాణలో పారిశ్రామిక అభివృద్ధికి నూతన ప్రభుత్వంతో కలిసి పని చేస్తామని తెలంగాణ పారిశ్రామిక వేత్తల సమాఖ్య (టిఐఎఫ్) రాష్ట్ర రోడ్లు, భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, మునుగోడు ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి వివరించింది. పలు పారిశ్రామిక సంఘాల అధ్యక్షులు, నాయకులు పలువురు పారిశ్రామికవేత్తలు కోమటిరెడ్డి బ్రదర్స్‌తో హైదరాబాదులో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన కోమటిరెడ్డి సోదరులకు పారిశ్రామిక వేత్తలు అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌కు తూర్పు వైపున ఉన్న యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, నల్లగొండ జిల్లాల పరిధిలో నూతన పారిశ్రామిక వాడల ఏర్పాటుకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని, ఆ దిశగా ప్రభుత్వంతో కలిసి కొత్త పారిశ్రామిక వాడల ఏర్పాటుకు తమ సహకారం అందిస్తామని తెలంగాణ పారిశ్రామికవేత్తల సమాఖ్య తెలిపింది. అదేవిధంగా ప్రస్తుతం హైదరాబాద్‌విజయవాడ జాతీయ రహదారిపై దండుమల్కాపూర్ వద్ద ఇప్పటికే ఏర్పాటైన టిఫ్ ఎంఎస్‌ఎంఇ గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ వద్ద వీలైనంత త్వరగా ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ ను నిర్మించాల్సిన అవసరం ఉందని మంత్రి కోమటిరెడ్డికి తెలంగాణ పారిశ్రామిక వేత్తల సమాఖ్య తెలిపింది. ఈ ప్రాంతంలో 1855 ఎకరాల విస్తీర్ణంలో పారిశ్రామిక ప్రాంతం విస్తరించనుందని, ఇప్పటికే 552 ఎకరాల్లో టిఫ్ గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు అయిందని, ఫుడ్ పార్క్, భారత్ పెట్రోలియం బాట్లింగ్ ప్లాంట్, టాయ్స్ పార్క్, ప్లగ్ అండ్ ప్లే పార్క్ లు అభివృద్ధి పనులను ప్రారంభించాయని, ఫలితంగా ఈ ప్రాంతంలో 6675 కోట్ల పెట్టుబడులతో 1500 పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. దీంతో 45 వేల మంది ప్రత్యంక్షంగా 35 వేల మందికి పరోక్షంగా ఉపాధి పొందుతారని టిఫ్ తెలిపింది. ఈ పారిశ్రామిక జోన్ వాళ్ళ తీవ్రమైన రద్దీ ఏర్పడుతుందని సమీపంలోని ఆందోల్ మైసమ్మ గుడి వద్ద కూడా ఏర్పడే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆ ప్రాంతంలో జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఫ్లైఓవర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సిందిగా తెలంగాణ పారిశ్రామికవేత్తల సమాఖ్య మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , స్థానిక శాసన సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలను కోరింది. ఈ సమావేశంలో టిఫ్ రాష్ట్ర అధ్యక్షులు సుధీర్ రెడ్డి, సీనియర్ జాయింట్ సెక్రెటరీ గోపాల్ రావు, చౌటుప్పల్ జడ్‌పిటిసి ప్రభాకర్ రెడ్డి, నాదర్గుల్ పారిశ్రామిక ప్రాంత అధ్యక్షులు జలంధర్ రెడ్డి, గాంధీనగర్ పారిశ్రామిక ప్రాంత అధ్యక్షులు స్వామి గౌడ్ జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంత ఐలా వైస్ చైర్మన్ ఏ ఎల్ ఎన్ రెడ్డి, మౌలాలి పారిశ్రామిక ప్రాంత ఐలా చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, చర్లపల్లి పారిశ్రామిక ప్రాంత ఐలా సెక్రటరీ వెంకటేశ్వర రెడ్డి, ఐరన్ అండ్ స్టీల్ ఫర్నిచర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహన్ అమిరెడ్డి, సీనియర్ పారిశ్రామిక వేత్తలు తెలంగాణ వెబ్ ఆఫ్సెట్ ప్రింటర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వెంకట్ రెడ్డి , నూటక్కి రంగారావు, వీరస్వామి, శ్రీనివాస్ మరియు పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ నియంత్రణ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయండి

### మంత్రి దామోదర రాజనర్సింహ్మకు ఉద్యోగుల వినతిపత్రం



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రభుత్వ ఆస్పత్రులలో గత 20 సంవత్సరాలుగా సర్వీసును అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలని తెలంగాణ సాక్స్ యూనియన్ నాయకులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు. ఈమేరకు హైదరాబాద్‌లో యూనియన్ ప్రతినిధులు ఎ. రంజిత్ కుమార్, టి.శివప్రసాద్, శ్రీదేవి బృందం మంత్రి దామోదర రాజనర్సింహను శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఉద్యోగుల విలీనం అంశంలో మంత్రి సానుకూలంగా స్పందించారని, దీనికి సంబంధించి వెంటనే రిమార్కును పంపించాలని అధికారులను ఆదేశించినట్టు రంజిత్ తెలిపారు.

## ఎన్‌హెచ్ 167ఎన్ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్

### భూసేకరణ పెండింగు త్వరగా పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధిః** మహబూబ్‌నగర్ చించోలి నేషనల్ హైవే 167యన్ పనులు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శనివారం పరిశీలించారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ నుండి వికారాబాద్ జిల్లా దుగ్యాల గేట్ వరకు 60 కి.మీ మేర ప్యాకేజీ 1 పనులలో 40 కి.మీ మేర పనులు పూర్తి చేశారు. జిల్లాలో భూత్పూర్ నుండి మొదలైన పనులు జిల్లాలో గండీడ్ మండలం జానంపల్లి వరకు 47 కి.మీ జిల్లాలో పనులు జరుగుతున్నవి. జిల్లా కలెక్టర్ జిల్లాలో భూత్పూర్‌లో ప్రారంభం నుండి హన్వాడ వరకు పనులు పరిశీలించి పెండింగు భూసేకరణ పనులపై చర్చించారు. భూత్పూర్ సమీపంలో ఉన్న సాగు నీటి చెరువు నేషనల్ హైవే నిర్మాణంలో చెరువు కట్ట దెబ్బ తినకుండా రిటైనింగ్ వాల్ నిర్మాణంకు అంచనాలు రూపొందించి సమర్పించాలని సాగునీటి శాఖ అధికారులకు ఆదేశించారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని నెక్సస్ షోరూం నుండి మహబూబ్‌నగర్ చించోలి బైపాస్ అలైన్మెంట్ పాలమూరు యూనివర్సిటీ, వెటర్నరీ కాలేజి, డంపింగు యార్డు, చిన్నదార్‌పల్లి గోదాం, హన్వాడ వరకు కలెక్టర్ పరిశీలించారు. డంపింగు యార్డు తరలింపు పై అధికారులతో చర్చించి త్వరగా వేరే ప్రాంతానికి తరలింపు చేయాలని మున్సిపల్ అధికారులకు ఆమె ఆదేశించారు. చిన్నదార్‌పల్లి వద్ద అటవీభూములకు సంబంధించి అటవీ శాఖ అనుమతుల కోసం పంపించినట్లు, త్వరగా అనుమతుల కోసం ఉన్నతాధికారులతో చర్చించి క్లియర్ చేయాలని సూచించారు. పెండింగు భూసేకరణ పూర్తికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు. కలెక్టర్ వెంట నేషనల్ హైవే ఈఈ ఐ రమేష్, డిఈఈ రమేశ్ బాబు, ప్రాజెక్టు ఇంచార్జి సిబ్బంది తదితరులు ఉన్నారు.



## రిటైర్‌మెంట్ బెనిఫిట్‌పై ప్రభుత్వం జిఒ విడుదల చేయాలి

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** ఐసిడిఎస్ కేంద్రప్రభుత్వపథకంలో గత 50సంవత్సరాలనుండి అంగన్‌వాడి టీచర్లు, ఆయాల గౌరవవేతనంపేరుతో శ్రమదోపిడికి గురవుతున్నారని తెలంగాణ అంగన్‌వాడిటీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్(ఎఐటియూసి) జిల్లాప్రధాన కార్యదర్శి శివశంకర్ ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రప్రభుత్వం రిటైర్‌మెంట్ బెనిఫిట్ చెల్లిస్తామనిచెప్పి అధికారంలోకివచ్చి ఏడునెలలుగడిచిన పాత జిఓను రద్దుచేయకపోవడంతో అంగన్‌వాడిటీచర్లు, ఆయాలు మానసిక ఆందోళన చెందుతున్నారని అన్నారు. జూలై 3న సిపిఐ జాతీయకార్యవర్గసభ్యులు చాడవెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలోఅంగన్‌వాడి అసోసియేషన్ ప్రతినిధివర్గం మంత్రి సీతక్కను కలవగా టీచర్‌కి 2లక్షలరూపాయలు, హెల్పర్‌కి ఒక లక్షరూపాయలు ఇస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. కావున అంగన్‌వాడిటీచర్లకు, ఆయాలకు రిలివింగ్ ఆర్డర్‌ఇచ్చేవరకు విధులల్లో కొనసాగించి బెనిఫిట్ డబ్బులువెంటనే బ్యాంకులో జమచేయడానికి ప్రభుత్వంబడ్జెట్ విడుదల చేయాలన్నారు.లేనిపక్షంలో రాష్ట్రంలోని అంగన్‌వాడిటీచర్లు, ఆయాలు పోరాటాలు చేయడానికి సిద్దంగా ఉన్నారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## సమస్యల వలయంలో చెలిమిళ్ల



**ప్రజాపక్షం / పెబ్బేరు :** పెబ్బేరు మండల కేంద్రం మున్సిపాల్టీగా ఏర్పడటంతో చెలిమిళ్ల గ్రామ పంచాయతీగా ఉన్న మున్సిపల్ పరిధిలోకి తీసుకొని ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక వసతులను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉన్నది. చెలిమిళ్ల వార్డులో నెలకొని ఉన్న సమస్యలను గ్రామస్తులు ఏకరువు పెట్టారు. దయచేసి ఒక్కసారి మా చెలిమిళ్ల గ్రామాన్ని సందర్శించి పేరుకు మున్సిపాల్టీ అభివృద్ధి మాత్రం ఏజెన్సీ ఏరియాలో మారుమూల గ్రామం కన్నా అధ్వానంగా ఉందని, సరైన సిసి రోడ్స్ లేవని, సరైన డ్రైనేజీ లేదని, తాగునీరు , మిషన్ భగీరథ నీరు ఎప్పుడు వస్తదో ఎప్పుడు రాదో తెలియని పరిస్థితి ఉందని, స్మశాన వాటికలు లేవని, పొలాల్లోకి వెళ్లడానికి దారి లేదని, ఉన్నా మొత్తం కంప చెట్లతో నిండి పోయిందన్నారు ఆట స్థలం, పార్కులు గ్రామానికి మధ్య నుండి వెళ్లిన జూరాల కాలువకు రిటైనింగ్ వాల్స్ లేవని, ఇంటి ముందు ఇంటి పక్కల గల రోడ్స్‌ను ఎవ్వరికి వారు ఆక్రమించుకున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాల సమస్యలు ఇక్కడ ఉన్నారు. పన్నులు వసూలు చేసేందుకు ఉన్న శ్రద్ధ అభివృద్ధి పనుల్లో లేదని చెలిమిళ్ల వాపోతున్నారు. తమ సమస్యలను పాలకవర్గం పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిని కలిసిన శ్రీధర్‌రెడ్డి తల్లిదండ్రులు

**ప్రజాపక్షం/ చిన్నంబావి :** చిన్నంబావి మండలం లక్ష్మి పల్లి గ్రామంలో మే 23న జరిగిన బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య చేసిన నిందితులు ఎవరు అనేది ఇప్పటి వరకు తేల్చకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని హత్యను చేదించడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని శనివారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిసి విన్నవించారు. తమ కొడుకును చంపి దాదాపు 50 రోజులు కావస్తున్న ఇప్పటి వరకు నిందితులు అరెస్టు చేయకపోవడం దారుణమని తమ బాధను మంత్రికి విన్నవించుకోవడం జరిగింది. వీరితో పాటు వనపర్తి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, బీఆర్‌ఎస్ మాజీ సర్పంచులు మధు, రామస్వామి, శివ, సింగిల్‌విండో డైరెక్టర్ దేగ శేఖర్ యాదవ్ , ఇంద్రసేనారెడ్డి, నియోజకవర్గ బీజేపీ నాయకులు మేకల శ్రీనివాస్ యాదవ్ , రమే,వ , శివుడు, అన్వేష్ లు కలిశారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ అధైర్యపడవద్దని దోషు లను పట్టుకునే వరకు బీజేపీపార్టీ మీకు అండగా ఉంటుందని వారికి భరోసానిచ్చారు. లీగల్ సెల్ అడ్వకేట్లను మీ గ్రామానికి పంపిస్తామని చెప్పారు.

## మున్సిపల్ జనరల్ బాడీ మీటింగ్‌లో బైఠాయించిన కాంగ్రెస్ కౌన్సిలర్లు



**ప్రజాపక్షం / పెబ్బేరు :** పెబ్బేరు మున్సిపల్ జనరల్ బాడీ సమావేశంలో కాంగ్రెస్ కౌన్సిలర్ల నిరసన మధ్య రసభసగా కొనసాగింది. భారత రాష్ట్ర సమితి పాలకవర్గం పక్షపాతంతో కాంగ్రెస్ కౌన్సిలర్లు వార్డులలో అభివృద్ధి పనలు చేపట్టడం లేదన్నారు. రెండవ వార్డు కౌన్సిలర్ సువర్ణ, రెండవ వార్డుల కౌన్సిలర్ ఎల్ల స్వామి పాలకవర్గం తమ వార్డుల్లో అభివృద్ధి చేయడం లేదని సమస్యలను పరిష్కరించడం లేదని కౌన్సిల్ సమావేశంలో ఏలపై కూర్చొని తమ నిరసనలు తెలియజేశారు. పట్టణంలో వార్డుల సమస్యలను అభివృద్ధి పనులపై మున్సిపల్ కమిషనర్ ఆది శేషును ప్రశ్నించగా స్పందించడం లేదని వారు ఆరోపించారు. సంవత్సర కాలంలో బోరును 8 సార్లు రిపేర్ చేసి బిల్లులు తీసుకున్నారని, వాటర్ టాంకర్ల బిల్లులు 20 లక్షల అధికంగా తీసుకున్నారని, బ్లీచింగ్ పౌడర్ కొనుగోలుకు రూ. 20 లక్షలు చెల్లించారని అక్కమ్మ ఆరోపించారు. కౌన్సిల్‌లో జరుగుతున్న అవకతవకలను వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మెగారెడ్డి దృష్టికి, వనపర్తి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని ప్రకటించారు.



## మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

### జిల్లా జడ్జి రాజేష్‌బాబు

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల ఉచ్చులోపడి తమజీవితాలను నాశనం చేసుకోవద్దని జిల్లాన్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నాగర్‌కర్నూల్ జిల్లా జడ్జి డి.రాజేష్‌బాబు అన్నారు. రాష్ట్రహైకోర్టు ఆదేశాలమేరకు మాదకద్రవ్యాల నిషేదంపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా నాగర్‌కర్నూల్ ప్రభుత్వమెడికల్ కళాశాలలో జిల్లాన్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా జడ్జి డి.రాజేష్‌బాబు మాట్లాడుతూ చెడుస్నేహాలవల్ల, పరిస్థితులప్రభావంతో తాత్కాలిక ఆనందంకోసం గంజాయి, డ్రగ్స్‌వంటి మత్తుపదార్థాలకు అలవాటుపడితే అనేక రుగ్మతలబారినపడతారన్నారు. ఎన్‌డిపి ఎస్‌యాక్టు 1985పై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలు కలిగిఉండటం, సేవించడం, సరఫరాచేయడం , తయారీ, క్రయవిక్రయాలు అన్ని క్రిమినల్‌నేరాలని కఠినశిక్షలు తప్పవని హెచ్చరించారు.ముఖ్యంగా విద్యార్థులు తమ ఉన్నత లక్ష్యంకోసం కెరియర్‌చదువుపై మాత్రమే దృష్టిసారించాలని, తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టేలా విద్యార్థులు మసులుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లాన్యాయసేవాధికారసంస్థకార్యదర్శి ప్రిన్సిపాల్ సివిల్‌జడ్జి సబిత, అదనపు ఎస్‌పి రామేశ్వర్, కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ అనుపమ శర్మ, న్యాయవాదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రంచాయతీ లీగల్ లిటరసీక్యాంపు

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** మండల్‌లీగల్‌సర్వీసెస్ కమిటి (జూనియర్ సివిల్ జడ్జికోర్టు) కొల్లాపూర్ ఆధ్వర్యంలో పెద్దకొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈనెల10న బుధవారం ఉదయం 9గంటలకు లీగల్‌లిటరసీ క్యాంపు ఉంటుందని కొల్లాపూర్‌కోర్టుభోగ్ హరికృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా లీగల్ సర్వీసెస్ కమిటి ఆధ్వర్యంలో న్యాయ అక్షరాస్యత క్యాంపు ఉంటుందని ఈక్యాంపులో గ్రామప్రజలందరూ పాల్గొని చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు.




## ఘనంగా అంతర్జాతీయ సహకార సంఘం దినోత్సవం

**ప్రజాపక్షం/కల్వకుర్తి :** పట్టణంలోని పిఎసిఎస్ కార్యాలయంలో శనివారం అంతర్జాతీయ సహకారసంఘం దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆసంఘంచైర్మన్ తలసాని జనార్దన్‌రెడ్డి కార్యాలయ ఆవరణలో ఏడురంగులజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పిఎసిఎస్‌వైస్‌చైర్మన్ శ్యామ్, డైరెక్టర్లు రామునాయక్, వెంకటయ్య, కృష్ణగౌడ్, కార్యాలయసిబ్బంది ఉన్నారు.



## కార్మికులకు కనీసవేతనం చెల్లించాలి

**ప్రజాపక్షం/వంగూర్ :** స్కీమ్‌వర్కర్స్‌గా పనిచేస్తున్న కార్మికులకు కనీసవేతనం చెల్లించాలని సిఐటియూ జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన సిఐటియూ విస్త్రృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్కీం వర్కర్‌గా పనిచేస్తున్న కార్మికులకు కనీసవేతనం రూ.26వేలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కేంద్రప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న అంగన్‌వాడిటీచర్లు, విఓఎలు మధ్యాహ్న బోజనకార్మికులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు స్కీం వర్కర్ల సమస్యలను గుర్తించివారిని ఆదుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు. లేనియెడల సిఐటియూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈసమావేశంలో సిఐటియూ మండల కార్యదర్శి బండపల్లి శివరాములు, ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం నాయకులు బ్రహ్మాచారి, ఐసిడిఎస్ యూనియన్ నాయకులు శిరీష, అరుణ, లక్ష్మ మ్మ, వివోఏ సంఘం నాయకులు రామస్వామితో పాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## వర్గీకరణ సాధనకు వంగపల్లి దీక్ష

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూలై 7న ఎస్సివర్గీకరణ సాధనకై ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాసులు దీక్షచేపట్టబోతున్నారని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ సల్వాదివెంకటయ్య అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్‌చౌరస్తాలోని వంగపల్లి శ్రీనివాసులు ఆదేశాలమేరకు శనివారం సల్వాది వెంకటయ్య ఆధ్వర్యంలో ఎస్సివర్గీకరణ సాధనకై దీక్ష కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ అంశాన్ని పరిష్కరించకుండా జాప్యంచేస్తూ మాదిగలకు అన్యాయంచేస్తున్న కేంద్రానికి నిరసనగా జూలై 7న ఇందిరాపార్కుదగ్గర ఉదయం 10గంటలకు వంగపల్లి శ్రీనివాసులు దీక్షచేపట్టడం జరుగుతుందన్నారు. ఈదీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కురుమూర్తి, కలుమూరి, రాజు, బంగారయ్య, రాముడు పాల్గొన్నారు.



## మంచినీటి వాటర్ ట్యాంక్ కోసం స్థల పరిశీలన

**ప్రజాపక్షం / కొత్తకోట :** కొత్తకోట మున్సిపాల్టీ దండుగడ్డ కాలనీ అంబేద్కర్ కాలనీ జయప్రకాశ్ కాలనీలో మంచినీటి వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం స్థలాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుకేషిని విశ్వేశ్వర్ పరిశీలించారు. 6వ వార్డు కౌన్సిలర్ దండుగడ్డ కాలనీ , అంబేద్కర్ కాలనీ, జయప్రకాశ్ కాలనీలలో వేసవి కాలం వచ్చిందంటే మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉంటుందని, ఈ విషయంపై మున్సిపల్ చైర్ పర్సన్‌తో పలుమార్లు విన్నవించడం జరిగిందన్నారు. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా నూతనంగా రూ. 10 లక్షల లీటర్ల వాటర్ ట్యాంక్‌లు నిర్మాణం చేస్తేనే సమస్యకు శాశ్వత పరిష్కారం జరుగుతుందని సంబంధిత అధికారులకు తెలియజేశారు. అధికారులు దృష్టి సారించి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన అమృత్ 2.0 నిధుల నుండి నూతన వాటర్ ట్యాంకులు నిర్మాణం చేసే దిశగా స్థల పరిశీలనలు చేయడం జరిగిందన్నారు కౌన్సిలర్ , పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ చంద్రశేఖర్ , మెగా కన్స్ట్రక్షన్ సైట్ ఇంజనీర్ , సర్వేర్ చిరంజీవి, మున్సిపల్ సిబ్బంది శివన్న, ప్రవీణ్ కుమార్ , ఖదీర్ పలువురువ్యక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలి



**ప్రజాపక్షం/చర్లపల్లి :** ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎంఎల్ఎ బండారి లక్ష్మారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కోరారు. ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి సహకరించి నిధులు కేటాయించాలని సచివాలయంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనంలో మర్యాద పూర్వకంగా ఎంఎల్‌ఎలతో కలిసి వినతి పత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన మంత్రి ఎంఎల్ఎ కోరిన మేరకు ఉప్పల్ నియోజకవర్గానికి నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఎంఎల్ఎ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఎంఎల్‌ఎలు సుధీర్‌రెడ్డి,మాగంటి గోపినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి




**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని st . judes ప్రాథమిక పాఠశాలలో ఇన్వెస్టిట్యూర్ డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అథితిగా మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అమె మాట్లాడుతూ చిన్నతనం నుంచే పిల్లలలో నాయకత్వ లక్షణాలు పెంపోందించాలని అన్నారు. విద్యార్థులు సమాజంలో జరుగుతున్న చేడు విషయాల నుండి దూరంగా ఉండేటట్లు ఉపాధ్యాయులు పాఠాలు నేర్పించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో , పాఠశాల ప్రధానోపాధ్యాయులురాలు సిస్టర్ ఉషారాణి, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గోన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/నాగారం :** మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.నాగారం మున్సిపాలిటీ పరిధిలోని16వ వార్డు చండీశ్వరి నగర్ కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులు 16.70 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,4.30 లక్షలతో సిసి రోడ్డు పనులకు చైర్మన్ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్,నాయకులు కొమిరెల్లి సుధాకర్‌రెడ్డి,జగన్మోహన్‌రెడ్డి, కాలనీవాసులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపు ప్రారంభించిన కౌన్సిలర్



**ప్రజాపక్షం/దుండిగల్ :** మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో దుండిగల్ తండాలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు కౌన్సిలర్ శంకర్ నాయక్ ముఖ్యఅతిధిగా పాల్గోని ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వృద్ధులు మహిళాలు చిన్నపిల్లలు చెకప్ చేయించుకుని మందులు తీసుకున్నారు. అదేవిధంగా సర్జరీ సంబందించి ఎవరైనా ఆర్థికంగా ఇబ్బంది పడేవారు ఉంటే సంబందించిన వ్యాధి వివరాలు నమో దు చేయించుకోవాలని సమస్య ఉన్నవారు హాస్పిటల్ వచ్చి ఉచిత ఆపరేషన్లు చేయించుకోవాలని డాక్టర్ల బృందం చెప్పారు. ఈ కార్యక్రమంలొ మహి ళా మండలి నాయకురాలు శాంతా స్థానిక నాయకులు రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శామ ప్రసాద్ ముఖర్జీ జన్మదినం



**ప్రజాపక్షం/పేట్ బషీరాబాద్ :** శనివారం జన్ సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శామ ప్రసాద్ ముఖర్జీ జన్మదిన కార్యక్రమం కొంపల్లి మున్సిపాలిటీ 12వ వార్డ్ ఎన్సీఎల్ కాలనీ పార్క్‌లో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కోకన్వీనర్ శివాజీ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి బిజెపి నాయకులు గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరవడం జరిగింది. శామ ప్రసాద్ ముఖర్జీ త్యాగాలని గుర్తు చేస్తూ వారికి నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ , అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు రాజారెడ్డి జరిగే శేఖర్ ముదిరాజ్ డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్ రెడ్డి, రచ్చ చక్రధర్ శివానంద్ , జగదీష్ గుప్తా బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి పత్రాలు అందజేత



**ప్రజాపక్షం/పేట్ బషీరాబాద్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ, ఉమామహేశ్వర కాలనీకి చెందిన భారతి కుమార్తె సౌజన్య కుమారి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండడంతో, ఆమె తల్లి భారతి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌ని ఆశ్రయించగా, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సత్వరమే స్పందించి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలి శస్త్ర చికిత్స నిమిత్తం రూ.2,50,000/ ల సీఎం సహాయనిధి ఎల్వోసీని మంజూరి చేయించారు. రూ.2,50,000/ (రెండు లక్షల యాభై వేల రూపాయలు) సిఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసి మంజూరి పత్రాలను బాధితురాలి తల్లి భారతికి శనివారం కూన శ్రీశైలం గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ ఇబ్రహీం, కాంగ్రెస్ నాయకులు పూర్ణచంద్రరావు, వరుణ్ రాజ్, భాస్కర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : దివ్యప్రియ

**ప్రజాపక్షం / కొడంగల్ :** వర్షకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అంగడిరాయిచూర్ ప్రాథమిక ఆరోగ్య వైద్యులు దివ్యప్రియ అన్నారు. శనివారం మండల పరిధిలోని అంగడిరాయిచూర్ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడుతు వర్షకాలంలో వర్షపు నీరు ఎక్కడ కూడా నిల్వ ఉండకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేని పక్షంలో దోమలు వాలి డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ జలుబు వంటి సీజనల్ వ్యాధులు సంక్రమించేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. నీటి కూలాయి నుంచి వచ్చే నీటిని వేడికాచిన తరువాతనే త్రాగాలన్నారు. అదేవిధంగా జంతువుల వచ్చ వచ్చే రోగాలపై గ్రామస్థులకు అర్థమైయ్యే రీతిలో చెప్పారు. వీరితో పాటు ఫైలేరియా యూనిట్ అధికారి పకిరప్ప, సూఫర్‌వైజర్లు సుశీల, హెల్త్ అసిస్టేంట్‌లు మధుసూదన్‌రెడ్డి, ఏఎన్‌ఎంలు, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.



# నల్సార్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ అవార్డుల ప్రదానం



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** శామీర్‌పేట మండలం నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో శనివారం క్యాపిటల్ ఫౌండేషన్ వార్షిక ఉపన్యాసం, అవార్డుల కార్యక్రమాన్ని భారత సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి, క్యాపిటల్ ఫౌండేషన్ సోసైటి చైర్మన్ జస్టిస్ ఎ.కె పట్నాయక్ అధ్యక్షతన నిర్వహించి స్వాగతోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదే, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిలు గౌరవ అతిథులుగా హజరయ్యారు. అనంతరం అటార్నీ జనరల్ ఆఫ్ ఇండియా డాక్టర్ వెంకటరమణి మాట్లాడుతూ టెక్నాలజీ లా, హ్యూమనిటీ అనే అంశాలపై క్యాపిటల్ ఫౌండేషన్ వార్షిక ఉపన్యాసం చేశారు. అటార్నీ జనరల్ చట్టాన్ని, భవిష్యత్తు సాంకేతికతల యొక్క సంక్లిష్ట వెబ్ అపారతను ఎదుర్కొవడానికి దాని సామార్థ్యాన్ని అన్వేషించారు. మనజీవితాల్లో సాంకేతికత యొక్క సమగ్ర ప్రభావాన్ని అధ్యాయనం చేయడం, నిర్వహించుకోవడం కోసం న్యాయవాద సోదరభావం చాల పెద్ద పనిని కలిగి ఉందని ఆయన వాదించారు. సాంకేతికతను నియంత్రించడంలో వివేకం, జాగ్రత్తలు నియంత్రణ చట్టబద్ధత, నియంత్రణ ప్రభావం, సామాజిక అవసరాలు, సామాజిక సేవల మధ్య అవసరమైన కనెక్షన్‌లను అమలు చేయడం మనం మాట్లాడాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అనంతరం పదిమంది గ్రహితలకు క్యాపిటల్ ఫౌండేషన్ అవార్డులను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అవార్డు గ్రహితలు పాల్గొన్నారు.

## రైతు బిడ్డకే తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి

**చైర్మన్‌గా పట్లోళ్ళ బాల్‌రెడి,**
**వైస్ చైర్మన్‌గా మదికొండ నర్సిరెడ్డి**
**ఉత్తుర్వులు జారి చేసిన ప్రభుత్వం**



**ప్రజాపక్షం/తాండూరు :** ఎట్టకేలకు తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పదవి రైతు బిడ్డకు వరించింది. వ్యవసాయ కుటుంబంలో పుట్టి పెరిగిన పట్లోళ్ళ బాల్‌రెడ్డి తాండూరు రాజకీయాలలో తనకుంటు పేరు ప్రతిష్టాలు సాదించారు. నమ్మిన బంటుగా తనపై పెట్టిన ఏ బాధ్యతలైన చాక చక్యంగా నెరవేరుస్తూ సౌమ్యుడిగా ముందుకు సాగే పట్లోళ బాల్‌రెడ్డిని తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పదవి కట్టబెట్టారు. పట్లోళ కుటుంబం గత రెండు దశబ్దాలుగా తాండూరు పట్టణ రాజకీయలలో తనకుంటు ప్రత్యేకతను సాదించారు. ఎప్పుడు ప్రజల సేవ కోసం పనిచేసే పట్లోళ్ళ బాల్‌రెడ్డి సతిమణి నీరాజబాల్‌రెడ్డి వరుసగా రెండు పర్యాలు కౌన్సిలర్‌గా కొనసాగుతున్నారు. మున్సిపల్ ఎన్నికలలో చైర్మన్ పీఠంపై ఆశలు పెట్టుకున్న పట్లోళ్ళ బాల్‌రెడ్డి చివరి నిమిషంలో ఆ పదవి చేజారింది. ఈ సాధరణ ఎన్నికల సమయంలో బిఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రె పార్టీలో చేరిన పట్లోళ్ళ బాల్‌రెడ్డి ఎంఎల్‌ఎగా బుయ్యని మనోహర్‌రెడ్డి విజయం సాధించడంలో కీలక పాత్రను పోసించారు. ఆయన సేవలను గుర్తించిన ఎంఎల్ఎ బుయ్యని మనోహర్ రెడ్డి, ఆయన సోదరుడు శ్రీనివాస్‌రెడ్డిలు పట్లోళ్ళ బాల్‌రెడ్డికి తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ పదవిని కట్టబెట్టారు. ఈ మేరకు శుక్రవారం తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది. మార్కెట్ కమిటి చైర్మన్‌గా పట్లోళ్ల బాల్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా మది కొండ నర్సిరెడ్డి, మార్కెట్ కమిటి డైరక్టరులుగా ఎండి అజ్మత్‌అలీ, జర్నప్ప, రాథోడ్ తులసిరాం, మహమ్మద్ ఖరీం, కోటం ఉదయ్ భాస్కర్ రెడ్డి, ఈడ్గి నర్సింహా గౌడ్, ఉప్పరి మొగులయ్య, బిస్మీల్లాబి, శ్రీనివాస్, మేకల రాజు, సీహెచ్ బోజిరెడ్డి, ఎం మాణిక్యం, యాలాల పిఎసిఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, జిల్లా మార్కెట్ టింగ్ ఆఫిసర్, అగ్రికల్చర్ ఎడి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్‌లను నియమిస్తూ మార్కెట్ టింగ్ శాఖ ఉత్తర్వులు జారి చేసింది. తనపై ఎంతో నమ్మకంతో మార్కెట్ కమిటి చైర్మన్ పదవి కట్టబెట్టడం పట్ల పట్లోళ్ళ బాల్‌రెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్, తాండూరు ఎంఎల్ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి, ఆయన సోదరుడు శ్రీనివాస్‌రెడ్డిలకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## వైఫల్యాన్ని కప్పి పుచ్చుకునేందుకే మైనంపల్లిపై విమర్శలు



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** ఎమ్మెల్యే హోదాలో మర్రి రాజశేఖరరెడ్డి అభివృద్ధి పనులు చేయలేక పోతున్నాడన్న విషయం స్పష్టమవుతోందని, దీన్ని కప్పి పుచ్చుకోవటానికే మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అడ్డుకొంటున్నాడని మీడియాకు వెల్లడించటం హాస్యాస్పదమని మల్కాజిగిరి నియోజక వర్గ కాంగ్రెస్ నేతలు విమర్శించారు. శనివారం మల్కాజిగిరిలో ఏర్పాటు చేసిన మీడియా సమవేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు వెంకటేష్ యాదవ్, చంద్రశేఖర్,జిఎన్‌వి సతీష్‌కుమార్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, సాయికుమార్, ప్రవీణ్, ఇందిరా ప్రియదర్శినిలు మాట్లాడారు. ఎమ్మెల్యేగా తమ ప్రాంతంలో ఆగి పోయిన రహదారి పనులు చేయలేక పోయినందుకే మౌలాలి డివిజన్‌లో స్థానికులు నిరసన వ్యక్తం చేస్తే ఎమ్మెల్యేపై దాడి జరిగిందని, దానికి మాజీ ఎమ్మెల్యే కారణమని ఆరోపించటం సిగ్గు చేటన్నారు. పనులు చేయలేకే ధర్నాలు, రోడ్లపై నిరసనలు వ్యక్తం చేస్తూ నేరుగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి పాల్గొంటున్నాడంటేనే తాను పనులు చేయలేక పోతున్నాన్న విషయాన్ని అంగీకరించినట్లే కదా అని వారన్నారు.

## ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామంలోని మల్లన్నగుడి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శనివారం బధీలిపై వెళ్లారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఎంసి చైర్మన్ మల్లేష్, మాజి ఎంపిటిసి కోదూరి అశోక్‌లు మాట్లాడుతూ శిధిలావస్థకు చేరుకున్న పాఠశాలను ప్రజాప్రతినిధుల సహాకారంతో కూల్చివేసి కొత్తగా ప్రాథమిక పాఠశాల భవనాన్ని నిర్మించుకున్న ఘనత పాఠశాల హెచ్‌ఎం పుష్పలత, ఇతర ఉపాధ్యాయులకు దక్కిందని అన్నారు. విద్యార్థులకు చక్కటి విద్యాభోధన చేసి విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దారని వారు కొనియాడారు. పాఠశాలకు కావాల్సిన మౌళిక వసతులను కల్పించి నిరుపేద విద్యార్థులకు అండగా ఉన్నారని చెప్పారు. అనంతరం బధీలిపై వెళ్లిన హెచ్‌ఎం పుష్పలత, ఉపాధ్యాయులు విజయలక్ష్మి , రమేష్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకుడు జగదీష్‌గౌడ్, వార్డు సభ్యుడు నాగేష్, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, అమ్మఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ దనలక్ష్మి , ఆర్గనైజర్‌లు సోని, తదితరులు పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సు ధ్యేయంగా పనిచేయాలి

**ప్రజాపక్షం/తాండూరు :** రైతు శ్రేయస్సే ధ్యేయంగా నూతన పాలకవర్గం సేవలు అందించాలని తాం దూరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆర్‌బిఎల్ సీఈఒ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. తాండూరు మార్కెట్ కమిటి నూతన పాలకవర్గాన్ని నియమించిన విషయం తెలిసిందే. మార్కెట్ కమిటి నూతన చైర్మన్ పట్లోళ్ళ బాల్‌రెడ్డి,వైస్ చైర్మన్ నర్సిరెడ్డి, డైరక్టర్లతో కలసి బ్యుయని శ్రీనివాస్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మార్కెట్ కమిటి చైర్మన్, పాలకవర్గాన్ని ఘనంగా సత్కరించడంతో పాటు నూతన పాలకవర్గానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్లతో పాటు పలువురు రైతులు, నాయకులు ఉన్నారు.

## సంపన్న కుటుంబాలే టార్గెట్

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** సంపన్న కుటుంబాలనే టార్గెట్ చేసి భారీ నగదు దోపిడిలకు పాల్పడుతున్న ముఠాను శామీర్‌పేట, ఎస్‌వోటి పోలీసులు సంయుక్తంగా పట్టుకుని రిమాండ్‌కు తరలించిన సంఘటన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. శామీర్‌పేట ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రానికి చెందిన అష్రఫ్, తౌసిఫ్‌పాషలతో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అల్వాల్‌కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి చింతల రాంరెడ్డి, తైక్వాండో సలీమ్ తమీమి, ఆటో డ్రైవర్ జెరిపోతుల భూమయ్య, పెనుబల్లి శ్రీనివాస్, వీరందరూ ముఠాగా ఏర్పాడ్డారు. తూంకుంట మున్సిపాలిటి పోతాయిపల్లిలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇంట్లో భారీ దోపిడికి పాల్పడడానికి పథకం వేశారు. ఆ వ్యాపారి ఇంటి ముందు పలుమార్లు రెక్కి నిర్వహించారు. బక్రిద్ పండగ తర్వాత దోపిడి చేయడానికి ప్లాన్ చేశారు. ఆ వ్యాపారి ఇంట్లో భారీగా నగదు ఉందని దుండగులు గ్రహించారు. దీంతో ఆ నలుగురు కలిసి పోతాయిపల్లిలోని విరంచి ఫార్మా కంపెని వద్ద అనుమానస్పదంగా కార్యకలాపాలను చేస్తుండగా దుండగులను గమనించిన పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు వారిని పట్టుకున్నారు. ఈ నిందితులను విచారించగా అసలు నిజాలు ఒప్పుకున్నారు. సునాయాసంగా డబ్బులు సంపాదించేందుకు ఇలాంటి పథకాలు పన్నుతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. కర్ణాటకకు చెందిన ఇద్దరు నిందితులు పరారిలో ఉన్నారని పోలీసులు తెలిపారు. ఈ పథకానికి వినియోగించిన మూడు మోటార్ సైకిళ్లు, ఒక మహేంద్ర వాహనం, థార్ వాహనం, మొబైల్ ఫోన్‌లు, కత్తులు, కటరాలను స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.



## ముగ్గురు దోపిడీ దొంగల అరెస్టు

**రూ.27 లక్షలు స్వాధీం**



**ప్రజాపక్షం/హైదరాబాద్:** వరుస దోపిడీలకు పాల్పడుతూ పోలీసులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్న ముగ్గురు దోపిడీ దొంగలను ఫిల్మ్‌నగర్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.27 లక్షల విలువైన 30 తులాల బంగారు ఆభరణాలు,45 తులాల వెండి, 100 యూఎస్ డాలర్లులను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను మీడియా సమావేశంలో జూబ్లీహిల్స్ ఎసిపి వెంకటగిరి వెల్లడించారు. ఆసీఫ్ నగర్‌కు చెందిన మాజీ నేరస్తుడు సయ్యద్ అలీ హుజైఫా (20), మహ్మద్ అజ్మల్ షరీఫ్ (19), బహదూర్‌పురాకు చెందిన మహ్మద్ ఆబిద్ బియాబానీ (19)లు వీరు పేరుపోసిన ఇంటి దొంగలు. ఇళ్లలోకి చొరబడి దొంగతనాలు చేయడం వీరికి వెన్న తో పెట్టిన విద్యగా మారింది. ఈ ముఠాను ఎలాగైన పట్టుకునేందుకు పోలీసులు శుక్రవారం ఫిల్మ్‌నగర్‌లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలోనే బైక్‌పై వెళ్తున్న పై ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా వారు చేసిన పది దొంగతనాలు బయటపడ్డాయి.వీరి నుంచి 30 తులాల బంగారు ఆభరణాలు, 45 తులాల వెండి ఆభరణాలు, 100 యూఎస్ డాలర్లతో పాటు బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీనివాసులు, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.జయరామ్, ఎస్ఐ జె.శ్రీకాంత్‌రెడ్డి, హెచ్‌సి వి.జనార్ధన్‌నాయక్, పిసి బి.హరీష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## ఎంఎల్ఎ కలిసిన పట్లోళ్ళ బాల్‌రెడ్డి

**ప్రజాపక్షం/తాండూరు :** తాండూరు వ్యవసాయ మార్కట్ కమిటీ చైర్మన్‌గా నియామకమైన పట్లోళ్ళ బాల్‌రెడ్డి తాండూరు ఎంఎల్ఎ బుయ్యని మనోహర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని ఎంఎల్ఎ నివాసంలో పట్లోళ్ళ బాల్ రెడ్డి, పాలకవర్గ సభ్యులతో మర్యాద పూర్వకంగా కలిశారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్

**కూన శ్రీశైలం గౌడ్**



**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని షాపూర్‌నగర్‌లో మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా దేశానికి ఎన్నో సేవలను అందించారని గుర్తు చేశారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు పయనించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు కార్పొరేటర్ ఆగం పాండు, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, రషీద్, పరుశురామ్, జెమ్మి దేవేందర్ పాల్గొన్నారు.





**నిజాంపేట్‌లో...**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి, సాయినగర్‌లో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలను బిఆర్‌ఎస్ నేతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శనిగల దన్‌రాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్‌ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్‌లు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బాలాజీ నాయక్, నాయకులు సాంబశివా రెడ్డి, దశరథ్, చంద్రయ్య, మంజూనాథ్, కురుస్వామి, యాదగిరి పాల్గొన్నారు.

### వికారాబాద్ జిల్లా కేంద్రంలో

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఎమ్మార్పిస్ జిల్లా అధ్యక్షులు అనంద్ అధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుభాష్, శంకర్ , అనంతయ్య , వేంకటేష్ , సాయికృష్ణ, నర్సిములు , రవీందర్ , సాయికుమార్ , అరవింద్ .సంజీవ్‌కుమార్ , రాఘవనాయక్ , అనంత్‌రెడ్డి ,తదితరులు పాల్గోన్నారు.

## వీసా ఫ్రాడ్‌పై అప్రమత్తంగా ఉండాలి : డిసిపి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** విదేశాలలో ఉద్యోగా ల కొరకు దరఖాస్తు చేసుకునేవారు ఆయా ఏజెన్సీ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సిసిఎస్) డిసిపి శ్వేతా రెడ్డి ప్రజలను కోరా రు. పుట్టగొడుగుల్లా పుట్టుకోస్తున్న వీసా స్కామ్ ఉదంతాలపై అప్రమత్తంగా లేకుంటే నష్టపోతారని పేర్కొన్నారు. లక్డికాపూల్‌లో మాదాసు కు మార్ నిర్వహిస్తున్న 'రియాన్ వీసాస్, ఇమ్మిగ్రేష న్ ప్రైవేట్ లిమిటెడ్' అనే సంస్థ ఇదే విధంగా పలువురిని మోసగించిందని తెలిపారు. వివిధ దేశాల లో జాబ్ వీసాలు ఇప్పిస్తామని పలువురిని మోసగించినందుకు వారిపై కేసులు నమోదు చేశామన్నారు. జాబ్ ఆఫర్ లెటర్‌లు, స్పాన్సర్‌షిప్ సర్టిఫికెట్ (సిఐఎస్) అందించడానికి రియాన్ వీసా ఇ మ్మిగ్రేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు దేశ వ్యాప్తం గా, విదేశాలలో సైతం వివిధ ప్రాంతాలలో ఏజెంట్లను నియమించుకున్నారని తెలిపారు.వీరు యు కె, మల్టా, కెనడా దేశాలలో జాబ్ వీసాలు ఇప్పిస్తామని సుమారు 100 మంది నిరుద్యోగుల నుంచి రూ.7.6 కోట్లు వసూలు చేసి మోసగించారని తెలిపారు. నకిలీ జాబ్ లెటర్‌లు, స్పానర్‌షిప్ సర్టిఫికేట్‌లను అందించారని తెలిపారు. బాధితుల ఫిర్యా దు మేరకు గతంలోనే ఈ సంస్థపై కేసులు నమో దు చేశామన్నారు. అలాగే సోమాజిగూడలోని జ పాల శశాంక్ నిర్వహిస్తున్న హెక్సస్ మైగ్రేషన్ క న్సల్టెన్సీ, హిమాయత్‌నగర్‌లోని అనగా కెరీర్ సొ ల్యూషన్స్, రూపేష్ కుమార్ నిర్వహిస్తున్న రే సెవె న్



ఎడ్యుకేషన్ అండ్ ఇమ్మిగ్రేషన్, ముత్యాల సం దీప్‌రెడ్డి నిర్వహిస్తున్న హోప్ స్టోన్ కెరీర్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్, మద్దాలి తిరుమల ఫణిందర్ కుమార్ నిర్వహిస్తున్న గ్లోబల్ వీసా హెల్ప్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలపై కూడా కేసులు నమోదు చేశామన్నారు.

**ఈ జాగ్రత్తలు పాటించండి..**

కన్సల్టెన్సీ వాస్తవికతను ధృవీకరించుకోవాలి. సో షల్ మీడియా ద్వారా కాకుండా స్వయంగా కా ర్యాలయంను సందర్శించాలి పైన పేర్కొన్న సంస్థ లు వీసా ఇప్పిస్తామంటే నమ్మకండి ఇమ్మిగ్రేషన్ సైట్ ద్వారా పేర్కొన్న కన్సల్టెన్సీ అందించిన జాబ్ ఆఫర్ లెటర్ సర్టిఫికేట్‌ని ధృవీకరించుకోవాలి

## ఇవి వాహనాల ఉత్పత్తి కేంద్రంగా రాష్ట్రం అగ్రస్థానంలో నిల్చేలా కృషి: శ్రీధర్ బాబు

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** ఇ.వి వాహనాల ఉత్పత్తి కేంద్రంగా రాష్ట్రం అగ్రస్థానంలో నిల్చేలా కృషి చేస్తామని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హైదరాబాద్‌లో వెల్లడించారు. విద్యుత్తు వాహనాలు, లిథియం బ్యాటరీల తయారీ పరిశ్రమలకు ప్రభుత్వ పాలసీ ప్రకారం ప్రోత్సాహకాలు, మౌళిక సదుపాయాల కల్పనలో ఎటువంటి అవాంతరాలు లేకుండా చూస్తామన్నారు. శనివారం గోల్డ్‌స్టోన్ ప్రసాద్ ఆధ్వర్యంలో తనను కలిసిన 'ఈటో' ఎలక్ట్రిక్ త్రిచక్ర వాహనాల సంస్థ ప్రతినిధులకు ఆయన హామీ ఇచ్చారు. ఏటా పది వేల యూనిట్ల తయారీ సామర్థ్యంతో ఈటో ఆటో ఎలక్ట్రిక్ సంస్థ మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల వద్ద ఏర్పాటు చేసిన పరిశ్రమను మరింత విస్తరించాలని మంత్రి సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతున్నందున విదేశీ పెట్టుబడులను తీసుకురావాలనిసూచించారు. మహిళా ఆటో డ్రైవర్లను ప్రోత్సహించేందుకు ఈటో సంస్థ చేపట్టిన కార్యక్రమాన్ని శ్రీధర్ బాబు ప్రశంసించారు. హైదరాబాద్ జిల్లా కేంద్రాల్లో మహిళలకు డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వడం ద్వారా వారు సొంతంగా ఉపాధి పొందేలా తీర్చిదిద్దాలని కోరారు. ప్రభుత్వానికి తగిన సూచనలు చేస్తే ప్రోత్సాహకాలపై విధాన నిర్ణయం ప్రకటిస్తామని మంత్రి తెలిపారు.

## క్రీడ

# కోచ్‌గా నేను తీసుకున్న కఠిన నిర్ణయం అదే : ద్రవిడ్



టీ20 వరల్డ్ కప్ భారత్ విజయం సాధించడంలో టీమిండియా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌ది ప్రధాన పాత్ర. ప్రత్యర్థిని ఓడించడానికి అతను మైదానంలో మాత్రమే దిగలేదు. కానీ మిగిలిన పనంతా తెరవెనుక నడిపించిందే ద్రవిడే. ప్రణాళికలు రచించడంలో, జట్టుకూర్పు విషయాల్లో ద్రవిడ్ తీసుకున్న నిర్ణయాలు టీమిండియాను జగజ్జేతగా నిలిపేలా చేశాయి. మొత్తంగా తన ఆఖరి మిషన్ టీ20 వరల్డ్ కప్2024ను ద్రవిడ్ విజయవంతంగా ముగించాడు. ఈ మెగాటోర్నీ అనంతరం భారత జట్టు కోచ్ పదవికి ద్రవిడ్ గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. 2021 నవంబర్‌లో ద్రవిడ్ టీమిండియా కోచ్‌గా బాధ్యతలు అందుకున్నాడు. గత వన్డే వరల్డ్ కప్‌తోనే ద్రవిడ్ పదవీకాలం ముగిసింది. కానీ, ఈ టీ20 ప్రపంచకప్ వరకు కోచ్‌గా ఉండాలని బీసీసీఐ కోరడంతో ద్రవిడ్ కొనసాగాడు. అయితే కోచ్‌గా తాను తీసుకున్న కఠిన నిర్ణయాలు ద్రవిడ్ వెల్లడించాడు. కొవిడ్ అనంతరం బాధ్యతలు అందుకున్నాని, ఆ సమయం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని చెప్పాడు. 'అప్పుడే కొవిడ్ ప్రభావం తగ్గుముఖం పడుతోంది. దీంతో ఆటగాళ్లపై నిబంధనలు ఎక్కువ అయ్యాయి. మరోవైపు అన్ని ఫార్మాట్లతో ఆటగాళ్ల పనిభారాన్ని చూసుకోవాల్సి వచ్చింది. అంతేగాక జట్టులో కొందరు ప్లేయర్లు గాయపడ్డారు. కోచ్‌గా నా తొలి ఎనిమిది నుంచి పది నెలల్లో అయిదు లేదా ఆరుగురు భారత జట్టుకు కెప్టెన్సీ వహించాల్సిన పరిస్థితి వచ్చింది. ఇది నేను ప్లాన్ చేయలేదు. అలా జరిగిపోయింది'. 'కొవిడ్ ముగిసిన తర్వాత మేం ఎక్కువ సిరీస్‌లు ఆడాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా రెండు జట్లను పంపించాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో గత రెండున్నర ఏళ్లుగా వైట్‌బాల్ క్రికెట్‌లో ఎంతో మంది యువకులకు అవకాశం ఇచ్చాం. అంతర్జాతీయ క్రికెట్‌కు యువ క్రికెటర్లు అలవాటు పడిన తీరు, వాళ్ల ప్రదర్శన ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. వారిలో కొందరు ఆటను మెరుగుపర్చుకుని, ఎక్కువకాలం జట్టులో కొనసాగారు. సీనియర్లకు గాయా లవ్వడం వల్ల మరికొందరు జట్టులో కొనసాగాల్సి వచ్చింది'. 'అయితే కష్టత రమైన విషయం ఏంటంటే.. చాలా మంది యువ ఆటగాళ్లు ఉన్నారు. వారిలో మూడు ఫార్మాట్లను రెగ్యులర్‌గా ఆడటానికి కొందరినే ఎంపిక చేయాల్సి వచ్చి ంది. ఇది కోచ్‌గా నేను తీసుకున్న కఠినమైన నిర్ణయాల్లో ఒకటి'' అని రాహుల్ ద్రవిడ్ పేర్కొన్నాడు.

# తొలి టి20లో జింబాబ్వే విజయం



**హరారే:** టీ20 ప్రపంచ కప్‌ను సాధించిన టీమ్ ఇండియాకు జింబాబ్వే షాక్ ఇచ్చింది. విజయోత్సాహాల నుంచి బయటపడక ముందే పరాజయాన్ని రుచి చూపించింది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా హరారే వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో జింబాబ్వే విజయం సాధించింది. 13 పరుగుల తేడాతో భారత్‌ను ఓడించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనకు దిగిన భారత్ 19.5 ఓవర్లలో 102 పరుగులకు ఆలౌటయ్యింది. బ్యాటింగ్ ప్రారంభించిన భారత్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. తొలి ఓవర్లోనే బ్రియాన్ బెన్నెట్ బౌలింగ్‌లో అభిషేక్ శర్మ (0) పరుగులేమీ చేయకుండానే వెనుదిరిగాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (31; 29 బంతుల్లో 5x4) తొలి డౌన్‌లో వచ్చిన రుతురాజ్ గైక్వాడ్ (7)తో కలిసి ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేశాడు. అయితే.. ముజరబాని బౌలింగ్‌లో షాట్‌కు ప్రయత్నించి ఇన్నోసెంట్ కైయాకు క్యాచ్ ఇచ్చి గైక్వాడ్ పెవిలియన్‌కు చేరాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన రియాన్ పరాగ్ (2), రింకూ సింగ్ (0), ధ్రువ్ జురెల్ (7) సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. సగం ఓవర్ల వరకు క్రీజులో నిలదొక్కుకున్న గిల్‌ను సికిందర్ బౌల్ చేశాడు. చివర్లో వచ్చిన రవి బిష్ణోయ్ (9), అవేశ్ ఖాన్ (16; 12 బంతుల్లో 3x4) వాషింగ్టన్ సుందర్ (27; 34 బంతుల్లో 1x4, 1x6) పోరాడినా ఫలితం లేకపోయింది. చటార (3/16), సికిందర్ రజా (3/25) భారత్‌ను దెబ్బకొట్టారు. బెన్నెట్, మసకద్జా, జాంగ్వి, ముజరబాని తలో వికెట్ పడగొట్టారు.

**సమష్టిగా జింబాబ్వే..**

అంతకుముందు జింబాబ్వే సమష్టిగా రాణించింది. ఓపెనర్ ఇన్నోసెంట్ కైయా (0) డకౌట్‌గా వెనుదిరిగినప్పటికీ.. వెస్లీ మద్వీర (21), బ్రియాన్ బెన్నెట్ (22), సికిందర్ (17), డియోన్ మైయర్స్ (23), క్లైవ్ మదాండే (29*) కీలక ఇన్నింగ్స్ ఆడారు. క్యాంప్‌బెల్ (0), వెల్లింగ్టన్ (0) జాంగ్వి (1) నిరాశ పరిచినప్పటికీ.. మిగతా ఆటగాళ్లంతా రాణించడంతో జింబాబ్వే మోస్తరు స్కోరు సాధించింది. భారత్ బౌలర్లలో రవి బిష్ణోయ్ 4 వికెట్లు పడగొట్టగా.. వాషింగ్టన్ సుందర్ 2, అవేశ్ ఖాన్, ముకేశ్ కుమార్ చెరో వికెట్ తీశారు. టార్గెట్ చిన్నదే అయినా.. గిల్ మినహా.. టీమ్ ఇండియా కీలక బ్యాట్స్‌మెన్లంతా వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టడంతో భారమంతా లోయర్ ఆర్డర్‌పై పడింది. దీంతో భారత్‌కు ఓటమి తప్పలేదు.

# అంబానీ సంగీత్ వేడుకలో రోహిత్

**కన్నీటి పర్యంతమైన నీతా అంబానీ!**

రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, రాధిక మర్చంట్ వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. తాజాగా సంగీత్ కార్యక్రమం నిర్వహించగా.. రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీ20 ప్రపంచకప్ విజేతలు, ముంబై ఇండియన్స్ ప్లేయర్స్ అయిన రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యాలకు అరుదైన గౌరవం లభించింది. సంగీత్ వేడుక వేదికపైకి ఈ ప్రపంచకప్ విజేతలను నీతా అంబానీ సాదరంగా ఆహ్వానించగా.. అక్కడున్న ప్రముఖులంతా చప్పట్లతో వారిని అభినందించారు. దాంతో ఆ ప్రాంగణమంతా టీమిండియా నినాదాలతో మార్మోగిపోయింది. ఈ సందర్భంగా వారి విజయాన్ని ప్రశంసిస్తూ నీతా అంబానీ కన్నీటి పర్యంతమయ్యారు. తొలుత రోహిత్ శర్మను వేదికపైకి ఆహ్వానించిన ఆమె ఉబికి వస్తున్న దు:ఖాన్ని ఆపుకోలేకపోయారు. రోహిత్ తర్వాత సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యాలను ఆహ్వానించిన నీతా అంబానీ ప్రపంచకప్‌లో వారి పాత్రను, ఘనతలను వివరించారు. ఈ ముగ్గురు ఆటగాళ్లు వేదికపై వచ్చి నీతా అంబానీని హత్తుకున్నారు. 'కష్టాలు ఎప్పటికీ ఉండవు. కానీ వాటికి ఎదురు నిలిచినవారే ముందుకు సాగగలరు'అని హార్దిక్ పాండ్యాపై వచ్చిన విమర్శలను ఉద్దేశించి నీతా అంబానీ భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం ముఖేష్ అంబానీ ప్రపంచకప్ విజేతలను అభినందించారు. 2011 తర్వాత దేశానికి ప్రపంచకప్ అందించి అందరూ గర్వపడేలా చేశారంటూ కొనియాడారు. ఈ వేడుకలో రోహిత్, సూర్య, హార్దిక్ ముగ్గురూ.. నల్లని దుస్తులు ధరించడం విశేషం. ఈ వేడుకకు టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ కూడా హాజరయ్యారు. ముంబై ఇండియన్స్‌కే చెందిన జస్‌ప్రీత్ బుమ్రా ఈ వేడుకకు హాజరు కాలేదు. అంతకుముందు జరిగిన సంగీత్ కార్యక్రమంలో ముఖేష్ అంబానీ కుటుంబ సభ్యులు ఆటాపాటాలతో అలరించారు. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.



# కళ్యాణ్ బర్త్ డే స్పెషల్ పోస్టర్

నందమూరి కళ్యాణ్ రామ్ ఎన్‌కెఆర్ 21 మేకర్స్ ఆయన పుట్టినరోజు సందర్భంగా బ్రాండ్ న్యూ పోస్టర్ను లాంచ్ చేయడంతో స్పెషల్ ట్రీట్ను అందించారు. ఈ పోస్టర్లో కళ్యాణ్ రామ్ ఫెరోషియస్ అవతార్లో కనిపించారు. తన పిడికిలికి ఫైర్ తో, కుర్చీపై కూర్చున్న కళ్యాణ్ రామ్ తన చుట్టూ గూండాలని ఇంటెన్స్‌గా చూస్తున్నట్లు పోస్టర్ పవర్ ఫుల్ గా ప్రెజెంట్ చేస్తోంది. స్టైలిష్ మేకోవర్ అయిన కళ్యాణ్ రామ్ వెరీ వైలెంట్ గా కనిపిస్తున్నారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న #ఎన్‌కెఆర్21 చిత్రంలో నందమూరి కళ్యాణ్ రామ్ కొన్ని డేర్ డెవిల్ స్టంట్స్ చేయనున్నారు. నందమూరి హీరో పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్న ఈ సినిమాలో ఫైర్ యాక్షన్ ఎపిసోడ్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ముప్పా వెంకయ్య చౌదరి సమర్పణలో అశోక్ క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆరట్స్ బ్యానర్స్ పై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు ఈ సినిమాని నిర్మిస్తున్నారు. విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్‌గా డైనమిక్ క్యారెక్టర్ని పోషిస్తోన్నారు. ఈ చిత్రంలో సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ ప్రముఖ పాత్రల్లో కనిపించనున్నారు. సినిమా షూటింగ్ శరవేగంగాజరుగుతోంది.



# శ్రుతి హాసన్ కూడా భయపెడుతుందా?

స్టార్ బ్యూటీ శ్రుతి హాసన్ ప్రస్తుతం వరుసబెట్టి సినిమాలు చేస్తోంది. భాషతో సంబంధం లేకుండా ఆమె సినిమాలను ఓకే చేస్తోంది. ఆమె తమిళంలో ప్రస్తుతం సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న 'కూలి' మూవీలో నటిస్తోంది. ఈ సినిమాలో రజినీ కూతురి పాత్రలో శ్రుతి కనిపించనుందనే టాక్ వినిపిస్తోంది. ఇక ఈ బ్యూటీ, తెలుగులో ఓ క్రేజీ ప్రాజెక్టును ఓకే చేసినట్లుగా వార్తలు వస్తున్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థ యువీ క్రియేషన్స్ బ్యానర్ త్వరలో ఓ లేడీ ఓరియెంటెడ్ మూవీని తెరకెక్కించేందుకు సిద్ధమవుతోంది. ఓ కొత్త దర్శకుడు ఈ సినిమాను డైరెక్ట్ చేయబోతున్నాడట. ఈ సినిమా హారర్ అంశాలతో తెరకెక్కనుందని.. ఈ సినిమాలో మెయిల్ లీడ్ లో నటించేందుకు శ్రుతి హాసన్ ఓకే చేసినట్లుగా సినీ సర్కిల్స్ లో వార్తలు వినిపిస్తున్నాయి. 'భాగమతి' సినిమా తరువాత యువీ క్రియేషన్స్ లేడీ ఓరియెంటెడ్ సబ్జెక్ట్ చేయలేదు. అందుకే ఈ సినిమాతో మరోసారి లేడీ ఓరియెంటెడ్ కథను టచ్ చేయాలని ప్రొడ్యూసర్స్ భావిస్తున్నారు. అన్నీ ఓకే అయితే ఈ సినిమాను అతి త్వరలో పట్టాలెక్కించడం ఖాయమని తెలుస్తోంది. మరి ఈ సినిమాకు సంబంధించి ఏదైనా అఫీషియల్ అనౌన్స్ మెంట్ వస్తుందేమో చూడాలి.



# లక్కీ ఛాన్స్ కొట్టేసిన కృతి శెట్టి

టాలీవుడ్ లో 'ఉప్పెన' మూవీతో ఒక్కసారిగా సెన్సేషన్ క్రియేట్ చేసిన బ్యూటీ కృతి శెట్టి, యూత్ హాట్ ఫేవరేట్ హీరోయిన్ గా మారిపోయింది. ఆ సినిమాలో అమ్మడి అందం, అభినయానికి కుర్రకారు ఫిదా అయ్యారు. ఇక ఆ తరువాత వరుసగా సక్సెస్ ఫుల్ చిత్రాలతో టాలీవుడ్‌లో దూసుకెళ్లింది ఈ బ్యూటీ. కానీ ఇటీవల వరుస ఫ్లాప్ చిత్రాలతో ప్రేక్షకులకు నిరాశను మిగిలిస్తోంది ఈ బ్యూటీ. అయితే, రీసెంట్‌గా 'మనమే' సినిమాతో తిరిగి సక్సెస్ ట్రాక్ ఎక్కాలని గట్టిగానే ప్లాన్ చేసింది ఈ బ్యూటీ. కానీ, ఆమె ప్రయత్నం అంతంత మాత్రంగానే వర్కవుట్ అయ్యింది. ఇక ఇప్పుడు ఓ లక్కీ ఛాన్స్ కృతి శెట్టిని వరించినట్లుగా తెలుస్తోంది. మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ ప్రస్తుతం టాలీవుడ్ లో వరుసగా సినిమాలు ఓకే చేస్తూ బిజీగా ఉన్నాడు. ఇప్పటికే 'లక్కీ భాస్కర్' చిత్రాన్ని పూర్తి చేసి రిలీజ్ కు రెడీ చేశాడు ఈ హీరో. ఇక తన నెకట్స్ చిత్రాన్ని కూడీ ఓకే చేశాడట దుల్కర్. దర్శకుడు సెల్వరాజ్ డైరెక్షన్‌లో ఓ సినిమా తెరకెక్కనుండగా, ఇందులో దుల్కర్ హీరోగా నటిస్తున్నాడు. అయితే, ఈ సినిమాలో యంగ్ బ్యూటీ కృతి శెట్టికి హీరోయిన్‌గా ఛాన్స్ వచ్చినట్లుగా తెలుస్తోంది. ఇక ఈ సినిమాను రానా దగ్గుబాటి ప్రొడ్యూస్ చేయనున్నట్లుగా తెలుస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో రానుందని తెలుస్తోంది. ఏదేమైనా ఈ సినిమాతో తిరిగి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు కృతి శెట్టి ప్రయత్నిస్తోంది.

# నీట్ యుజిని మళ్లీ నిర్వహించాలి : ఖర్గే



**న్యూఢిల్లీ :** మెడికల్ ప్రవేశ పరీక్ష నీట్ యుజిని మళ్లీ నిర్వహించాలని, అన్ని పేపర్ లీకేజీల కుంభకోణాలను సుప్రీంకోర్టు పర్యవేక్షణలో క్షుణ్ణంగా విచారించాలని కాంగ్రెస్ శనివారం డిమాండ్ చేసింది. ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాలు లేదా పరీక్షల్లో లీకేజీ అయినా.. మోదీ ప్రభుత్వం మన విద్యావ్యవస్థను నాశనం చేసేందుకే మొగ్గు చూపుతోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. నీట్‌యుజి, 2024 కౌన్సెలింగ్ సెషన్‌పై కూడా కేంద్ర సర్కార్‌పై కాంగ్రెస్ విరుచుకుపడింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ మాట్లాడుతూ నీట్ యుజి సమస్య రోజురోజుకు మరింత తీవ్రమవుతోందన్నారు. ఇది నాన్‌బయోలాజికల్ ప్రధాని, బయోలాజికల్ విద్యా మంత్రి ప్రదర్శించిన అసమర్థతను రుజువుచేస్తుందని విమర్శించారు. లక్షలాది మంది యువత భవిష్యత్తు వారి చేతుల్లో సురక్షితం కాదని రమేష్ చెప్పారు. కాగా, నీట్‌యుజిలో ఎలాంటి పేపర్ లీక్ కాలేదని మోదీ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపిందని ఖర్గే హిందీలో ఎక్స్‌లో పోస్ట్ చేశారు. లక్షలాది మంది యువతకు ఇలాంటి పచ్చి అబద్ధం చెబుతూ.. వారి భవిష్యత్తును నాశనం చేస్తున్నారు ఖర్గే దుయ్యబట్టారు. కొన్ని చోట్ల మాత్రమే పేపర్ లీకేజీ, అవకవతకలు జరిగాయని విద్యా మంత్రిత్వ శాఖ చెప్పిందని, అయితే ఆ ప్రకటన తప్పుదారి పట్టించేలా కాంగ్రెస్ అధ్యక్షుడు పేర్కొన్నారు. మొత్తం విద్యా వ్యవస్థపై బిజెపి–ఆర్‌ఎస్‌ఎస్ నియంత్రణ సాధించడం ద్వారా అవి 'విద్యా మాఫియా'ను ప్రోత్సహించాయని ఆయన ఆరోపించారు. ఎన్‌సిఇఆర్‌టి పుస్తకాలు కావచ్చు లేదా పరీక్షల లీక్‌లు కావచ్చు... మోదీ ప్రభుత్వం మన విద్యావ్యవస్థను నాశనం చేయడానికి పూనుకుందన్నారు. నీట్‌యుజిని మళ్లీ నిర్వహించాలని, పారదర్శకంగా ఆన్‌లైన్‌లో నిర్వహించాలని డిమాండ్ చేశారు. అన్ని పేపర్ లీక్ స్కామ్‌లను సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్రంగా విచారించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేశారు.

# బీఎస్‌పీ నేత హత్య కేసులో 8మంది అరెస్ట్

**చెన్నై :** తమిళనాడు బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్‌పి) రాష్ట్ర అధ్యక్షుడు ఆర్మ్‌స్ట్రాంగ్ హత్య కేసులో చెన్నై పోలీసులు 8 మందిని అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన నిందితులను విచారిస్తున్నామని, ఆ తర్వాతే వివరాలను వెల్లడిస్తామని చెన్నై నార్త్ అడిషనల్ కమిషనర్ అస్రా గార్గ్ తెలిపారు. మొత్తంగా 10 పోలీసు బృందాలు ఈ కేసుపై పని చేస్తున్నాయని అన్నారు. ఈ ఘటనపై తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఎక్స్ ద్వారా స్పందించారు. నిందితులను పోలీసులు రాత్రికి రాత్రే అరెస్టు చేశారని పేర్కొన్నారు. త్వరితగతిన దర్యాప్తు చేయాలని పోలీసులను ఆదేశించినట్లు తెలిపారు. పెరంబూర్‌లో ఆర్మ్‌స్ట్రాంగ్ శుక్రవారం రాత్రి ఇంటి ముందు నిలుచుని ఉన్నప్పుడు ఆరుగురు వ్యక్తులు వచ్చి కత్తితో దాడి చేసి పారిపోయారు. స్థానికులు వెంటనే ఆయనను ఆస్పత్రికి తరలించగా, అప్పటికే ఆర్మ్‌స్ట్రాంగ్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

# హత్రాస్ ఘటనలో భోలేబాబాపై తొలికేసు

**న్యూఢిల్లీ :** దేశప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిన హత్రాస్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి భోలేబాబాపై తొలికేసు నమోదైంది. పట్నా కోర్టులో ఈ కేసు ఫైల్ అయిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. జులై 2న హత్రాస్‌లో నిర్వహించిన సత్సంగ్‌కు 80వేల మందికి ఏర్పాట్లు చేయగా.. రెండున్నర లక్షలమంది హాజరైనట్లు పోలీసులు గుర్తించారు. 'సేవాదర్ ఆర్మీ'గా పిలిచే బృందం ఈ కార్యక్రమాలను నిర్వహించింది. భక్తులు పోటెత్తడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. బాబా వేదిక నుంచి వెళ్లిపోయిన తర్వాతే ఘటన జరిగిందని ఆయన తరఫు లాయర్ చెప్పిన సంగతి తెలిసిందే. ప్రమాద సమయంలో బాబా వేదిక వద్దే ఉన్నారని, భక్తులను భద్రతా సిబ్బంది తోసివేయడం వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకుందని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ దుర్ఘటనలో 121 మంది మృతి చెందిన సంగతి తెలిసిందే. పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో ఆ రోజు ముఖ్యసేవాదర్‌గా ఉన్న దేవ్‌ప్రకాశ్ మధుకర్ నిందితుడిగా ఉన్నాడు. అతడిని శుక్రవారం రాత్రి పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.

# బ్రహ్మపుత్ర ఉగ్రరూపం

వరదలకు అసోం అతలాకుతలం

24లక్షల మందిపై ప్రభావం

ప్రమాదస్థాయికి మించి ప్రవహిస్తున్న పెద్ద నదులు



**గువహటి :** ఈశాన్య రాష్ట్రం అసోంను గతనెల రోజులుగా వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. బ్రహ్మపుత్ర దాని ఉపనదులు ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహిస్తుండటం వల్ల అసోంను భారీ వరదలు చుట్టుముట్టాయి. రాష్ట్రంలో ఎక్కడ చూసినా వరద నీరే కనిపిస్తోంది. 30 జిల్లాల్లో దాదాపు 24 లక్షల 50 వేల మందికి పైగా ప్రజలపై వరద ప్రభావం పడింది. నిమతి ఘాట్, గువాహటి, గోల్పరా, ధుబ్రి ప్రాంతాల్లో బ్రహ్మపుత నది ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తోంది. దాని ఉపనదులైన బుర్హి దిహింగ్, డికౌ, దిసాంగ్, ధన్‌సిరి, జియా భరాలి, కొపిలి కూడా గ్రామాలను అతలాకుతలం చేస్తున్నాయి. వరదల కారణంగా తాజాగా దిస్పూర్‌లో కొండచరియలు విరిగిపడి ఇద్దరు మృతి చెందారు. ఒకరు గాయపడ్డారు. దీంతో ఈ ఏడాది వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల కారణంగా అసోంలో మరణించిన వారి సంఖ్య 64కు పెరిగింది. మరో ముగ్గురు గల్లంతయ్యారు. 3,512 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. దాదాపు 63,490 హెక్టార్ల పంట పొలాలు నీట మునిగాయనిఅసోం విపత్తు నిర్వహణ సంస్థ పేర్కొంది. అసోంలోని ధుబ్రి జిల్లాపై వరద తీవ్ర ప్రభావం చూపాయి. ఆ జిల్లాలో 7 లక్షల 75 వేల మంది ప్రజలు వరద ముంపునకు గురయ్యారు. దర్రాంగ్ జిల్లాలో లక్షా 86 వేల మంది, క్యాచర్ జిల్లాలో లక్షా 75 మంది, మోరిగావ్‌లో లక్ష 46, బార్పేట జిల్లాలో, లక్షా 40 వేల మందిపై వరద ప్రభావం పడింది. బిశ్వనాథ్, దిబ్రూగఢ్, గోలాఘాట్, జొర్హాట్, కర్బి, శివసాగర్, తముల్‌పుర్, లఖింపుర్, సోనిత్‌పుర్, తదితర ప్రాంతాలలో వరదల ప్రభావం ఎక్కువగా ఉంది. రోడ్లు, వంతెనలు, ఇతర మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. ఇప్పటివరకు అసోం వ్యాప్తంగా 225 రోడ్లు ధ్వంసమవగా, 10 వంతెనలు కూలాయి. కొన్ని జిల్లాల్లో విద్యుత్ సరాఫరాకు అంతరాయం కలిగి ప్రజలు అంధకారంలో బతుకుతున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికార యంత్రాంగం ముమ్మరంగా సహాయక చర్యలు చేపడుతోంది. 47 వేల 103 మంది వరద బాధితులు 612 పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్నారు. వరద బాధితులకు ఆహారం, మందులు సహా ఇతర సహాయక సామాగ్రిని సహాయ బృందాలు అందజేస్తున్నాయి. 15 లక్షల 28 వేలకు పైగా పశుసంపద వరద ప్రభావానికి గురైంది. 84 జంతువులు వరదల్లో కొట్టుకుపోయాయి. కజిరంగా జాతీయ పార్కులో ఇప్పటివరకు 77 వన్యప్రాణులు మృతి చెందగా, 94 వన్యప్రాణులను రెస్క్యూ సిబ్బంది రక్షించింది. వరదల పరిస్థితులపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. వరద ప్రభావ జిల్లాల్లో సిఎం సహా రాష్ట్ర మంత్రులు పర్యటించి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రస్తుతం పరిస్థితులు మెరుగుపడుతున్నాయని, కొన్ని చోట్ల వరదలు తగ్గుముఖం పడుతున్నాయని సీఎం హిమంత చెప్పారు.

# బీహార్‌లో పిడుగుల వర్షం..

24 గంటల్లో 8 మంది మృతి

**పాట్నా :** ఓవైపు వరుస వంతెనలు కుప్పకూలుండటం బీహార్ ప్రభుత్వానికి తలనొప్పిగా మారుతుండగా మరోవైపు గత 24 గంటల్లో పిడుగుపాటుకు 8 మంది దుర్మరణం పాలయ్యారు. ఆరు జిల్లాల్లో ఈ పిడుగుల వర్షం కురిసిందని అధికారులు తెలిపారు. జెహ్నాబాద్, మాథేపుర, ఈస్ట్ చంపరాన్, రోహ్టాస్, శరణ్, సుపౌల్ జిల్లాల్లో పిడుగుల బీభత్సం సంభవించినట్టు చెప్పారు. పలు జిల్లాల్లో 8 మంది వరకు పిడుగుపాటుకు మృతి చెందడటంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. జహ్నాబాద్‌లో ముగ్గురు, మాధేపురలో ఇద్దరు, ఈస్ట్ చంపరాన్, రోహ్టాస్, శరణ్, సుపౌల్‌లో ఒక్కొక్కరు చొప్పున మృత్యువాత పడినట్టు సిఎంఒ కార్యాలయం శనివారంనాడు తెలిపింది. డిజాస్టర్ మేనేజిమెంట్ డిపార్ట్‌మెంట్ సూచనలను పాటించాలని ప్రజలను ముఖ్యమంత్రి కోరారు.

# డిఎస్‌సీ పరీక్షలపై అభ్యర్థులకు టి-సాట్ ఓరియంటేషన్ ప్రొగ్రామ్స్

టిసాట్ సిఈఓ బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి



**ప్రజాపక్షం / హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం నిర్వహించనున్న డిఎస్‌సి పరీక్షపై అభ్యర్థులకు అవగాహన కల్పించేందుకు టిసాట్ స్పెషల్ లైవ్ ప్రొగ్రామ్స్ ఏర్పాటు చేసినట్లు టిసాట్ సిఈఓ బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ వ్యాప్తంగా 11,062 పోస్టులకు నిర్వహించే డిఎస్‌సి పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు పరీక్ష రాసే పద్ధతులపై అవగాహన కల్పించేందుకు సబ్జెక్టుల వారికి ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన శనివారం ఒక ప్రకటనలో వివరించారు. జూలై ఎనిమిదవ తేదీ ఉదయం 11 నుండి 12 గంటల వరకు గంట పాటు 'నిపుణ ఛానల్'లో అనుభవం కలిగిన ఫ్యాకల్టీతో ప్రత్యేక లైవ్ కార్యక్రమాలు ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. మొదటి రోజు 8వ తేదీన ఇంగ్లీష్, రెండవ రోజు తొమ్మిదవ తేదీన సైన్స్, 10న మ్యాథ్స్, 11న తెలుగుతో పాటు హిందీ, ఉర్దూ భాషలపైనా స్పెషల్ లైవ్ ప్రొగ్రామ్స్ కొనసాగనున్నాయన్నారు. స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జిటి, పండిట్స్, పిఇటి, స్పెషల్ కేటగిరీ టీచర్లకు ఉపయోగపడే విధంగా ప్రత్యక్ష ప్రసారాలుంటాయని సిఈఓ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. విద్య ఛానల్‌లో సాయంత్రం ఏడు నుండి ఎనిమిది గంటల వరకు పునః ప్రసారమౌతాయని తెలిపారు.

# నా భర్త రాజకీయ కుట్రలో ఇరుక్కున్నారు: సునీత కేజ్రీవాల్



**న్యూఢిల్లీ :** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సతీమణి సునీత కేజ్రీవాల్ శనివారం ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. అందులో మాట్లాడుతూ తన భర్తపై రాజకీయ కుట్ర జరుగుతోందని మరోసారి ఆరోపించారు. ఆ కుట్రలో ఆయన పూర్తిగా కూరుకుపోయారని అన్నారు. తప్పుడు వాంగ్మూలంతో మద్యం కుంభకోణంలో కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్తకు మద్దతివ్వాలని ఆమె దిల్లీ ప్రజలను కోరారు. ఎంతో నిజాయితీ పరుడైన కేజ్రీవాల్‌కు ప్రజలు మద్దతివ్వకుంటే భవిష్యత్తులో విద్యావంతులెవరూ రాజకీయాల్లోకి రావడానికి ఇష్టపడరన్నారు. 'ఓ ఎన్‌డిఎ ఎంపి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారు. ఢిల్లీలో భూమి కొనడానికి సిఎంను కలిశానని ఆ ఎంపి చెప్పినప్పటికీ ఇడి సంతృప్తి చెందలేదు. అతడి కుమారుడిని కూడా అరెస్టు చేసి, ఆయనను బెదిరించారు. దీంతో ఎంపి మాట మారుస్తూ ఢిల్లీ మద్యం వ్యాపారం కోసం కేజ్రీవాల్‌ని కలిశానని, అందు కోసం ఆమ్‌ఆద్మీ పార్టీకి రూ.100 కోట్లు ఇవ్వాలని సిఎం అడిగారని చెప్పారు. దీంతో ఎంపి వాంగ్మూలం ఇచ్చిన మరుసటి రోజే అతడి కుమారుడు జైలు నుంచి విడుదలయ్యారు'' అని సునీతా కేజ్రీవాల్ పేర్కొన్నారు.

# రాష్ట్రంలో ఉప ఎన్నికలు జరిగితే బిజెపిదే విజయం

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిఆర్‌ఎస్‌కు చెందిన 25మంది ఎంఎల్‌ఎలు తమతో టచ్‌లో ఉన్నారని కాంగ్రెస్ నేతలు పదే పదే వ్యాఖ్యానిస్తున్నారని, అదే నిజమైతే ఈ స్థానాలన్నింటికి ఉప ఎన్నికలు జరగాల్సి ఉంటుందని, అదే జరిగితే ఆ స్థానాల్లో బిజెపిదే విజయమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి సంజయ్ మీడియా ప్రతినిధుల ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటిని స్వాగతిస్తున్నామని, తద్వారా రెండు రాష్ట్రాల ప్రజలకు న్యాయం జరగాలని కోరుకుంటున్నమని ఆయన తెలిపారు. అయితే సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి మరో ఉద్యమానికి తెర లేపి లబ్ధి పొందాలని కొందరు గోతికాడ నక్కలా ఎదురు చూస్తున్నారని, ఇందుకు అవకాశం ఇవ్వోద్దని ఆయన ప్రభుత్వానికి సూచించారు. మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావును రొయ్యలు, చేపల పులుసులే ఆయన కొంప ముంచాయని, ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే కాంగ్రెస్‌కు కూడా ఇదే గతి పడుతుందన్నారు. కేంద్ర మంత్రి పదవితో తనను కట్టి పడేశారని, వారంలో 5 రోజులు ఢిల్లీలో ఉండాల్సిందేనని అయినా రాజకీయ విమర్శలపై తన దూకుడు మాత్రం తగ్గించబోనని ఆయన స్పష్టం చేశారు. ఒక పార్టీపై గెలిచి మరో పార్టీ మారితే రాజీనామా చేయాలని తమ ఎన్నికల ప్రణాళికలో పెట్టిన కాంగ్రెస్ దానిని మాత్రం అమలు చేయడం లేదన్నారు. గత ప్రభుత్వ హాయంలో ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తే పోలీసులు మాపై లాఠీ చార్జీ చేశారని, ఈ ప్రభుత్వ హాయంలో ఇదే పరిస్థితి ఉందన్నారు. జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో చోటు చేసుకున్న ఘటనలపై ఆయన స్పందిస్తూ మహిళలు అన్ని కూడా చూడకుండా దాడి చేయడం దారుణమన్నారు. వచ్చే ఎన్నికల్లో జిహెచ్ఎంసిలో ఎంఐఎం బిజెపి మధ్యే పోటీ ఉంటుందని జోస్యం చెప్పారు. అంతకు ముందు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బిజెపి కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలామాలలు వేసి కేంద్ర మంత్రి బండి సంజయ్ నివాళి అర్పించారు. అదేవిధంగా బిజెపి ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, వెన్న ఈశ్వరప్ప, ఉపాధ్యక్షులు సంజయ్ కనాతే రమేశ్ గౌడ్, గొంగళ్ల మహేష్‌లు కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని ఘనంగా సన్మానించారు.